# 2013-2014 లో మేషరాశి ఫలితములు

| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 2 | అవ - 4 |
|---|---|---|---|

**అశ్వని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు మేషరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**మేషరాశి -** మేషరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థికపరమైన సర్దుబాట్లను సమర్థవంతంగా చేయగలుగుతారు. ప్రయాణాలు ఎక్కువగా చేయవలసి వస్తుంది. కుటుంబ పురోగతి బాగుంటుంది. శుభకార్యాలు జరుగుతాయి. వాహనయోగం ఏర్పడుతుంది. బంధువుల్లో ఓ వర్గానికి దూరం అవుతారు. ఆరోగ్యం కుదుటపడుతుంది. క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవరచుకోవడానికి ఎంతగానో శ్రమిస్తారు. ఆడపిల్లల విషయంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. శని తులారాశిలో సంచారం, గురువు వృషభ, మిథునరాశులలో సంచారం, సప్తమంలో రాహుగ్రహ సంచారం, లగ్నంలో కేతుగ్రహ సంచారం, గురు, శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. జీవితాశయ సాధన కోసం విశేషంగా శ్రమిస్తారు. పట్టుదలతో కార్యాన్ని సాధిస్తారు. ఈ విజయం వెనుక మిమ్ములను ప్రోత్సహించేవాళ్ళు, అడుగడుగునా ఆటంకాలు కల్పించేవాళ్ళు ఉంటారు. దైవానుగ్రహం వల్ల శ్రమ ఫలిస్తుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సమాజం కోసం, దర్పం కోసం ధనం ఖర్చు చేస్తారు. ఇది అనవసర వ్యయం అని తెలిసి కూడా చేస్తారు. మాసిపోయిన, సమసిపోయిన సమస్యలు తిరిగి తెరపైకి వస్తాయి. మీ పలుకుబడిని ఉపయోగించి వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తారు. కోరుకున్న మంచి ఉద్యోగం లభిస్తుంది. అదేవిధంగా కొంతమందికి జాబ్ Satisfaction ఉండదు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తుంటారు. ఉద్యోగంలో స్థిరత్వం ఉండదు. ఆదాయం ఖర్చులకు సరిపోతుంది. మిగులు ధనం ఉండదు. ఖర్చులు అదుపు చేయాలన్న మీ ఆలోచన ఫలించదు. నూతన ఆదాయ మార్గాలే పరిష్కారమని భావిస్తారు. వ్యాపారపరమైన ఆలోచనలు చోటు చేసుకుంటాయి. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. వ్యక్తిగత జాతకం పరిశీలించుకోవడం మంచిది.

తగాదాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని మీరు భావించినా అది మీకు చుట్టుకుంటుంది. విలువైన ఆస్తులను అమ్మి వేరొకచోట అంతకంటే విలువైన ఆస్తులను కొనుగోలు చేస్తారు. ఇతర దేశాలలో ఉన్న మీ ఆత్మీయుల ధనంతో వారికి ఇక్కడ స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. వాటికి విలువ పెరుగుతుంది. మీ ప్రతిష్ఠ కూడా పెరుగుతుంది. మేధావులు ఇతరుల సమస్యలను పరిష్కరించినంత తేలికగా సొంత సమస్యలను పరిష్కరించుకోలేరు. అందరూ మీ సలహాలు పాటించి ప్రయోజనం పొందుతారు. ఇంట్లో వాళ్ళకు మాత్రం మీ మాటలు రుచించవు. సేవకా జనం, స్నేహితుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. ఆర్థిక నష్టం కూడా జరుగుతుంది. మీ పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీయడానికి ప్రయత్నించే వ్యక్తులకు కఠినమైన గుణపాఠం చెబుతారు. మీరు అందరినీ సమానంగా చూసినా మీరు ఏదో ఒక వర్గానికి, ప్రాంతానికి, కులానికి చెందిన వ్యక్తిగా ముద్రపడుతుంది. ఈ విషయాన్ని మీరు పట్టించుకోరు. ఆరోపణలు చేసిన వారి అంతరాత్మ సాక్షికే వదిలివేస్తారు. వివాహ విషయం విసుగు కలిగిస్తుంది. సంబంధాలు దగ్గరగా వచ్చి చేజారిపోతాయి. ఎన్ని సంబంధాలు చూసినా ఏదో ఒక కారణం చేత వెనక్కి పోతాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఆకస్మికంగా సంబంధం కుదురుతుంది. ఆర్థికపరమైన విషయాలు లెక్కచేయకుండా సంబంధం ఖరారు చేస్తారు. మారుతున్న రాజకీయ పరిస్థితులు మీకు అనుకూలంగా ఉంటాయి. రాజకీయ పదవి లభిస్తుంది. శత్రుత్వం పెరుగుతుంది. అదేవిధంగా ప్రజా సంబంధాలు వృద్ధి చెందుతాయి. ఎక్కడైనా, ఏ రంగంలోనైనా చెడు జరిగితే, మరో చోట అంతకుమించిన మంచి జరుగుతుంది. బలంగా దైవాన్ని నమ్మినందుకు మంచి ఫలితాలే ఎక్కువగా సంప్రాప్తిస్తాయి. పత్రికా ప్రకటనలు ఇచ్చేటప్పుడు, మీడియాతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త వహించండి. మీ అభిప్రాయాలు వక్రీకరించబడే అవకాశం ఉంది. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఎగుమతి దిగుమతి వ్యాపారాలు, ఆహార ధాన్యాల వ్యాపారం లాభిస్తాయి. ఫైనాన్స్ వ్యాపారం, స్పెక్యులేషన్ లాభించదు. నూతన ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి ఫలితాలు సాధిస్తారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకనుగుణంగా మీ వ్యూహాన్ని మార్చుకుంటారు. నమ్మిన సిద్ధాంతాలను తాత్కాలికంగా పక్కనబెడతారు. శత్రువర్గం రహస్యాలను తెలుసుకొని లాభపడతారు. అనవసరమైన ఆలోచనలు చికాకు కలిగిస్తాయి. మానసిక ప్రశాంతత కొరకు కొత్త విధానాలు అవలంబిస్తారు. రవాణా సంబంధమైన విషయాలు, ప్రింటింగ్, డాక్యుమెంట్స్, అప్లికేషన్స్, ఇంటర్వ్యూ కార్డులు మొదలైన విషయాలు అతి జాగ్రత్తగా పరిశీలించుకోవాలి. నమ్మిక విషయంలో, రొటీన్ సంతకాల

**అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు.**

mulugu.com

విషయంలో వ్యక్తిగత అభిమానాలకు, బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించాలి. అనుబంధాలను లక్ష్య పెట్టకూడదు. ఇంతజాగ్రత్తగా ఉన్నా అసౌకర్యము, ఇబ్బందులు తప్పుతాయన్న గ్యారంటీ లేదు. మీ వైపు తప్పులేదని మాత్రం ఋజువు చేసుకోగలుగుతారు. రిజిస్ట్రేషన్స్, ఇన్సూరెన్స్ లైసెన్సుల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. మొండికేసిన స్థిరాస్తి రిజిస్ట్రేషన్ కాకుండానే మీ స్వాధీనంలోకి వస్తుంది. కొంతకాలం వృత్తిలో స్థిరత్వం లేక ఉద్యోగపరంగా చాలా కంపెనీలు మారతారు. జాబ్ Satisfaction లభించదు. తప్పు మీదా లేదా యజమానులదా అని తెలుసుకోలేక అయోమయంలో పడతారు. ఎన్ని ఉద్యోగాలు మారినా బ్రేక్ మాత్రం రాదు. స్థిరాస్తి వ్యవహారాలు, కోర్టు వివాదాలు, అన్యాక్రాంతం అయిన భూములు మొదలైన విషయాలన్నీ మీకు అనుకూలంగా మలుపు తిరుగుతాయి. చికాకులు భరించలేక కొన్నింటిని మీరే తెగదెంపులు చేసుకుంటారు. సంతాన విషయమై చింతించవలసిన అవసరం లేదని గ్రహించి మనోధైర్యం కలిగి ఉంటారు. ఎలర్జీ, అజీర్తి, కీళ్ళ నొప్పుల వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండుట చెప్పదగిన సూచన. కార్యాలయంలో ప్రతి విషయానికీ విమర్శకుల వలన, చాడీలు చేప్పేవారి వలన, పిటిషన్లు పెట్టే వారి వలన ఆటంకాలు, వాగ్వివాదాలు సంభవిస్తాయి. మొండి వైఖరితో ఎవరినీ లెక్కజేయకుండా మీ పని మీరు సక్రమంగా నిర్వహించి మీ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. రాజకీయ వ్యవహారాలలో, శుభకార్యాలలో మధ్యవర్తిత్వం వహించడం వలన మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఆశిస్తారు. కానీ అందుకు విరుద్ధంగా వైఫల్యాలకు, వారి అసమర్థతకు మీరే పరోక్షంగా బాధ్యత వహించవలసి వస్తుంది. స్త్రీలకు సంబంధించిన వివాదాలలోకి మీ పేరు లాగబడే అవకాశం ఉంది. మీకు లభించవలసిన ప్రయోజనాలకు ఓ మహిళ వల్ల ఆటంకాలు ఏర్పడతాయి. ప్రతిష్ఠకు పోకుండా చర్చలతో సమస్యలను పరిష్కరించుకుంటారు. అపనిందల బరువును దింపుకుంటారు. మీ కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు మీ మనస్సును ఎంతగానో కలచివేస్తాయి. ప్రత్యర్థుల రాజకీయ పలుకుబడి, కుయుక్తులు మీ విషయంలో పని చేయవు. కృత్రిమంగా ప్రభుత్వ సంబంధమైన ఇబ్బందులు రావచ్చు. వాతావరణంలో స్వల్పమార్పు వచ్చినా అది మీ ఆరోగ్యం మీద, వృత్తి, ఉద్యోగాల మీద ప్రభావం చూపుతుంది. సొంత విషయాల కోసం అధిక ఖర్చులు చేస్తున్నారన్న విమర్శలకు సంఘటనలే సమాధానం చెబుతాయి. చిట్స్, చిల్లర బాకీలకు చెల్లించవలసిన ధనాన్ని అతికష్టం మీద చెల్లించగలుగుతారు. చెల్లించవలసిన ధనం కన్నా దానికి సంబంధించిన మనోభీతి ఎక్కువ బాధిస్తుంది. నెగిటివ్ ఆలోచనలు, ప్రతిచిన్నదానికీ ఆందోళన పడటం అలవాటుగా మారుతుంది. ప్రభుత్వ సంబధమైన రాయితీలు, మినహాయింపులు, బిల్స్‌కు సంబంధించిన రాయితీలు, మొదలగువాటిని చట్టసంబంధమైన నియమ నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి చిన్న ఆధారాన్ని పట్టుకుని సానుకూల ఫలితాలు సాధిస్తారు. అత్యున్నత విజ్ఞానధనులు, ఎంతో నైపుణ్యం కలిగినవారు, వారివారి భావాలకు విరుద్ధంగా మీతో స్నేహం చేస్తారు. మీ సలహాలు, మాటలు, ప్రవర్తన వారిని విశేషంగా ఆకట్టుకుంటాయి. ఇది మీ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. మీ భాగస్వాములు చేసిన తప్పిదాల వలన కొన్ని నోటీసులకు, జరిమానా చెల్లింపు, జమా ఖర్చులకు సంబంధించి మీరు వివరణ, సంజాయిషీ ఇవ్వవలసిన పరిస్థితి రావచ్చు. జాగ్రత్త వహించండి. వినూత్న కార్యక్రమాలు, సరికొత్త వ్యాపారాలు చేసేవారు సన్నిహితం అవుతారు. వారి వ్యవహారాలలో మిమ్మల్ని భాగస్వాములుగా చేరమని ఒత్తిడి తెస్తారు. వ్యక్తులు మంచివాళ్ళయినా అనుభవంలేని వ్యాపారంలోకి దిగడం మీరు ఇష్టపడరు. మీరు తెలివైన నిర్ణయం తీసుకున్నారని కుటంబసభ్యులు ప్రశంసిస్తారు. మొండి బాకీలకు సంబంధించిన వ్యవహారాలు కొత్త మలుపులు తిరుగుతాయి. విదేశీ ప్రయాణ యత్నాలు ఊహించిన సమయం కన్నా ముందే పూర్తి అవుతాయి. ఇతరులతో సంబంధంలేని, పరులకు సహకారం అవసరం లేని కార్యక్రమాల వైపు మొగ్గు చూపుతారు. వర్గ సమీకరణకు పూనుకుంటారు. స్త్రీల ఆరోగ్య విషయమై శ్రద్ధ వహించవలసి వస్తుంది. ప్రత్యర్థులను ఎదుర్కొనడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించుటకు మీరు మానసికంగా సిద్ధపడతారు. తాత్కాలికంగా ఏర్పడినా ఈ బలహీన స్థితిని మీరు ధైర్యంగా ఎదుర్కొనవలసివస్తుంది. ఈ స్థితిని కూడా మీకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు. నిజమైన మిత్రులెవరో, కాని వారు ఎవరో స్పష్టంగా తెలుస్తుంది. ఈ పోరాటంలో చివరికి మీదే పైచేయి అవుతుంది. ఆర్థిక, వ్యాపార లావాదేవీల మీద మనస్సును కేంద్రీకృతం చేస్తారు. ఉద్యోగంలో మంచి స్థానం లభిస్తుంది. ముఖ్యమైన కాగితాలు సంపూర్ణ అధికార పత్రాలు కొద్దిపాటి ఆలస్యంగా చేతికి అందుతాయి. పట్టువీడని విక్రమార్కుడిలా సమస్యలు అధిగమిస్తారు. స్వేచ్ఛ, అధికారం ఉండి కూడా చిన్నా చితకా పనులు చేయలేని అభద్రతా భావం కలుగుతుంది. మానసికంగా బలహీనపడతారు. మీలో ఉన్న చిన్న చిన్న లోపాలను పెద్దవిగా చేసి మీ ప్రతిష్ఠను భంగపరచాలనుకునే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. శత్రుత్వానికి సరైన కారణం కన్పించదు. నూతన బాధ్యతలు, సౌకర్యాలు అంతగా సంతోషం కలిగించవు. కుటుంబ విషయాలపై శ్రద్ధ, పట్టు తగ్గుతున్నట్లుగా అనిపిస్తుంది. మీరు పట్టించుకోకపోయినప్పటికీ కుటుంబ పురోగతి బాగుంటుంది. ఇది మీకు సంతోషం కలిగించే అంశంగా మారుతుంది. కొన్ని బాధ్యతలు విస్మరించినందుకు, వృత్తి, ఉద్యోగాలకు పరిమితమైనందుకు బాధపడతారు. మీ వైపు దొర్లిన లోపాలను మీ వాళ్ళు విమర్శించకుండా సమర్థిస్తారు. కీళ్ళ నొప్పులు, ఎముకలకు సంబంధించిన నొప్పులు ఇబ్బంది పెడతాయి. ఆయుర్వేద వైద్యం వలన దీనికి ఉపశమనం లభిస్తుంది. వాగ్దానాలను నిలుపుకోలేని వ్యక్తుల వల్ల నిరాశకు గురి అవుతారు. ప్రత్యామ్నాయ మార్గాలు దొరుకుతాయి.

**భోజనము చేసిన తరువాత స్నానము చేయకూడదు.**

www.mulugu.com

నమ్మక ద్రోహం వేటు నుంచి విజయవంతంగా తప్పుకుంటారు. ఆర్థిక క్రమశిక్షణ వలన చెప్పుకోదగిన ప్రయోజనం కలుగదు. అయితే మీరు చేసే కార్యక్రమాలకు అదృష్టం తోడై విజయవంతమైన ఫలితాలు, ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు పొందగలుగుతారు. ఆత్మీయులు, సన్నిహితులు, బంధువులు నిరాశపరచిన కొన్ని కార్యక్రమాలకు సంబంధించి మీ మొండి వైఖరి విడనాడరు. అదే మీకు లాభిస్తుంది. విజయవంతమైన ఫలితాలతో శ్రమించని వాళ్ళకు కూడా లాభాలలో భాగం ఇవ్వవలసి వస్తుంది. ఈ జమా ఖర్చులన్నీ పోను మీ శ్రమకు తగిన ఫలితమే దక్కుతుంది. ప్రయాణాలు, దూరప్రాంత అవకాశాలు కలిసి వస్తాయి. కలిసి వచ్చిన అవకాశాలు ఉపయోగించుకోవడానికి కొంత సమయం అడుగుతారు. నిర్మాణాత్మకమైన పనులలో జాప్యం జరుగుతుంది. ఇందువల్ల ఇతరత్రా సమస్యలు తలెత్తుతాయి. భాగస్వామ్య వ్యాపారాలలో, లెక్కలలో తప్పులు జరుగుతాయి. మీకు చెప్పకుండా సొంత ఖర్చులకు మీ భాగస్వాముల ఆర్థిక దుబారా మీకు చెప్పలేని కోపాన్ని కలిగిస్తుంది. గోప్యంగా కొనుగోలు చేసిన స్థిరాస్తులు కొండంత అండగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలు మీ ఇష్టం మీదనే జరుగుతాయి. అందుకు సంబంధించిన బరువు, బాధ్యతలు, కష్టనష్టాలు మీవేనని మీ ఆత్మీయ వర్గం నిర్దేశిస్తుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ చొరవతో ఒక జీవితం తిరిగి చిగురిస్తుంది. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది. సహోదర, సహోదరీ వర్గం, రాజకీయ పలుకుబడి మీకు లాభిస్తుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి, మహాపాశుపత కంకణం ధరించండి.

**మేషరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. ఓర్పు, సంయమనం పాటించాలి. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా ఉండాలి. విద్యపరంగా అభివృద్ధి బాగుంటుంది. మీ తోటివాళ్ళ కన్నా అన్ని విధాలా మీ పరిస్థితి బాగుంటుంది. అయినప్పటికీ ఇతరులతో పోటీ పెట్టుకుని ఏదో తక్కువైందని భావిస్తారు. ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. యోగా, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాన్ని ఇస్తాయి. కొద్దికాలం గైనకాలజీ సమస్యలతో బాధపడతారు. అవివాహితులైన వారికి వివాహకాలం. మీరు అనుకున్న ప్రతిష్ఠాత్మకమైన విద్యను పూర్తి చేయగలుగుతారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి విశేషంగా శ్రమిస్తారు. కుటుంబ బరువు బాధ్యతలలో భాగం పంచుకుంటారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. విడిపోదాం అని భావించిన దంపతులకు కోర్టు ద్వారా విడాకులు మంజూరు అవుతాయి. జీవితంలో నమ్మకద్రోహం ఎదురవుతుంది. విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన మానసిక సంతోషానికి కారణం అవుతుంది. సహోదర, సహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వెనకేసుకొస్తారు. తోటివాళ్ళ ముందు ప్రతిష్ఠను నిలబెట్టుకోవడానికి ఆరోగ్యం, నిద్ర, ఆహారాన్ని లెక్కజేయకుండా శ్రమిస్తారు. మంచి ఫలితాలు సాధిస్తారు. మీ తోటివాళ్ళు ఏమీ శ్రమించకపోయినా దాదాపుగా మీతో సరిసమానమైన ఫలితాలనే సాధిస్తారు. ఇది ఆలోచనలకు అంతు చిక్కని విషయంగా మారుతుంది. పలుకుబడి, డబ్బు ఎంత పనినైనా సులభ సాధ్యం చేస్తుందని గ్రహిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలో ఉద్యోగం లభిస్తుంది. ప్రభుత్వ సంబంధమైన ఉద్యోగానికి కూడా అవకాశాలు ఉన్నాయి. స్వల్ప కారణాల వల్ల ఆత్మీయులతో విభేదాలు సంభవిస్తాయి. మీరు సొంతంగా చేసే వ్యాపారాలలో లాభాలు బాగుంటాయి. మార్పురాని మనుషులలో మార్పు తేవడానికి ప్రయత్నించకండి. విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దు. వైరివర్గం వల్ల కుటుంబం ఇబ్బందులపాలు కాకుండా మీ నైపుణ్యం కాపాడుతుంది. విశ్వాసం లేని వ్యక్తులు, వాళ్ళ ప్రవర్తన తీవ్రమైన కోపానికి, తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడానికి కారణం అవుతుంది. పొదుపు చర్యలు సామాన్య ఫలితాన్ని ఇస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. ఇతరుల కొరకు చేసే సంతకాలు ఇబ్బందులకు దారితీస్తాయి. ఆచితూచి వ్యవహరించండి. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకుంటారు. ప్రతివిషయంలోనూ అనుమానాలు, సంకోచాలు పెట్టుకోవద్దు. నిర్భయంగా చేయండి. మంచి ఫలితాలు వస్తాయి. బంగారం, వెండి వంటి విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వాటి భద్రతకు ప్రాముఖ్యతనిస్తారు. చెక్‌బుక్స్, డాక్యుమెంట్స్ చేజారిపోయే అవకాశం ఉంది. జ్యేష్ఠ సంతాన విషయంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ యాంత్రిక ప్రపంచంలో కొనుగోలు చేయడానికి ప్రేమాభిమానాలు ఉండవని గ్రహించి మనోవ్యాకులత పొందుతారు. అందరి మాటలు, చర్యలు కృత్రిమంగా ఉండటం మీకు మింగుడు పడని అంశంగా మారుతుంది. ప్రేమ వివాహాలపై మీకున్న అభిప్రాయాన్ని దాచలేరు. అంతర్గత సమస్యల్ని పరిష్కరించుకొని తెలివిగా ఇతర సమస్యలపై దృష్టిని సారిస్తారు. కీలక సమయంలో పెద్దల అభిప్రాయాలు మీకు వ్యతిరేకంగా ఉంటాయి. కొద్దికాలంలో ఆ ఇబ్బందులను అధిగమిస్తారు. ఏది ఏమైనా ఇది విజయవంతమైన సంవత్సరంగానే ముగుస్తుంది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి.

H.No: 8-2-608/27, Mastan Mansion, Gaffar Khan Colony, Road No. 10, Banjara Hills,
Hyderabad, Andhra Pradesh, India -34.
Ph: INDIA +91 40 65891748, +91 9014126121 U.S.A +1 503 419 6489
eMail : info@mulugu.com
www.mulugu.com

# 2013-2014 లో వృషభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 5 | వ్యయం - 14 | రాజ - 5 | అవ - 4 |

**కృత్తిక 2, 3, 4, పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**వృషభరాశి -** ఈ రాశివారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు కన్పిస్తున్నాయి. దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. వివాహాది శుభకార్యాలు ఓ కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా అంత వెసులుబాటు ఉండదు. అతికష్టం మీద కొన్ని మొండిబాకీలు తీర్చివేస్తారు. స్థిరాస్తులను నిలబెట్టుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తారు. చిన్నచిన్న కలహాలు, ఆత్మీయుల మధ్య విభేదాలు చికాకు కలిగిస్తాయి. మహత్తరమైన కార్యాలు సాధించడానికి మహోన్నతమైన వ్యక్తుల సహకారం అవసరం లేదని సామాన్యులతో కలిసి ఆ కార్యాలను సాధించవచ్చని నిరూపిస్తారు. రాజకీయ ఎదుగుదల సంతృప్తికరంగా ఉంటుంది. కుల, మత, వర్గ వైషమ్యాలు పరోక్షంగా లాభిస్తాయి. తులారాశిలో శనిగ్రహ సంచారం, రాహువు, మేషంలో కేతుగ్రహసంచారం, లగ్న ద్వితీయ రాశులలో గురుగ్రహ సంచారం ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. అభిమానించి నెత్తిన పెట్టుకున్న పెద్దలు నిష్కారణంగా దూరంగా ఉంచుతారు. ఎందుకు దూరంగా ఉంచారో ! కారణాలు తెలియక మనోవేదనకు గురిఅవుతారు. మీలో పట్టుదల, ప్రతీకారవాంఛ పెరుగుతుంది. ఎవరి సహకారం లేకుండానే పురోగతి సాధించాలని నిర్ణయించుకుంటారు. ఆత్మీయులతో చిన్నచిన్న వ్యక్తులతో కలిసి వ్యాపార కూటమి ప్రారంభిస్తారు. మీ తెలివితేటలు, కృషివల్ల వ్యాపారం వృద్ధి చెందుతుంది. దీర్ఘకాలికంగా వున్న మీ కోరిక గృహయోగం తీరుతుంది. వాహనం కూడా కొనుగోలు చేస్తారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. అందరికళ్లు మీ వైపే ఉన్నాయని గ్రహించండి. ఏ చిన్న పొరపాటు చేసినా పెద్ద స్థాయిలో పరిహారం చెల్లించుకోవల్సి ఉంటుందని గ్రహించండి. మీ అంతరాత్మసాక్షికి విరుద్ధంగా, మీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏ పనీ చేయరు. సమాజంలో ఓ స్థానం సంపాదించుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు కొంతవరకు ఫలిస్తాయి. వారసత్వపు హక్కులు సంక్రమిస్తాయి. ఉన్నత స్థానంలో ఉన్న స్త్రీల వల్ల లాభపడతారు. సహోదర, సహోదరీ భావంతో కొందరుస్త్రీలు మీకు చేసిన మేలు వక్రించబడుతుంది. దుష్ప్రచారాలకు దారితీస్తుంది. కార్యాలయంలో మీ స్థాయి, మీ స్థానం, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ అధికం అవుతాయి. ప్రైవేటు కంపెనీలలో పనిచేసేవారు తరచు ఉద్యోగం మారవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిపరంగా స్థిరత్వం ఉండదు. అయితే ఈ నేపథ్యంలో కొన్ని మంచి అవకాశాలు కలసివస్తాయి. తల్లిదండ్రులు, పెద్దల పట్ల ఎంత విధేయతగా ఉన్నా, వాళ్ళు చెప్పిన పనులన్నీ చేసినా వాళ్ళ అభిమానాన్ని సంపూర్ణంగా పొందలేకపోతారు. ఇది మీ మానసిక అసంతృప్తికి కారణం అవుతుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా కానీ, ఇతరత్రా విషయాలపట్ల గానీ కోర్టులను (న్యాయస్థానాలను) ఆశ్రయించవలసి వస్తుంది. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యపరంగాను, పోటీ పరీక్షలలోను వాళ్ళ పురోగతి బాగుంటుంది. సంతాన పురోగతికై విశేషంగా ధనాన్ని ఖర్చుపెడతారు. శక్తికి మించిన ఆర్థిక బాధలను నెత్తికెక్కించుకుంటారు. దైవం మేలు చేస్తాడు. సంతాన విషయంలో మీ ఆశలు నెరవేరుతాయి. మీ మనోధైర్యం ముందు కొండలాంటి సమస్యలు కూడా రాళ్ళలాగా కనబడతాయి. మీరు నమ్ముకున్నదల్లా మనోధైర్యాన్ని, దైవానుగ్రహాన్ని. అవే ఎప్పుడూ మిమ్మల్ని కాపాడుతాయి. సామర్థ్యానికి, శక్తికి, చదువుకు తగిన ఉద్యోగం లభించక కొంతకాలం ఇబ్బందిపడతారు. మీరు చదివిన చదువుకు చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. కారణాలు ఏమైనా కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎప్పుడో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. స్థిరాస్తులను అమ్మి వేరే చోట స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు. ఈ మార్పిడి మీకు లాభదాయకంగా ఉంటుంది. మీ తెలివి తేటలను అందరూ ప్రశంసిస్తారు. కోర్టుతీర్పులు అమలు చేయించడానికి కష్టపడాల్సి వస్తుంది. సంతానంలో ఒకరు అక్కరకు వస్తారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. దగ్గరకి వచ్చి చేజారిపోతున్న సంబంధాలపట్ల ఆందోళనకు గురి అవుతారు. ఇక వివాహ ప్రయత్నాలు దాదాపుగా మానుకున్న సమయంలో మధ్యవర్తుల ద్వారా మంచి సంబంధం కుదురుతుంది. ఇంతమంచి సంబంధం కుదరాల్సిన యోగం ఉండబట్టి గత సంబంధాలు తప్పిపోయాయని భావిస్తారు. ఘనంగా శుభకార్యాన్ని పూర్తిచేస్తారు. ఆర్థిక భారం పెరుగుతున్నప్పటికీ దానికి సంబంధించిన ప్రత్యామ్నాయం చూసుకుంటారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తారు. కుటుంబంలో బంధువుల అతిజోక్యానికి అడ్డుకట్టవేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉండటానికి అధికంగా శ్రమిస్తారు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉన్నప్పటికీ లిఖితపూర్వక ఒప్పందాలకు నోచుకోవు. పూర్తి అయ్యాయి అనుకున్న పనుల విషయంలో మళ్ళీ

చర్చలు, వివాదాలు, వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. తిరిగి ధనం ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపార సంబంధమైన లావాదేవీలలో మీ భాగస్వాముల తొందరపాటు వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. శక్తి సామర్థ్యాలు ఏమాత్రం లేని, పనికిమాలిన వ్యక్తులు రాజకీయ పరపతివల్ల అర్హత లేని ప్రయోజనాలు పొంది, మీపై పెత్తనం సాగిస్తారు. ఇది మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. ఉద్యోగపరంగా కొంతకాలం సెలవులో వెళ్ళాలని నిశ్చయించుకుంటారు. వాలంటరీ రిటైర్‌మెంట్ గురించి ఆలోచిస్తారు. క్రీడారంగంలో మంచి ఖ్యాతి, గుర్తింపు లభిస్తాయి. శ్రమించిన వాడికి, దొంగకు ఒకే విధమైన సన్మానం లభించడం మీరు సహించలేరు. మీకు లభించిన కీర్తిని, ప్రయోజనాన్ని త్యాగం చేస్తారు. అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలు అని భావిస్తారు. మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం మీ వల్లకాని పని అని గ్రహిస్తారు. మంచి సిద్ధాంతాలు శత్రువులుగా మారాయన్న భావన తాత్కాలిక వైరాగ్యానికి దారితీస్తుంది. అనుకూలమైన శని, రాహు గ్రహాల ప్రభావం వల్ల వ్యాపార సంబంధమైన విషయాలలో మీ వ్యూహం ఫలిస్తుంది. కాంట్రాక్టులు, భూమి సంబంధమైన విషయాల లీజులు, లైసెన్సులు అనుకూలిస్తాయి. ఆత్మీయవర్గంతో ఘర్షణలు పడకూడదని ఎంతగానో ఓర్పు వహిస్తారు. అయినా మీ సహనానికి పరీక్షలు ఏర్పడతాయి. ఘర్షణలు అనివార్యం అవుతాయి. సహోదరవర్గంలో ఒకరు మీకు అండగా నిలుస్తారు. ప్రేమ వివాహాలలో మీ వ్యతిరేకమైన వైఖరిని స్పష్టంగా తెలియజేస్తారు. ఎవరు ఎన్ని చెప్పినా ఈ విషయంలో మీ అభిప్రాయాన్ని మార్చలేరు. ముందుగా ఏ విషయంలోనూ మీ అభిప్రాయాలను తెలియజేయవద్దు. ఎదుటివాళ్ళ వ్యూహం, మనస్సు గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ పంతం నెగ్గించు కుంటారు. రాజకీయంగా మీ వల్ల నష్టపోయామని భావించిన వ్యక్తులు మిమ్మల్ని కొన్ని ఇబ్బందులకు గురిచేస్తారు. రాజకీయంగా మీ వల్ల లాభం పొందినవారు కొండంత అండగా నిలుస్తారు. ప్రయోజనం పొందిన కొంతమంది వినోదం చూస్తారు. మీ సొంత వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగా ఉంటాయి. జాయింట్ వ్యాపారంలో మీ భాగస్వాముల తెలివి తక్కువ తనం వల్ల అధికారులతో ఇబ్బందులు వస్తాయి. ఉద్యోగంలో స్థానచలనం సంభవిస్తుంది. కొత్త ప్రదేశంలో అయినా మీ ఉనికిని, స్థానాన్ని కాపాడుకోగలుగుతారు. క్రమశిక్షణలేని ఆత్మీయుల వల్ల ఇబ్బందులు వస్తాయి. ఇసుక నుండి తైలం తీయవచ్చు గాని ఇష్టం లేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించలేమని గ్రహిస్తారు. కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆత్మీయులు (లేక) రక్త సంబంధీకులతో విరోధం పెరిగి తెగదెంపులు చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయి. లగ్నంలో వున్న కేతుగ్రహ కారణం వల్ల స్వల్ప అనారోగ్య సమస్యలు, చికాకులు కలుగుతాయి. పాదాలు, మోకాళ్ళ నొప్పులు మొదలైన కీళ్ళరోగాలు ఇబ్బంది పెట్టవచ్చు. మీ ద్వారా ప్రయోజనం పొంది మీ ఇంటి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన వ్యక్తులు మీ దయవల్ల ఓ స్థానాన్ని సంపాదించి మిమ్మల్ని సాధిస్తారు. కృతజ్ఞత లేకుండా ప్రవర్తిస్తారు. కాలం, కర్మం కలసిరానప్పుడు వింధ్యపర్వతమైనా చిరు చేపల చెరువులో మునిగిపోతుంది. కఠినమైన ఈ దైవ నిర్ణయాన్ని నమ్మితీరాలి. ఎవరి సహాయ సహకారాలు వున్నా లేకపోయినా దైవానుగ్రహం ఉందని గ్రహించండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. పెద్దవాళ్ళతో, సమాజంలో పరపతి కలిగిన వాళ్ళతో సత్సంబంధాలు ఏర్పడతాయి. చాలా సందర్భాలలో నిర్మొహమాటమైన మాటలు, చేతలు మిమ్మల్ని రక్షిస్తాయి. మీడియా వల్ల మానసిక వేదనకు గురి అవుతారు. నైతిక ధర్మం కలిగి సర్వదా మీ యందు ప్రేమానురాగాలు కలిగిన వ్యక్తులు మీ దృష్టిలో పడతారు. వాళ్ళకు ఇన్నాళ్ళు సహాయపడనందుకు విచారించి వాళ్ళకి తగిన న్యాయం చేస్తారు. రాజకీయ, సామాజిక సేవారంగాలకు సంబంధించిన పదవులు లభిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన సదస్సులు, విందులు నిర్వహించి సమావేశాలు నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. విదేశాలలో చదువుకోవాలనుకునే మీ యొక్క ఆశయం రెండవ ప్రయత్నంలో నెరవేరుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆధ్యాపం చెందుతారు. విశేషించి కోరికలు భగవంతుని అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సారాంశము కోరికలు చంపుకోవడమే అన్న మంచి సూత్రాన్ని అవలంబిస్తారు. అర్జునుడిని రక్షించడానికి దేవేంద్రుడు కర్ణుని ప్రాణప్రదమైన సహజ కవచకుండలాలను అపహరించాడు. క్లిష్టపరిస్థితులలో మీ వాళ్ళను రక్షించడానికి మీరు కూడా ఇటువంటి పనులు చేయాల్సివచ్చినా చేయరు. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల నిష్కారణ వేధింపులకు గురి అయ్యే పరిస్థితి గోచరిస్తుంది. దొంగలను తక్కువగా అంచనా వేయకండి. వాళ్ళ వల్ల ప్రమాదం పొంచి ఉంది. వ్యూహాత్మకంగా మేధస్సును జోడించి మీరు చేసే నూతన ప్రక్రియలు శత్రువర్గంలో ప్రకంపనలు సృష్టిస్తాయి. చిత్రవిచిత్రమైన వ్యూహాలతో మీ ప్రతిష్ఠ దెబ్బతినకుండా వ్యవహారాలను నడిపిస్తారు. చిరకాల ప్రత్యర్థులను అధిగమించాలన్న మీ ఆశయం నెరవేరుతుంది. మీ మనోభావాలను, కోపాన్ని అదుపులో ఉంచుకోండి. కోపంవల్ల నష్టపోయే అవకాశం ఉంది. క్రమశిక్షణ లేక ధిక్కారంతో అనవసరపు ఖర్చులు చేసే మీ వాళ్ళను అదుపు చేయడంలో మీరు విఫలం అవుతారు. మంచి చెప్పి ఆత్మీయ కుటుంబవర్గం సహ చాలా మందికి విరోధం అవుతారు. ఉద్యోగపరంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ఉత్తర్వులు సాంకేతిక కారణాల వల్ల అమలుకావు. ఉన్నతస్థాయి వ్యక్తులతో మీకున్న సాన్నిహిత్యాన్ని తగ్గించుకుంటారు. ఉద్దేశపూర్వకంగా కొన్ని ప్రయోజనాలు వదులుకొని మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తారు. మంచి ఆలోచనలను ఆచరణలోనికి తెస్తారు. ప్రయోజనం పొందుతారు. ప్రతి విషయానికీ ఆందోళన పడటం, భయపడటం

mulugu.com

బ్రహ్మ జ్ఞానానికి కర్మఫలము అంటదు.

మానుకుంటారు. సహకరించని కుటుంబసభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. ఆస్తులను కొనుగోలు చేస్తారు. అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన వ్యవహారాలు ముడిపడతాయి. అనూహ్యమైన మంచి ఫలితాలు వస్తాయి. సంప్రదాయాలు చట్టుబండలు కాకుండా ఉండటానికి ఎంతగానో శ్రమిస్తారు. ఆత్మీయవర్గం, మీరు ఆశలు పెట్టుకున్న వాళ్ళు మీ ఊహలను, ఆశలను తలక్రిందులు చేస్తారు. స్వార్థం ముందు అన్నిరకాల అనుబంధాలు అపహాస్యంపాలు అవుతాయి. పెద్దరికం నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడతారు. మిమ్ములను ఇబ్బందిపాలు చేస్తూ శత్రువర్గానికి మీ ఆత్మీయవర్గమే వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఇందువల్ల కొందరితో శాశ్వత విరోధం తప్పదు. ఆర్థిక సమస్యలు ఓ కొలిక్కి వస్తే వేరే సమస్యలు ప్రారంభం అవుతాయి. ఎప్పటికప్పుడు ఏదో విధంగా దైవం మీద భారం వేసి సమస్యలు పరిష్కరించుకుంటారు. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం చాలా బాగుంది. విదేశాలలో వున్న నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈ రాశివారు ఈ సంవత్సరము శక్తి కంకణం ధరించడం చెప్పదగిన సూచన. విద్యార్థినీ విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు ధరించాలి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

**వృషభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము చాలా బాగుంది. మంచి ఉద్యోగము వస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన విద్యాలయాలలో సీటు లభిస్తుంది. కోరుకున్న చదువును అభ్యసించగలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో క్రమశిక్షణ ఉంటుంది. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. విదేశాలలో చదువుకోవాలనే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యపరమైన సమస్యలు వేధిస్తాయి. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. ఆ విషయంలో తగు జాగ్రత్త వహించండి. నిష్కారణమైన అసూయాద్వేషాలు, నరదృష్టి పొంచి ఉంది. ప్రతి విషయంలోనూ ఆచితూచి వ్యవహరించండి. ఆత్మీయులను నమ్మి మోసపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. జీవితాంతం తోడుగా ఉంటారనుకున్న ఆత్మీయులు శాశ్వతంగా దూరం అవుతారు. ఆధిపత్య పోరులో మీ వియోగం అనివార్యం అవుతుంది. చట్టపరమైన, కోర్టు సంబంధమైన వ్యవహారాలలో మీకు న్యాయం జరుగుతుంది. కీలక సమయంలో కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటారు. విశ్వాసం లేని వ్యక్తులు చేసిన పనుల వల్ల సమాజం మీద నమ్మకం పోతుంది. అవివాహితులైన స్త్రీలకు వివాహకాలం. మంచి సంబంధం కుదురుతుంది. సంతానం లేని వారికి పుత్రసంతానం కలుగుతుంది. పెద్దల నిరాదరణ మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఆత్మీయులైన వారి ఆప్యాయత మీరు సంపాదించే ధనం పైనే ఉందని గ్రహిస్తారు. నిజమైన ప్రేమాభిమానాల కోసం పరితపిస్తారు. అనివార్యమైన పరిస్థితులలో రాజకీయపదవి లభిస్తుంది. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించ గలుగుతారు. మీ మీద నిష్కారణమైన పెత్తనం చెలాయించే వారికి తగిన విధంగా గుణపాఠం నేర్పుతారు. దూరప్రాంతంలో ఉన్న ఆత్మీయుల సహాయసహకారాలు లభిస్తాయి. సంతానం వల్ల మనః సంతోషం కలుగుతుంది. మనోవేదన కూడా కలుగుతుంది. చెప్పినమాట వినకుండా అడ్డదారిలో వెళుతున్నవారిని ఆపలేక అవస్థపడతారు. కష్టపడి సంపాదించిన సొమ్ము దుర్వ్యసనాలకు ఖర్చు అవుతుంటే ఏమీ చేయలేక ప్రేక్షక పాత్ర వహిస్తారు. గర్భస్థ శిశువు సంరక్షణలో చాలా జాగ్రత్తలు అవసరము. వృత్తి-ఉద్యోగాలపరంగా మీ స్థానం పెరుగుతుంది. మీ పేరు మీద నడిచే వ్యాపారాలు లాభాల దిశలో ఉంటాయి. నమ్మించి మోసం చేయాలనుకునే వ్యక్తుల బారి నుండి బయటపడతారు. ప్రేమ వివాహాలకు సంబంధించిన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి. ఓర్పుతో, సంయమనంతో ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటాయి. విదేశాలలో నివసించే వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. స్టాంపింగ్‌కు వెళ్ళేవారికి అనుకూల కాలం. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. ఇతరులకు ధనం అప్పుగా ఇచ్చి సమయానికి చేతికి అందక అవస్థ పడతారు. పిల్లల పెంపకం విషయంలో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తుతాయి. వివాహితులైన స్త్రీలకు మెట్టినింటి నుంచి చిక్కులు ఎదురవుతాయి. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. ప్రతిరోజూ కాలభైరవాష్టకం పఠించండి. రహస్యంగా సహోదర, సహోదరీ వర్గానికి సహాయం చేస్తారు. తల్లిదండ్రుల బరువు బాధ్యతలలో భారం మోయలేకపోతున్నాం అన్న బాధ కలుగుతుంది. యాంత్రికమైన జీవితం కొన్ని నెలలు తప్పదు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఒకరు ఇచ్చేవి కావు. పోరాడి తెచ్చుకునేవి అని గ్రహిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతి శుక్రవారం లక్ష్మీతామర వత్తులతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి.




mulugu.com

# 2013-2014 లో మిథునరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 11 | రాజ - 1 | అవ - 7 |
|---|---|---|---|

**మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, ఙ, ఛ్చా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**మిథునరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. ఆర్థిక పురోగతి సాధిస్తారు. శుభకార్యాలు చేస్తారు. ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు, రివార్డులు లభిస్తాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగం లేక మంచి ఉద్యోగము సంపాదిస్తారు. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు వృద్ధి చెందుతాయి. రాజకీయ పదవి లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా స్థిరత్వం సాధించగలుగుతారు. వైరి వర్గాన్ని అధిగమించి ప్రజలలో మంచి ఖ్యాతిని సంపాదిస్తారు. వారసత్వపు హక్కులు లభిస్తాయి. ప్రభుత్వపరమైన లీజులు, లైసెన్సులు పొడిగించబడతాయి. పంచమంలో శని, రాహువుల సంచారం, ఏకాదశంలో కేతుగ్రహ సంచారం, వృషభ, మిథున రాశులలో సంచరించే గురుగ్రహ సంచారం ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. దూరప్రాంతంలో ఉన్న వారితో సత్సంబంధాలు పెరుగుతాయి. దీనివలన ఆర్థికంగా లాభపడతారు. వృత్తి, ఉద్యోగాలపరంగా నూతన వ్యూహాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. సంతానాన్ని అతిగారాబం చేస్తారు. క్రమశిక్షణా యుతమైన జీవితంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తారు. ధైర్యం చేసి నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. అది లాభాలలో నడుస్తుంది. వ్యాపారాన్ని బహు విధాలుగా విస్తరింపజేస్తారు. పోటీలేకుండా చేసుకుంటారు. విద్యా సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. వైద్యవిద్యను అభ్యసించాలన్న కోరిక కలిగిన వారికి కోరిక నెరవేరుతుంది. ఐఐటి, ఐ.ఎ.ఎస్, ఐ.పి.యస్. వంటి ఉన్నత విద్యలకు ఎంపిక అవుతారు. పోటీ పరీక్షలలో అవలీలగా విజయం సాధించగలుగుతారు. అయితే ప్రతివిషయంలోనూ అనుమానం, చిన్నచిన్న ఒడిదుడుకులకు కృంగిపోవడం, చిన్న సమస్యలకు కూడా ఎక్కువ భయపడటం జరుగుతుంది. ఇదంతా ఓటమిని జీర్ణించుకోలేని మీ తత్త్వంలోని భావాలే. వాస్తవరూపంలో విజయాలే మిమ్మల్ని వరిస్తాయి. భార్యాభర్తల మధ్య అన్యోన్యత బాగుంటుంది. ఏకాభిప్రాయంతో, ఐకమత్యంతో అనేక మంచి కార్యక్రమాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో మానసికంగా భయపడతారు. సంతానానికి ఎలాంటి సంబంధాలు వస్తాయో అన్న ఆందోళన వెంటాడుతుంది. సామదాన దండోపాయాలు ఉపయోగించి వైరి వర్గాన్ని మీ దారికి తెచ్చుకుంటారు. వాతావరణాన్ని మీకు అనుకూలంగా మలచుకోవడంలో విజయం సాధిస్తారు. చౌకబారు ఆరోపణలు కోపం తెప్పిస్తాయి. ఆరోపణలకు కారకులైన వారి మీద ప్రతీకారం తీర్చుకుంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. సబ్‌కాంట్రాక్టులలో మీ వాటా మీకు రావడానికి కొన్ని అవాంతరాలు దాటుకొని వస్తాయి. విలువైన స్థిరాస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి మానసిక సంతోషాన్ని పొందుతారు. జీవితంలో నెరవేరవు అనుకున్న ముఖ్య కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు. మహోన్నతమైన హిమాలయపర్వతము చిరుచేపల చెరువులో మునిగినట్లుగా మీరు ఆశలు పెంచుకున్న బలవత్తరమైన వ్యక్తులు అపజయం పొందడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఆత్మీయులు, స్నేహవర్గం, బంధువర్గం దగ్గరవుతారు. చిరునవ్వుల వెనుక దాగిన విషమనస్తత్వాలను గ్రహించలేరు. మీ పరపతి మీకు తెలియకుండానే దుర్వినియోగం అవుతుంది. ఆర్థిక దుర్వినియోగాన్ని మాత్రం ఆపగలుగుతారు. మితిమీరిన ఆత్మవిశ్వాసం అన్ని వేళలా మంచిది కాదని గ్రహించండి. వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో, నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకటి చురుకుదనం చూపిస్తారు. డాక్యుమెంట్స్‌లో లోపాలు గుర్తించి నష్టపోకుండా జాగ్రత్తపడతారు. మిమ్మల్ని మోసపుచ్చాలని చూసిన వ్యక్తులకు గుణపాఠం చెబుతారు. సంతానపురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాన్ని ఇస్తుంది. విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు లాభిస్తాయి. అక్కడివారితో సంబంధాలు ఏర్పరచుకొని మీరు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. చాలా కాలం తరువాత తెగిపోయిన బంధాలు, వ్యక్తులు తిరిగి దగ్గరవుతారు. నూతన వ్యాపారాలలో పెట్టుబడి కొరకు, సక్రమమైన భాగస్వాముల కొరకు వేచి చూస్తారు. జీవిత భాగస్వామి పేరు మీద చేసే వ్యాపారం బాగుంటుంది. మరొక నూతన వాహనం కొనుగోలు చేస్తారు. జీవితంలో నూతన కోణాలను ఆవిష్కరించాలని ప్రయత్నిస్తారు. ఉన్న చోట నుండి కదలని వ్యక్తుల వల్ల మీరు అనుకున్న పనులు సాధ్యం కావు. వాళ్ళు మీతో కలసి రారు. సమాజంలో పనికిరారు. ఒంటరిగా చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఇతురుల తోడు లేకుండా ఏ పనీ చేయలేని మనస్తత్వం నష్టానికి, విమర్శలకు కారణం అవుతుంది. కీలక విషయాలలో న్యాయనిపుణుల సలహాలు అవసరం అవుతాయి.

సివిల్ కేసులకు సంబంధించిన ఇబ్బందులను అధిగమిస్తారు. మీ వర్గం అనుచరులు, భాగస్వాములు చేసిన తెలివి తక్కువ పనులకు ఇలాంటి తంటాలు వస్తాయి. అనుకున్న స్థాయిలో ధనం పెట్టుబడి పెట్టి కొద్దిపాటి లాభాలు మాత్రమే సంపాదిస్తారు. రాజకీయరంగంలో మీకు


ముఖ్యమైనవారు, మీ ద్వారా సహాయం పొందినవారు కీలక సమయంలో అండగా నిలుస్తారు. చిన్నచిన్న విభేదాలను పట్టించుకోనట్లు నటించి శుభకార్యాలకు వున్న ఆటంకాలు తొలగిస్తారు. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులతో పోటీపడాల్సి వస్తుంది. విభేదాలు, బహిరంగ వివాదాలు సంభవం. రాహుగ్రహ అనుకూల ప్రభావం చేత దూరప్రాంత విషయాలు, ఎగుమతి, దిగుమతి వ్యవహారాలు లాభిస్తాయి. చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన అనారోగ్య సమస్యలు సంభవం. సంవత్సర ద్వితీయార్ధం మరింత బాగుంది. అయితే చిన్నచిన్న సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. అదే సమయంలో ఉద్యోగపరంగా, వృత్తిపరంగా, వ్యతిరేక వాతావరణం ఏర్పడుతుంది. మీ అభివృద్ధి చూసి ఓర్వలేని మీ మిత్రవర్గం చేసిన నిర్వాకం చూసి ఆశ్చర్యపోతారు. మీరు ఊహించిన వైపు కాక మరో వైపు నుండి అదే సొంత మనుషుల నుండి సమస్యలు రావడం జరుగుతుంది. నమ్మకద్రోహాన్ని నమ్మకద్రోహంతోనే జయించాలని నిశ్చయించు కుంటారు. మంచితనం నటించి ఉపాయంగా ఈ రకమైన ఉపద్రవాల నుండి బయటపడతారు. క్రమశిక్షణాయుతమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరుల మీద అతిగా ఆధారపడకూడదని నిర్ణయించుకుంటారు. సమాజంలో మీ స్థాయి, కుటుంబ స్థాయి పెరుగుతుంది. మిమ్మల్ని వ్యతిరేకించిన వ్యక్తులు కూడా మీ బాటలోనే నడుస్తారు. తల్లిదండ్రుల, పెద్దల ఆశీస్సులు సంపూర్ణంగా లభిస్తాయి. సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలబడతారు. గోప్యంగా ఆర్థిక సహాయం అందిస్తారు. మీ వ్యక్తిగత రహస్యాలను బయటకు వెల్లడిస్తున్న వారిని నిర్దాక్షిణ్యంగా వెళ్లగొడతారు. ప్రతిష్ఠాత్మకమైన ఓ సమావేశానికి మీకు ఆహ్వానం అందుతుంది. సన్మానాలు, సత్కారాలు జరుగుతాయి. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న రచనా వ్యాసంగాలను పూర్తిచేస్తారు. మీరు వ్రాసిన నూతన గ్రంథాలకు మంచి ఖ్యాతి లభిస్తుంది. కళా సాహిత్యరంగాలలో వున్నవారికి అవార్డులు, రివార్డులు లభిస్తాయి. డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు, విద్యాసంస్థలు నడిపేవారికి మంచి ఖ్యాతి, ఆర్థిక లాభాలు వస్తాయి. స్టేషనరీ వ్యాపారస్తులకు, చిల్లర వ్యాపారస్తులకు అనుకూలంగానే ఉంది. ఉత్తర కుమారునికి అర్జునుడు సారథ్యం వహించినట్లుగా, మీ స్థాయికి తగని వ్యక్తుల బరువు బాధ్యతలను తాత్కాలికంగా మోయవలసి వస్తుంది. మానవాతీత శక్తులు, అతీంద్రియ శక్తులపట్ల వ్యతిరేక భావం కలిగి ఉంటారు. ప్రేమ వివాహాల పట్ల మీ వ్యతిరేక వైఖరిని స్పష్టంగా తెలియజేస్తారు. మీ ఆత్మీయుల కోసం ప్రేమించుకున్న ఓ జంటను మీ పలుకుబడితో విడదీస్తారు. దగ్గరుండి వేరే పెళ్ళి జరిపిస్తారు. ఆయుధాల లైసెన్సులకు అప్లై చేస్తారు. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. వారసత్వంగా వచ్చిన ఆస్తి విలువ ఊహించనంతగా పెరుగుతుంది. కొన్ని స్థలాలను డెవలప్‌మెంట్‌కి ఇస్తారు. ఆకర్షణీయమైన బుక్‌స్టాల్‌ను నెలకొల్పుతారు. పోలీస్ ఉన్నతాధికారులతో మంచి సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ప్రభుత్వపరంగా జరగాల్సిన కొన్ని రెన్యువల్స్, లైసెన్సుల గురించి ఆందోళనపడతారు. మీది అనవసరమైన ఆందోళనే అని తెలిపోతుంది. రొటీన్ కోర్సులోనే పనులు పూర్తి అవుతాయి. వృత్తి, వ్యాపార వ్యవహారాలు క్షణం కూడా తీరిక లేకుండా చేస్తాయి. విధేయత పేరుతో ప్రతి విషయానికి, మీమీద ఆధారపడే వారి వల్ల, స్వతంత్ర నిర్ణయాలు చేయలేని వారి వల్ల చెప్పుకోదగిన చికాకులు ఏర్పడతాయి. గణితం (లెక్కలు) లిఖిత పూర్వక విషయాలలో మీరు తీసుకున్న జాగ్రత్తలు ఉపయోగపడతాయి. సంవత్సర ద్వితీయార్థంలో విదేశీ, సుదూరప్రాంత లావాదేవీలలో కొద్దికాలం అస్పష్టత ఏర్పడుతుంది. ఆర్థికపరమైన సర్దుబాట్లను చక్కగా చేయగలుగుతారు. ఆర్థిక విషయాల ఒత్తిడిని తగ్గించుకునే విషయంలో ఇంట్లోవారి సహకారం, సలహాలు, పెద్దల సహాయ సహకారాలు ఎంతగానో ఉపయోగపడతాయి. గృహం, స్థలం, వాహన మార్పు సూచిస్తుంది. తాత్కాలిక ప్రయోజనాల కొరకు కొందరితో కలిసి పనిచేయుట తప్పకపోవచ్చు. ముఖ్యమైన సమాచారం అందుకుంటారు కాని పెద్దగా ఉపయోగపడదు. వృత్తిపరంగా రహస్య వ్యూహం విజయవంతం అవుతుంది. ఆరోగ్యపరమైన ఇబ్బందుల పట్ల అలక్ష్యం, చిన్నచూపు పనికిరాదు. నూతన వైద్య విధానాలు అనుకూలమైన ఫలితాలను ఇస్తాయి. మీ ఆత్మీయులతో సమావేశాలు, సమాలోచనలు అధికం అవుతాయి. మానసిక సంతోషం కలుగుతుంది. గతంలో ఆగిపోయిన ఆర్థిక లాభాలు, ప్రయోజనాలు, పదవులు ఈసారి లాభిస్తాయి. పక్షపాతధోరణితో వ్యవహించారన్న నిందలు ముందుంటాయి. ఇవి సంతానం మీద ప్రభావం చూపించే అవకాశం ఉంది జాగ్రత్త వహించండి. సహోదర వర్గం వలన కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. విదేశీ సంబంధిత ఉద్యోగాలు లాభిస్తాయి. వ్యాపారంలో కీలకమైన మార్పులు, వృత్తి, ఉద్యోగాలలో మార్పులు ధనప్రాప్తికన్నా కీర్తిని పెంచుతాయి. యోగా, మెడిటేషన్ వంటివి, ప్రకృతి వైద్యాలు వంటివి, ఆయుర్వేద చిట్కాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపించవు. వాటివల్ల ఎటువంటి ఉపయోగం లేదని గ్రహిస్తారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. ద్విచక్రవాహనాలను బహిష్కరించండి. ఉద్యోగం కోసం చేసే మీ దరఖాస్తులు, పర్యటనలు లాభిస్తాయి. అగ్రిమెంట్స్, కాంట్రాక్టులు మరియు మార్కెటింగ్, వాణిజ్య ప్రదర్శనలు, ప్రకటనలు, ఉత్తర ప్రత్యుత్తరాలు లాభిస్తాయి. పనివారు, సహోద్యోగులు కొన్ని చిక్కులను కల్పిస్తారు. బంధుమిత్రుల సమావేశంలో మీ జీవిత భాగస్వామి కీలక పాత్ర వహిస్తుంది. విందులు, వినోదాలు, ఏకాంత చర్చలు చోటు చేసుకుంటాయి. సామూహిక ఆరాధనలు, యాత్రలు సంభవం. అతిథి మర్యాదలకు అధిక ఖర్చు చేస్తారు. బంధుమిత్రుల ప్రతిపాదనలు, సలహాలు ఆర్థిక భారాన్ని కలిగిస్తాయి. విరాళాలు, చందాలు ఇస్తారు. గత స్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు సంప్రాప్తిస్తాయి. పోటీ పరీక్షలు, టెండర్ ఫలితాల వెల్లడితో ఆనందపడతారు. కొనుగోలు, అమ్మకాల

కామముతో సమానమైన వ్యాధి మరొకటి లేదు.

mulugu.com

విషయంలో మధ్యవర్తుల మాట వినకుండా స్వయంగా వాస్తవాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోండి. చీటీల ద్వారా, చిన్నమొత్తాల పొదుపుద్వారా దూర ఆలోచనలతో మీరు చేసిన పొదుపు కీలక సమయంలో ఆదుకుంటుంది. స్త్రీలతో విభేదాలు సంభవించే అవకాశం ఉంది. వీలైనంతవరకు వివాదాలకు దూరంగా ఉండండి. వృత్తి, ఉద్యోగాలపరంగా సరదాగా ప్రారంభించిన పనులు మంచి లాభాలను తెస్తాయి. గృహసంబంధమైన కలహాలు తీర్చడంలో చిరాకు పడతారు. ఆత్మీయుల మధ్య ఈ విభేదాలు ఏంటో మీకు అర్థం కావు. విడిపోవాలని నిశ్చయించుకున్న భార్యాభర్తలకు కోర్టు ద్వారా విడాకులు సంభవిస్తాయి. సంతాన భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని చాలా విషయాలలో సర్దుకుపోతారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఏర్పడినప్పుడు సంతానం తండ్రివైపే కొమ్ము కాస్తారు. ఏది ఏమైనా ఈ సంవత్సరము ముఖ్యమైన బరువుబాధ్యతల్ని సమర్ధవంతంగా నిర్వహించగలుగుతారు. మీరు నమ్ముకున్న ఇలవేల్పు కరుణిస్తాడు. విలువైనటువంటి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అతిథి మర్యాదలు చేయడంలో మీకు మీరే సాటి అనుకుంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో, వ్యాపార ప్రదేశంలో ధూపం వేయండి. ఈ రాశి వారు ఈ సంవత్సరము సౌరకంకణం చేతికి ధరించడం చెప్పదగిన సూచన.

**మిథునరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. స్వయంశక్తితో ఉద్యోగము సంపాదిస్తారు. అందరూ మనవాళ్ళే అన్న భావంతో మనస్సులోని విషయాలు అందరితో పంచుకుంటారు. ఆంతరంగిక విషయాలు బయటకు తెలియడం వల్ల చిక్కుల్లో పడతారు. ఎంతటి ఆత్మీయుల దగ్గరైనా గుట్టు, గోప్యం చాలా అవసరము. సహోదర, సహోదరీ వర్గాన్ని ఆదుకుంటారు. కుటుంబ భారాన్ని కొంతకాలము మోస్తారు. మీతో అవసరము తీరిన తరువాత మీ ఆత్మీయులలో వచ్చిన మార్పు ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. పువ్వులు అమ్మిన చోట కట్టెలు అమ్ముకొని బ్రతకడం అంటే ఏంటో అనే సామెత అర్థం తెలిసివస్తుంది. ఆప్యాయతలు, అనుబంధాలు బూటకమని బాధపడతారు. మనుషులకు, మనుషులకు మధ్య వున్నవి కేవలం ఆర్థిక సంబంధాలేనని తెలుసుకొని బాధపడతారు. ఎంతగానో అభిమానించిన ఆత్మీయుడు మీ జీవితం నుంచి తప్పుకొని వేరే దారి చూసుకోవడం జరుగుతుంది. తల్లిదండ్రులని, తోడబుట్టిన వాళ్ళని ఎదిరించినందుకు తగిన శాస్తి జరిగిందని బాధపడతారు. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగము సంపాదిస్తారు. నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి ఖ్యాతి తెచ్చుకుంటారు. అనేక సంబంధాలు చూసిన తరువాత వివాహం నిశ్చయం అవుతుంది. వివాహానంతర జీవితం బాగుంటుంది. సంతాన సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వాళ్ళ పురోగతి మీ సంతోషానికి కారణం అవుతుంది. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలు అవసరము అవుతాయి. పిల్లల విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వివాదాలు సంభవిస్తాయి. వీలైనంతవరకు వివాదాస్పద విషయాలకు దూరంగా ఉండండి. మీ వివాదాల ప్రభావం పిల్లల మీద పడకుండా జాగ్రత్త పడండి. యాంకరింగ్ రంగంలో రాణిస్తారు. సాంస్కృతిక, కళారంగాల్లో మంచి ఖ్యాతి లభిస్తుంది. మీరు అభిమానించే వ్యక్తులు ఉన్నత స్థాయికి చేరుకుంటారు. మీకు అండగా ఉంటారు. ప్రేమ వివాహాల విషయాల్లో మీ అభిప్రాయాలు స్పష్టంగా తెలియజేస్తారు. కానీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఆచితూచి వ్యవహరించండి. అనుబంధాలు పెంచుకోవడం చాలా కష్టమైన పని, తెంచుకోవడం చాలా తేలికైన పని, ఈ విషయం గ్రహించి వ్యవహరించండి. స్వగృహయోగం కల నెరవేరుతుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. విదేశాలలో మంచి ఉద్యోగము దొరుకుతుంది. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్త వహించండి. కీళ్ళ నొప్పులు, గైనకాలజీ ప్రాబ్లమ్స్ ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. ఆప్తులైన వారికి ధనాన్ని అప్పుగా ఇస్తారు. కొద్దిపాటి స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు అనర్థాలకు దారి తీస్తాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల అపఖ్యాతి వస్తుంది. షేర్ మార్కెట్ లాభించదు. చీటీలు కట్టి మోసపోతారు. అన్యభాషలు నేర్చుకోవాలన్న ఉత్సాహం పెరుగుతుంది – ఆచరణలో పెడతారు. ప్రజా సంబంధాలు పెరుగుతాయి. రాజకీయ పదవి లభిస్తుంది. నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. సామాజిక సేవారంగంలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు వరిస్తాయి. వినూత్న కోణంలో మీరు చేసే సమాజ సేవ పదిమందినీ ఆకర్షిస్తుంది. కలిసి వచ్చిన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి – అభివృద్ధికి వినియోగించుకోండి. అనవసరమైన పంతాలకు, పట్టింపులకు పోయి చెడ్డపేరు తెచ్చుకోవద్దు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతి శుక్రవారం లక్ష్మీ తామర వత్తులతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.



# 2013-2014 లో కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం - 2 | వ్యయం - 11 | రాజ - 4 | అవ - 7 |
|---|---|---|---|

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**కర్కాటకరాశి -** కర్కాటకరాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థికపరమైన ఒడిదుడుకులను, శత్రువర్గాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనవలసి వస్తుంది. ఎట్టి పరిస్థితులలోనూ బరువు బాధ్యల్ని విస్మరించడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయ, సామాజిక, సేవారంగాల్లో గుర్తింపు లభిస్తుంది. విలువైన పనులు చేస్తారు. బరువు బాధ్యతల్ని దించుకుంటారు. సమాజంలో వస్తున్న మార్పులు మారుతున్న సామాజిక పరిస్థితులు, వాతావరణ పరిస్థితులు మీ మీద ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగాగానీ ప్రభావం చూపుతాయి. బంధువర్గంలో విభేదాలు చికాకు కలిగిస్తాయి. ఆర్థికపరిస్థితిని మెరుగుపరచుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు కొంతమేర మంచి ఫలితాన్ని ఇస్తాయి. సంవత్సర ఆరంభమే పోరాటంతో ప్రారంభమవుతుంది. చతుర్థస్థానంలో సంచరించు శని రాహువులు, దశమంలో సంచరించు కేతు గ్రహసంచారం, ఏకాదశ వ్యయాలలో సంచరించు గురుగ్రహప్రభావం ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆర్థికపరమైన సర్దుబాట్లు చేయడానికి వడ్డీచెల్లించ వలసిన పరిస్థితులు ఏర్పడతాయి. కుటుంబపరంగా ఎలాంటి ఇబ్బందులు లేని వాతావరణం ఏర్పరచగలుగుతారు. సంతాన పురోగతికోసం శక్తికి మించి ఖర్చుపెడతారు. స్త్రీల వల్ల రాజకీయ నాయకుల వల్ల ప్రయోజనాలు పొందుతారు. వ్యాపారానికి జనాకర్షణ ఏర్పడుతుంది. ప్రభుత్వ సంబంధమైన, ప్రైవేటు సంబంధమైన ఆర్డర్లు వస్తాయి. కాంట్రాక్టులు లీజులు, టెండర్లు లాభిస్తాయి. సంవత్సర ప్రథమార్థంలోనే ఋణాలు తీర్చివేస్తారు. విద్యాసంబంధమైన విషయాలలో అభివృద్ధి బాగుంటుంది. రియల్ ఎస్టేట్ లావాదేవీలలో చెప్పుకోదగిన ధనం చేతికి అందుతుంది. ఇది సంవత్సరంలో మొదటి విజయంగా భావించవచ్చు. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం అవుతాయి. మానసిక ఉల్లాసం కలిగించే తీర్థయాత్రలు, విహార కేంద్రాలు, ఆధ్యాత్మిక స్థలాలను సందర్శిస్తారు. క్రమశిక్షణతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పరచుకుంటారు. యోగా మెడిటేషన్ వంటి వాటి వలన లాభపడతారు. దొంగస్వామీజీల వలన నష్టపోతారు. విలువైన వస్తువులని భావించి విలువలేని వస్తువులను కొనుగోలు చేస్తారు. నిపుణుల సలహాలు మేలు చేస్తాయి.ఆర్థిక విషయాలలో సహోదర, సహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి.

నూతన గృహం, వాహన యోగ్యత గోచరిస్తుంది. ఇంట్లో వాస్తు దోషాలకై అధిక వ్యయం చేస్తారు. వాస్తు కుదరకనే గృహం కొనుగోలు ఆలస్యం అవుతుంది. వ్యక్తిగత జాతకం ప్రధానమైనది. వాస్తు విషయాలు అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదని గ్రహించండి. విద్యా విషయంలో సంతాన పురోగతి మీకు సంతోషం కలిగిస్తుంది. ముఖ్యంగా స్త్రీ సంతానం మీ అంచనాలకు మించి మంచిఫలితాలను సాధిస్తారు. ఆకస్మిక విదేశీయానం కలుగుతుంది. విదేశాలలో చదువుకునే అవకాశం, ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది. నరదృష్టి అధికంగా ఉంది. నాగసింధూరం ధరించండి. సమాజంలో అంతగా మంచిపేరు లేనివాళ్ళు మీకు సన్నిహితులు కావడం విమర్శలకు దారితీస్తుంది. మీ ద్వారా లబ్ధి పొందిన ఓ రాజకీయ నాయకుని వల్ల తిరిగి ప్రయోజనం పొందుతారు. జీవిత భాగస్వామి అన్ని విషయాలలో అండదండగా ఉన్నా , విభేదాలు గొడవలు తప్పవు. కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభం అవుతుంది. ఆర్థిక మానసిక ఊరట కలుగుతుంది. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు నష్టాల బాటలో నడుస్తాయి. దీని వలన విమర్శలు, అపనిందలు వస్తాయి. అనవసరమైన విషయాలు నెత్తిన వేసుకుంటే ఇలాంటి సంఘటనలే సంభవిస్తాయి. మనుషుల స్థితి గురించి కాకుండా మనస్తత్వాన్ని అనుసరించి నిర్ణయాలు తీసుకోండి. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రావు. వక్రమార్గంలో వెళుతున్న కొంతమంది వ్యక్తుల్ని మార్చడానికి విశ్వప్రయత్నం చేస్తారు. ఆ ప్రయత్నంలో మీరు విజయం సాధించలేరు. మూర్ఖులను, దైవోపహతులను ఎవరూ బాగుచేయలేరని గ్రహిస్తారు. పొదుపు చేసిన ధనం సమయానికి ఆదుకుంటుంది. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తారు. చివరిదాకా వచ్చి తప్పిపోతున్న సంబంధాలు విసుగు పుట్టిస్తాయి. పాత స్నేహితులతో స్నేహ సంబంధాలు మరింత బలపడతాయి. మీకు అందవలసిన బకాయిలు, బిల్స్, సకాలంలో చేతికి అందుతాయి. వ్యాపార రహస్యాలు బయటకు వెల్లడి చేసే వ్యక్తుల విషయంలో జాగ్రత్త వహించండి. ఇలాంటి వ్యక్తుల విషయంలో అశ్రద్ధ, అలక్ష్యం పనికిరాదు. వృత్తి, ఉద్యోగాలలో మీరు ఆశించిన మార్పులను చవిచూస్తారు. విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు, సందర్శనములు మొదలగునవి అనుకూలిస్తాయి. గృహంలో శారీరక సౌఖ్యం కొరకు కొన్ని వసతులను ఏర్పరచుకుంటారు. మూఢనమ్మకాలను

**ఆపదలలో ఆదుకొనువాడే నిజమైన మిత్రుడు.**

mulugu.com

వదిలిపెట్టండి. పాత బకాయిలు వసూలు అవుతాయి. చేపట్టిన పనులు తొంభైశాతం పూర్తి చేస్తారు. స్థిరాస్తి విషయాలు, క్రయవిక్రయాలు, పెట్టుబడులు, మరమ్మతులు, చెల్లింపులు మొదలైనవి లాభిస్తాయి. వాహన, యంత్ర సంబంధిత మరమ్మతులకు అధికంగా ఖర్చు చేస్తారు. మీ మంచితనం స్నేహగుణం భాగస్వాములను, ఆత్మీయులను, స్నేహితులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. భార్యవైపు బంధువులతో విభేదం ఏర్పడే అవకాశం ఉంది జాగ్రత్తవహించండి. యంత్ర సంబంధిత సామాగ్రి మీద ఋణాలకు ప్రయత్నిస్తారు. ముఖ్యమైన విషయాలు అగ్రిమెంట్స్, సమావేశాలలో ఖాయ పరచుకుంటారు. జాయింట్ ఖాతాల విషయంలో జాగ్రత్త వహించండి. విదేశాలలో చేస్తున్న ఉద్యోగంలో స్థాన చలనం కలుగుతుంది. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్త తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరుల ఆర్థిక విషయాలలో మధ్యవర్తిత్వం వహించవద్దు. నూతన వ్యాపారాల గురించి కానీ, కీలక నిర్ణయాల గురించి కానీ అమలుచేసే ముందు కుటుంబ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకోండి. దైవ సంబంధమైన కార్యక్రమాలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు విరివిగా ధనం ఖర్చు పెడతారు. అత్యంత అనుకూల వాతావరణంలో ప్రతి పనిలో ఉత్సాహంగా ముందుకు వెళ్ళగలుగుతారు. అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లుగా తోస్తుంది. సంపూర్ణ ఫలితాలు చేతికి అందటానికి ఏదో ఒక ఆటంకం కలుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం ఓ పరిష్కారదశకు చేరుకుంటాయి. నిర్మాణపు పనులు సంతృప్తిగా తోచవు. నిర్మాణంలో నాణ్యతను పరిశీలించుకోవడం మరచిపోవద్దు. సంతానం వలన ప్రతిష్ఠ పెరుగుతుంది. మీరు పొందలేని కొన్ని సౌఖ్యాలు, సాధించలేని కొన్ని పనులను మీ వాళ్ళు సాధించుట సంతోషం కలిగిస్తుంది. ఉద్యోగంలో మీ అధికార పరిధి, బాధ్యతలు పెరుగుతాయి. మీకు వ్యక్తిగతంగా లాభించే ముఖ్యమైన ప్రయాణాలు, చర్చలు, సమావేశాలు ఒక నెల వాయిదా పడతాయి. సభలు, సమావేశాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. మంచి వక్తగా, మాటకారిగా పేరుగడిస్తారు. ఆకస్మికంగా విదేశీయానం చేయవలసి వస్తుంది. రాబోయే రోజులను దృష్టిలో ఉంచుకొని కొంతమంది సందర్భానుసారంగా మీ లాభాలలోనూ, కీర్తి ప్రతిష్ఠలలోనూ భాగం కొరకు ప్రయత్నాలు చేస్తారు. న్యాయము అనిపిస్తే మీరు నేరుగానే సహాయపడండి. మీ అజాగ్రత్తను ఉపయోగించుకోగలిగాం, అన్న సంతృప్తిని అవకాశవాదులకు కలిగించండి. సామూహిక న్యాయం కొరకు మీరు చేసే ప్రయత్నాల వలన వ్యక్తిగతంగా ఇబ్బంది పడతారు. మీ మీద కక్షసాధింపు అవకాశాలకు సంబంధించిన వేదికలు మీ ప్రత్యర్థులకు కరువవుతాయి. గృసంబంధమైన విషయాలు కొన్ని సందర్భాలలో ఆర్థికంగా సంతృప్తిని కలిగించవు. పొదుపు చేయుట చేతగాని వారిని నిందించకండి. మంచి బోధనలు కూడా సరైన సమయంలో చెబితేనే ఎక్కుతాయి. భాగస్వాముల నిజాయితీ, సహోద్యోగుల సహకారం మనశ్శాంతిని కలిగిస్తాయి. గ్రహణముల ప్రభావం కొంతమేర కనిపిస్తుంది. ఆరోగ్యపరమైన, కోర్టుపరమైన సమస్యలు ఇబ్బంది పెడతాయి. విద్యాసంబంధమైన ఖర్చుల విషయంలో ఋణములు, అపనిందలు, అపోహలు, దుష్ప్రచారం ఇవి ఇబ్బంది కలిగిస్తాయి. కృతజ్ఞత ఎవరిలో ఉన్నది అనేది భూతద్దంలో వెతకవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థిక సహాయం చేయవలసి వస్తుందని భావించి కృతకంగా విరోధం వహించి ముఖం చాటుచేసుకునే స్నేహితుల, బంధువుల ప్రవర్తన మనస్సుకు బాధ కలిగిస్తుంది. తాత్కాలికంగా వెనుకబడినా ధర్మమే గెలుస్తుందని గ్రహిస్తారు. దైవానుగ్రహం వలన మరో రూపంలో ఆర్థిక సహాయం అందుతుంది. విశేషించి వ్యక్తిగత విషయాలలో జాగ్రత్తలు అవసరం అవుతాయి. సంస్థాపరమైన రహస్యాలను, కుటుంబ విషయాలను గోప్యంగా ఉంచడానికి జాగ్రత్తవహిస్తారు. ఆంతరంగిక సిబ్బందిని దూరంగా ఉంచుట లేక స్థాన మార్పుచేయుట జరుగుతుంది. సేవకా సిబ్బంది వల్ల, సహోద్యోగుల వలన నష్టాలు ఏర్పడతాయి. నష్టాలు భరించుటయే కాక వాళ్ళు చేసిన తప్పుడు పనులకు మీరు సంజాయిషీ ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సుదూర ప్రాంతంలో ఉన్న మీ ఆత్మ బంధువులు, స్నేహితులు మంచి స్థితిలో ఉండటం ఆనందం కలిగిస్తాయి. కీలకమైన ఒక సమయంలో ఆర్థికంగా ఆదుకుంటారు. ఇతరులకు సంబంధించిన వస్తువులు గాని, డాక్యుమెంట్స్‌గానీ మీ దగ్గర ఉండుట మంచిది కాదు. ఎవరినీ నొప్పించకుండా వ్యవహరించండి. ఇతరుల పొరపాటు సమాచారం వలన అనవసరమైన నోటీసు ఒకటి మీకు వస్తుంది. మీ శక్తి, సామర్థ్యాలు, ప్రతిభ ఆకస్మికంగా చాలా మందికి గుర్తుకు వస్తాయి. అన్నీ శుభ శకునాలే. అవకాశాల గురించి గతంలో చేసిన ప్రయత్నాలు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో పురోగతి ఉంటుంది. వ్యవసాయ సంబంధమైన అన్ని రంగముల వారికి మంచి ఫలితములు ధ్రువీకరించి చెప్పుటకు గ్రహస్థితి అనుకూలంగా లేదు. బంధుమిత్రులతో చర్చించిన అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వస్తాయి. స్పెక్యులేషన్ వైపు మొగ్గు చూపేకన్నా స్థిరాస్తుల కొనుగోలుపైన పెట్టుబడులు మదుపు చేయడం మంచిదని గ్రహిస్తారు. ఆత్మీయ వర్గం వారు, కుటుంబ సభ్యులు హక్కుల ప్రస్తావన తెస్తారు. ఆవేశపడకుండా యుక్తిగా వ్యవహరించండి. అవకాశవాదుల విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. శత్రువులకు, అనర్హులకు సహాయం చేయడం దైవం దృష్టిలో గొప్ప విషయం. జ్యోతిష్యశాస్త్రప్రకారం అలా చేయమని చెప్పే స్వతంత్రం లేదు. కనుక నిదానంగా వ్యవహరించడం మంచిది. పనికిరాని వారిని పెంచి పోషించే ప్రయత్నాలు చేయవద్దు. అది దయగా లెక్కించబడదు. మీకే నష్టం జరుగుతుంది. తెలిసి చేసినా, తెలియక చేసినా పొరపాటు నిర్ణయాల వల్ల నష్టాలు తప్పవు, “మణి అని తలచి మండే అగ్నిశిఖను పట్టుకున్న చేయి తప్పుగాని అగ్నిశిఖది కాదు(నిప్పు)” అగ్నిశిఖను ఏ చేయి పట్టుకున్నా కాల్చడం దాని తత్త్వం.

అదే విధంగా తక్కువ స్థాయి వ్యక్తులను, దుర్మార్గులను ఉన్నత స్థాయి వ్యక్తులుగా భావించి వాళ్ళను నమ్మడం మీ తప్పుగాని వాళ్ళది కాదు. పాత విధానాలు మార్చుకుని నూతన పంథాలో నడుస్తారు. పాతవిషయాలను అందరూ మరిచిపోయేలా చేస్తారు. కొత్త వ్యూహాలు లాభించడానికి ఇదే మార్గం అని భావిస్తారు. వీలైనంతవరకు నూతన పరిచయాలకు ప్రాముఖ్యతనిస్తారు. ఆడంబరంగా ఉంటారు. పాతమిత్రులను దూరంగా ఉంచుతారు. దీర్ఘకాలికంగా మిమ్మల్ని ఆశ్రయించి ఉన్నవారు దూరంగా తప్పుకుంటారు. ప్రభుత్వ సబ్సిడీ లాభిస్తుంది. మీకు రావలసిన అధికార పత్రాలను ఇతరులు అడ్డదారిలో చేజిక్కించుకుంటారు. ప్రకృతి బీభత్సాల వల్ల ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నష్టపోతారు. పంటినొప్పి, వెన్నునొప్పి బాధిస్తాయి. ఉద్యోగంలో ప్రయోజనం లేని బాధ్యతలు అదనంగా నిర్వహించవలసి వస్తుంది. ఇందువల్ల ఇతరత్రా విషయాలు ప్రక్క దోవపడతాయి. చివరికి ఇది మీకు లాభించే అంశంగానే మారుతుంది. పోటీపరీక్షల ఫలితాలు అనుకూలంగానే ఉంటాయి. ఐఐటి వంటి సాంకేతిక విద్యలలో సంతానం రాణిస్తారు. పెరిగిన కుటుంబ ఖర్చులకు అనుగుణంగా ఆదాయమార్గాలు లభిస్తాయి. శుక్రమౌఢ్యమికాలంలో స్త్రీలతో విభేదాలు, విలువైన వస్తువుల విషయంలో, ఆస్తుల విషయంలో చిన్నచిన్న ఇబ్బందులు ఏర్పడతాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల చిక్కులు వస్తాయి. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ పనికిరాదు. మొత్తం మీద ఈ సంవత్సరము ద్వితీయార్ధంలో మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. నిత్యం అష్టమూలికాతైలంతో దీపారాధన చేయడం మంచిది. ఈ రాశివారు ఈ సంవత్సరము మహాపాశుపత కంకణం ధరించాలి.

**కర్కాటక రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి అవుతాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు మిగిలి ఉంటాయి. విద్యా సంబంధమైన విషయాలలో సంతృప్తి కలుగుతుంది. ఐఐటి, గ్రూప్-1, సర్వీసులకు, సివిల్ సర్వీసులకు ఎంపికవుతారు. ఆర్థిక స్వాతంత్ర్యం ఏర్పడుతుంది. అంది వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోలేరు. ప్రతి విషయంలో అనుమానాలు సందేహాలు వేధిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలో సీటు లభిస్తుంది. నిష్కారణంగా ఇతరులతోటి వివాదాలు సంభవిస్తాయి. తప్పు ఎవరివైపు ఉందో తేల్చుకోలేక మిమ్మల్ని మీరే నిందించుకుంటారు. సహోదర, సహోదరీ వర్గానికి, ఆత్మీయులకు, బంధువులకు మీ చేతిలో ఉన్న సహాయం చేస్తారు. ఎవరో ఒకరిద్దరికి తప్ప ఎవరికీ మీరంటే ప్రత్యేక అభిమానం ఉండదు. బంగారు ఆభరణాల పట్ల మోజు తగ్గుతుంది. సొంత సంపాదనతో గృహయోగం ఏర్పరచుకుంటారు. తల్లిదండ్రుల అభిప్రాయాలకి, మీ అభిప్రాయాలకి పొంతన కుదరదు. మహోన్నతమైనటు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి మహోన్నత వ్యక్తులే అవసరం లేదని, సామాన్యులతో అది సాధించవచ్చని నిరూపిస్తారు. గృహ సౌకర్యాలకు, రిపేర్‌లకు విశేషంగా ఖర్చుపెడతారు. వాహనయోగం ఏర్పడుతుంది. ఓ ఆత్మీయుడిని శాశ్వతంగా దూరం చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయి. జీవితంలో త్యాగం చేయాల్సి రావడం చాలా బరువైన విషయం అని గుర్తిస్తారు. ప్రేమ వివాహాల విషయంలో వైఫల్యం చెందుతారు. మీకు మీరుగా తీసుకునే నిర్ణయాలు మీకు లాభించవు. ఇతరుల కోసం మీరు తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. మేధావులు ఇతరుల సమస్యలు పరిష్కరించినంత తేలిగ్గా సొంత సమస్యలు పరిష్కరించుకోలేరు. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. కొంతమంది విషయంలో పట్టుబట్టి మీకంటే వయస్సులో చిన్న వారికి వివాహం జరిపిస్తారు. మీ వివాహం ఎవరికి ఆటంకం కాకూడదని భావిస్తారు. పెద్దల ఆరోగ్య విషయంలో అన్ని విధాలా జాగ్రత్త వహిస్తారు. దగ్గరుండి అన్ని విషయాలు చూసుకుంటారు. మీ పరపతిని ఉపయోగించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తారు. ఉద్యోగంలో అవినీతి ఆరోపణలు వస్తాయి. అపోహలు, దుష్ప్రచారాలు చోటు చేసుకుంటాయి. మనోధైర్యంతో వాటన్నింటిని లెక్కచేయకుండా ఎదుర్కొంటారు. అంతరాత్మసాక్షిగా మీ సిద్ధాంతాలకు మీరు కట్టుబడి ఉంటారు. దైవానికి తప్ప దేనికీ భయపడరు. అవివాహితులైన స్త్రీలకు వివాహం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునేవారికి కూడా అనుకూల కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. సంతాన సాఫల్య కేంద్రాల వల్ల డబ్బు వదిలించుకుని ప్రయోజనం లేక బాధపడతారు. సంతాన సాఫల్యకేంద్రాలు డబ్బు సంపాదించడంలో సాఫల్యం చెందుతాయని గ్రహిస్తారు. ఉన్నంతలో తృప్తిపడి దైవాన్ని నమ్ముకుని మేలు పొందుతారు. ఈ సంవత్సరము మంచి అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబపురోగతి బాగుంటుంది. కోర్టు, న్యాయపరమైన విషయాలు, వ్యాపార విషయాలు, లీజులు, ఒప్పందాలు లాభిస్తాయి. జీవితంలో నూతనమైన మంచి మలుపులు చూస్తారు. సామాజికవర్గ విచక్షణకు లోనవుతారు. పొదుపు, క్రమశిక్షణ, విద్య మీకు అండగా నిలుస్తాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి. ఇంద్రాణీరూపు మెడలో ధరించండి.




mulugu.com

# 2013-2014 లో సింహరాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 5 | రాజ - 7 | అవ - 7 |
|---|---|---|---|

**మఘ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**సింహరాశి -** సింహరాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. ఎక్కువగా సర్దుబాటు చేయాల్సి వస్తుంది. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు, సామాజిక సేవాసంస్థలకు అపనిందలు వస్తాయి. రాజకీయ సంబంధమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశము అవుతాయి. కుటుంబ వాతావరణం అంత ప్రశాంతంగా ఉండదు. ఓ మాదిరిగా ఉంటుంది. సంతానపరమైన విషయాలలో సమస్యలు ఏర్పడతాయి. సహోదర, సహోదరీ వర్గం వల్ల చికాకులు ఏర్పడతాయి. బంధువర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగా తగ్గిపోతాయి. స్వయం కృతాపరాధాల వల్ల నష్టపోతారు. పని ఉన్న సమయంలో సోమరితనం ఆవరిస్తుంది. సోమరితనం లేనప్పుడు పని ఉండదు. ఆత్మీయ వర్గాన్ని, శ్రేయస్సుకోరే వర్గాన్ని దూరం చేసుకున్నందుకు బాధపడతారు. నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. స్నేహితుల కన్నా ముఖ పరిచయస్తులు సహాయపడతారు. స్త్రీలతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళవల్ల ప్రయోజనం పొందుతారు. తృతీయస్థానంలో సంచరించు శని రాహువులు, భాగ్యస్థానంలో సంచరించు కేతువు, దశమ, ఏకాదశల్లో సంచరించు గురుగ్రహసంచారం, గురు, శుక్రమౌఢ్యములు రవి, చంద్ర గ్రహణములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వ్యాపారపరంగా కృషి చేసి చిన్నచిన్న ఆర్డర్లు సంపాదించగలుగుతారు. ఎవరికైతే ప్రజలలో పేరు ప్రఖ్యాతలు, టాలెంట్ వున్నాయో వాళ్ళను అనుసరించి పోతారు. చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే యత్నాలు చేయరు. మితిమీరిన విశ్వాసం, నోటి దురుసుతనం నష్టాలకు కారణం అవుతాయి. ప్రతి పనిలోనూ జాప్యం, సమయానికి పూర్తి చేయలేకపోవడం జరుగుతుంది. కొంతమంది డబ్బు ఉండి కూడా పిసినారితనం వదులుకోలేరు. పిల్లికి భిక్షం పెట్టరు. సంపాదనంతా కూడేసి, సంపదను మేటవేసి ఎవరికి పెట్టాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ధనం, సంపద రక్తసంబంధీకులకు కూడా దక్కదు. డబ్బు విషయంలో అంతకఠినంగా వ్యవహరిస్తారు. పద్ధతులలో, మనస్తత్వంలో మార్పు తెచ్చుకుంటే మంచి వాళ్ళుగా మిగిలిపోతారు. కుటుంబం మీద నీలాపనిందలు అంతర్గతంగా ప్రచారంలో ఉంటాయి. సమయం వచ్చినప్పుడు దీనిని ధీటుగా ఎదుర్కొంటారు. మీ ద్వారా సహాయం పొందినవాళ్ళు, ఓ స్థాయికి చేరుకున్న వాళ్ళు మీ పట్ల కృతజ్ఞత చూపించరు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. భాగస్వాముల సహకారంతో బాగానడుస్తుంది. ఎంత చేసినా తల్లిదండ్రుల, పెద్దల ఆశీస్సులు పొందలేరు. వేలం పాటలు లాభిస్తాయి. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టు పనులలో పెద్దగా లాభాలు ఉండవు. నిర్మాణసంబంధమైన విషయాలు నత్తనడక నడుస్తాయి. ప్రతి విషయంలో ఏదో ఒక ఆటంకం ఏర్పడుతుంది. చివరి నిమిషంలో తొలగిపోతుంది. మంచి సలహాలు ఇచ్చే సన్నిహితులు కరువు అవడం దురదృష్టకరం. మంచి సలహాలు చెబితే ఆచరించే గుణం మీలో ఉంటుంది. వాటర్ ప్లాంటేషన్ బిజినెస్ బాగుంటుంది. మద్యం దుకాణాల వారికి, డాక్టర్లకు, విద్యా సంస్థలకు, ఆయుర్వేద వైద్యులకు, సంతాన సాఫల్య కేంద్రాలకు, చార్టెడ్ అకౌంటెంట్స్‌కు కాలం అనుకూలంగా ఉంది. మీరు తక్కువగా అంచనా వేసిన వ్యక్తులు ఉన్నత స్థాయికి ఎదగడం మీరు ఓర్చలేరు. అసూయపడరు. మీరు తక్కువగా అంచనా వేసిన వ్యక్తులే మంచి పనులు చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. మీ ఆధ్వర్యంలో నడిచే సామాజిక సేవాసంస్థలలో లోటుపాట్లు, పొరపాట్లు దొర్లుతాయి. విదేశాల నుండి అందవలసిన సహాయానికి ఆటంకం కలుగుతుంది. అభిమానించి నెత్తికెక్కించుకున్న వాళ్ళు పెత్తనం చెలాయిస్తారు. ఆత్మస్థైర్యంతో చేయవలసిన పనులలో ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. కళా, సాహిత్యరంగాలలో ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారు. చాలా మందిని ప్రోత్సహిస్తారు. రాజకీయపరమైన విషయాలలో మీ ఆలోచనలు తలక్రిందులు అవుతాయి. మీరు అభిమానించే రాజకీయ నాయకులు ప్రజలలో ఉనికిని కోల్పోతారు. రాజకీయంగా ఎటువైపు వెళ్లాలో తెలియని సంకట స్థితి ఏర్పడుతుంది. స్టేషనరీ, వస్త్ర వ్యాపారం, లోహముల వ్యాపారం, గృహనిర్మాణ సంబంధమైన పరికరాల వ్యాపారము చేసే వాళ్ళకి మంచి లాభాలు మిగులుతాయి. పోలీస్ స్టేషన్‌లు, వీధి తగాదాలు, పంచాయితీలు, వివాదాలు, తగాదాలు ఎంతవద్దనుకున్నా అనివార్యం అవుతాయి. వాటివల్ల చికాకులు తప్పవు. నమ్మించి మోసం చేసిన స్నేహితులు మీరే నమ్మక ద్రోహం చేశారని ప్రచారం చేస్తారు. స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. దానితోపాటు ఆత్మవిశ్వాసం, గర్వం కూడా పెరుగుతాయి. అదే సమయంలో

రోజువారి ఖర్చులు నడుపుకోవడానికి మానసికంగా ఇబ్బంది పడతారు. మీ ఆధ్వర్యంలో నడిచే అన్నదాన సత్రాలు, మఠాలు, పీఠములు, ఆశ్రమాలు ప్రజలలో నిబద్ధతను కోల్పోతాయి. మీరు మంచి మార్పులు చేయాలని ప్రయత్నించినా దుష్టశక్తులు అడ్డుపడి పడనీయవు. మహోన్నతమైన వ్యక్తుల సహకారంతో మహోన్నతమైన పనులు చేయాలని నిశ్చయించుకుంటారు. దానికోసం ఎంతగానో ప్రయత్నిస్తారు. కానీ మహోన్నత వ్యక్తుల కూటమిలో మీకు స్థానం లభించదు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ అంచనాలు నెరవేరుతాయి. శుభకార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేయగలుగుతారు. జీవితంలో ఒంటరి పోరాటం చేయాలని కఠినంగా నిర్ణయించుకుంటారు. ఆర్థికపరమైన అంశాలు కొన్ని కలిసి వస్తాయి. సీజనల్ వ్యాపారాలు కలిసి వస్తాయి. ప్రకృతి బీభత్సాల వల్ల, కరువుకాటకాల వల్ల ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ నష్టపోతారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యా సంబంధమైన విషయాలు బాగున్నాయి. సంతాన విద్యా విషయమై అధికంగా ఖర్చు చేస్తారు. వాళ్ళ భవిష్యత్తుకు ఏ లోటూ లేకుండా చేస్తారు. సంఘంలోని పెద్దలతో నిష్కారణమైన విరోధం ఏర్పడుతుంది. విరోధానికి కారణం ఏంటో కూడా తెలియదు. ప్రతి విషయంలో ఆధిక్యత ప్రదర్శించాలని అనుకోవడం పొరపాటు. ఎదుటి వాళ్ళు చెప్పింది విని అర్థం చేసుకుని మాట్లాడితే మంచి వ్యక్తిగా గుర్తింపు పొందుతారు. ప్రయోజనాలు కూడా సిద్ధిస్తాయి. ఎగుమతి దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. కమీషన్ ఏజెంట్లకు అనుకూలమైన కాలం. అందరి దృష్టి మీ మీద ఉందని గ్రహించండి. మీరు చేసే ప్రతి పనినీ అందరూ వేయి కళ్ళతో గమనిస్తున్నారని తెలుసుకోండి. ఆధ్యాత్మిక చింతన, మఠాల సందర్శన మానసిక ప్రశాంతతకు కారణం అవుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. మీకున్న సామాజిక పరిజ్ఞానం పదిమందిలో ప్రశంసించబడుతుంది. అడ్రస్‌లో పొరపాటు వల్ల మీకు అందవలసిన సమాచారం ఆలస్యంగా అందుతుంది. అవసరం లేకపోయినా గృహంలో కొన్ని మార్పులు చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగ పరిస్థితి బాగుంటుంది. మీ ద్వారా సమస్త సలహాలు తీసుకొని సమాజంలో మీ స్థాయికి చేరిన వాళ్ళు మీకు ఉపయోగపడే సలహాలు కానీ, సమాచారం గానీ రవ్వంత తెలియజేయరు. కనీసం పెళ్ళి సంబంధాల విషయంలో సహాయం చేయరు. సమాచారం ఇవ్వరు. వాళ్ళకు నష్టం లేకున్నా మీకు మంచి జరగకూడదనే వాళ్ళ సిద్ధాంతం. నమ్మక ద్రోహులకు మంచి గుణపాఠమే చెబుతారు. మధ్యవర్తిత్వాలకు, రాజీ ప్రయత్నాలకు ముఖ్యంగా మీకు సంబంధం లేని వాటికి దూరంగా ఉండండి. మూర్ఖుల్లా మారని మనసుని గురించి ఆలోచన చేసి ప్రాకులాడి మీ సమయాన్ని వృథాచేసుకోవద్దు. శుభకార్యాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందరి అభిప్రాయాలు తెలుసుకొని ఆ విధంగా చేయండి. నైతిక బాధ్యతలు తీరుతాయి. విరోధాలు మిగులుతాయి. మోసపూరిత మనస్తత్వం కలిగిన వారి మాటలు నమ్మి మోసపోతారు. విందులు, వినోదాలలో అపశ్రుతులు చోటు చేసుకుంటాయి. ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. ప్రయోజనాల కొరకు ఇష్టంలేని, స్థాయిలేని వ్యక్తులతో కలిసి పనిచేయవలసి వస్తుంది. ప్రేమ వివాహాల విషయంలో తొందరపడి సలహాలు ఇవ్వవద్దు. తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న సామెతను గుర్తుకు తెచ్చుకోండి. ఇబ్బందులు నాగాస్త్రం వలె మీదకు వస్తాయి. “శ్రీ కృష్ణుని దయతో అర్జునుడు బయటపడినట్లు ” దైవానుగ్రహంతో మీరు బయటపడతారు. పూర్వీకుల స్థిరాస్తుల విషయంలో కొత్త సంగతులు వెలుగు చూస్తాయి. క్రీడ, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన విషయాలు మీ కుటుంబానికి అనుకూలిస్తాయి. ప్రకటనలు చూసి ఆకర్షణీయమైన స్కీమ్స్‌లో చేరవద్దు. మంచి స్థానంలో ఉన్నవాళ్ళు కూడా ప్రతిసారీ మీ అభివృద్ధిని చూసి ఏడుస్తూ ఉంటారు. అర్థంలేని ఇతరుల ఏడుపులు పట్టించుకోకండి. ఏకాగ్రతగా మీ పని మీరు చేసుకుపొండి. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి అయ్యాక వాటి వివరములు తెలియజేయండి. పని పూర్తి కాకుండా ఎవరికీ మీ వ్యూహం చెప్పవద్దు. అందువల్ల నష్టం ఏర్పడుతుంది. ప్రభుత్వ పరంగా రావల్సిన బిల్లులు, ప్రయోజనాలు ఆలస్యం అవుతాయి. మీకు సంబంధం లేని విషయాల కారణంగా మీ ఆర్థిక ప్రయోజనాలు కొంతకాలం నిలిచిపోతాయి. విద్యా సంబంధమైన విషయాలలో కొన్ని మార్పులు, అదనపు అర్హతలు ఎక్కువ కావడం వల్ల అవకాశాలు చేజారిపోవడం జరుగుతుంది. మరికొన్ని అవకాశాలకు మీ అర్హతలు తక్కువ అవుతాయి. ఇది కొద్దికాలం ఇబ్బంది పెడుతుంది. మీ మనస్సుకు సంతృప్తి కలిగించేపని, ఉద్యోగం ఎట్టకేలకు లభిస్తాయి. ఓ స్త్రీ మనస్తత్వం, ఆంతర్యం అర్థం కాక ఆలోచనలకు దారి తీస్తుంది. సమాజ భీతిలేని భ్రష్టులైన వ్యక్తుల వల్ల మీరు ఇబ్బంది పడతారు. నడమంత్రపు సిరి మనుషులలో ఎంత మార్పు తెస్తుందో అని ఆశ్చర్యపోతారు. అసహ్యించుకుంటారు. కొంతమంది వ్యక్తుల కళ్ళు తెరిపించడానికై ఆర్థిక స్థాయి సాధించి తీరాలని గట్టిగా తీర్మానించుకుంటారు. శుక్రమౌఢ్యమి సమయంలో వాహనాలు జాగ్రత్తగా నడపాలి. సూర్యగ్రహణం ఏర్పడినప్పుడు సర్పసూక్త సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించాలి. మీ సన్నిహితుల చర్యలు, సలహాలు, చేష్టలు ‘శల్య’ సారథ్యాన్ని గుర్తుకు తెస్తాయి. ప్రజాసంబంధాలు, పలుకుబడి పెంచుకోవడానికి శతవిధాల ప్రయత్నిస్తారు. వివాదాలు, తగాదాలు, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. స్త్రీలతో విభేదాలు అశాంతికి దారితీస్తాయి. నూతన వ్యాపారాలు మీ అంచనాలకు మించి బాగుంటాయి. సంవత్సర ప్రథమార్థంలో సంతాన పురోగతి మీరు ఆశించినంత సంతృప్తి కలిగించదు. అనేక రకాల ఆలోచనలను, మీ అంతర్గత భావాలను, కోపాన్ని అదుపు చేసుకొని మనస్సులో ఓ విధంగా, పైకి ఓ విధంగా ప్రవర్తిస్తారు. మనస్సు విప్పి మాట్లడడం వల్ల ఇబ్బందులు ఎలా ఎదురవుతాయో మీకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. సామాజిక సేవలో భాగంగా మధ్యవర్తిత్వం వహించి కష్టతరమైన పెళ్ళిళ్ళు పూర్తి చేస్తారు. ఇతరుల మధ్య ఐకమత్యం

**అన్ని ధర్మములలోకి స్వధర్మాచరణమే ముఖ్యమైనది.**



mulugu.com

కొరకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందులకు గాను మీరు చాలా ఓర్పు వహించవలసి వస్తుంది. రావాల్సిన ధనం వసూలు చేసుకోవడానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఇది ఊరట కలిగించే అంశంగా మారుతుంది. సువర్ణాభరణాల భద్రత విషయంలో జాగ్రత్త వహించాలి. చోరభయం పొంచి ఉంది. చిన్నచిన్న రాజకీయ నాయకులతో విభేదాలు పతాక స్థాయికి చేరుతాయి. పోలీస్ స్టేషన్ స్థాయి పరిష్కారాలు ఇష్టం లేకపోయినా ఆశ్రయించవలిసిన తప్పని పరిస్థితి సంభవం. ప్రేమ వివాహాల పట్ల మీ అభిప్రాయాలు వివాదాస్పదం అవుతాయి. ఏదో ఒక మాటమీద ఉండటం మంచిది. ఉన్నతస్థాయి అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. మీ వైరివర్గం ఎప్పుడూ అధికారుల ద్వారా, పిటిషన్ల ద్వారా మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. మీ ఎదుగుదలను మీ ఆత్మీయవర్గం కూడా సహించలేదు. ఇది మీకు అత్యంత ఆశ్చర్యం, ఆందోళన కలిగిస్తుంది. ఎన్ని విధాలుగా ఆలోచన చేసినా వాళ్ళ అసూయకు కారణం ఏమిటో బోధపడదు. మీరు దూరంగా ఉండాలనుకున్న వ్యక్తులతో మీ కుటుంబ సభ్యులు సన్నిహితంగా మెలగడం పెను సమస్యగా మారుతుంది. వాస్తవాలు మీ వాళ్ళకు చెప్పినా తెలియవు. ఎంత చెప్పినా బోధపడవు. విదేశాలలో చదువు, ఉద్యోగం వంటి విషయాలు రాహుగ్రహ అనుకూలత వలన సాధ్యం అవుతాయి. దీర్ఘకాలిక కాంట్రాక్టుల పట్ల విముఖత ఏర్పడుతుంది. వివాదాస్పదమైన సంపాదన, ఇతరులకు భాగాలు, ప్రతిరోజూ మానసిక ఉద్వేగమే మిగిలేది. కొంతవరకు ఈ వ్యవహారాలు మీకు విసుగుపుట్టిస్తాయి. ఇలాంటి ప్రయోజనాలు, పనులు వదులుకుంటారు. మొత్తంమీద ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. శ్రమకు తగిన ఫలితం దాదాపుగా లభిస్తుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఈ రాశివారు ఈ సంవత్సరము పాశుపత కంకణం ధరించుట మంచిది.

**సింహరాశి స్త్రీలకు ప్రత్యేకం** - ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము ఆర్థికంగా బాగుంది. సామాజిక సేవా కార్యక్రమాలలోను, కళా సాంస్కృతిక, సాహిత్యరంగాలలోనూ విశేషంగా పాల్గొంటారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. ఐఐటి వంటి సాంకేతి కోర్సులకు ఎంపికవుతారు. డాక్టర్ చదవాలనే మీ ఆశయం కోసం విశేషంగా శ్రమిస్తారు. సహోదర, సహోదరీ వర్గం అండదండలు లభిస్తాయి. చదువుముందా! పెళ్ళి ముందా! అనే సంశయం ఏర్పడుతుంది. ఎట్టకేలకు చదువు వైపే మొగ్గు చూపిస్తారు. బంధువులతో, స్నేహితులతో, ఆత్మీయులతో సంబంధ బాంధవ్యాలు వృద్ధి చెందుతాయి. వాహనయోగం కలుగుతుంది. స్వగృహ నిర్మాణం అనే చిరకాల వాంఛ నెరవేరుతుంది. విద్యా సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. మెరిట్ మార్కులు సాధిస్తారు. వివాహాది శుభకార్యాల విషయం ఇంట్లో ప్రస్తావనకు వచ్చినప్పుడల్లా అసహనంగా ఫీల్ అవుతారు. చదువుకోవాలనుకునే మీ ఆశయం ముందు పెళ్ళి చాలా చిన్న విషయంగా కనబడుతుంది. మంచి ఉద్యోగము లభిస్తుంది. ఉద్యోగంలో సౌకర్యాలు, జీతం చాలా బాగుంటాయి. ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకుంటారు. ఆత్మీయులకు, స్నేహితులకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఓ వ్యక్తితో ఏర్పడిన పరిచయాన్ని సమాజం వక్రీకరిస్తుంది. లేనిపోని అపనిందలు, ఆరోపణలు వస్తాయి. ఇంట్లో వాళ్ళ ఒత్తిడి భరించలేక వివాహానికి అంగీకరిస్తారు. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. వివాహ జీవితం పెను సమస్యగా మారుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. దొంగస్వామీజీలను నమ్మి మోసపోరు. రహస్యంగా సహోదరీ వర్గానికి సహాయపడతారు. వాళ్ళ కష్టనష్టాలను మీతో చెప్పుకుంటారు. తల్లిదండ్రులకన్నా మీకే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. మీ సహాయ సహకారాలతో ఇంట్లో ఒకరి వివాహం పూర్తి అవుతుంది. ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము వివాహకాలం, కొద్దిపాటి స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ప్రతి విషయంలోనూ జవాబుదారీతనంగా ఉండటం, బానిసత్వం చేయడం మీ వల్ల కాని పని. కొందరి విషయాలలో కోర్టు వ్యవహారాలు, మధ్యవర్తి పంచాయితీలు తప్పని సరిగా తోస్తున్నాయి. కొంతమంది వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టం లేక ఆర్థిక ప్రయోజనాలు వదులుకుంటారు. కుటుంబ పరువు ప్రతిష్ఠలకు మీ వల్ల భంగం వాటిల్లరాదని విశ్వప్రయత్నం చేస్తారు. ఎంత సర్దుకుపోదాం అని భావించినా ఎదుటివాళ్ళ సహకారం ఉండదు. ఆత్మీయులే యమకింకరులు అవుతారు. చాలామంది దృష్టి మీరు సంపాదించే సంపాదన మీదేనని చాలా ఆలస్యంగా గ్రహిస్తారు. నిజమైన ప్రేమాభిమానాలు కలిగిన వ్యక్తులతో దూరంగా ఉన్నందుకు బాధపడతారు. సంతాన సాఫల్య కేంద్రాల సహకారం లేకుండానే సంతానం కలుగుతుంది. ప్రతివిషయంలోనూ ఆచితూచి వ్యవహరిస్తారు. ఆత్మీయులైన వ్యక్తులతో విరహం శాశ్వతం అవుతుంది. చట్టపరంగా విడిపోవల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ప్రేమ వివాహాల పట్ల మీకున్న అపోహలు తొలగిపోతాయి. మీలాగా మరొకరి జీవితం కాకూడదని ఇంట్లో వాళ్ళ విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. జీవిత లక్ష్యం సాధించాలని కఠినంగా నిర్ణయించుకుంటారు. మొత్తం మీద ఈ సంవత్సరము ఆర్థికంగా బాగుంటుంది. విద్యాపరంగా బాగుంటుంది. ఈ సంవత్సరము నేర్చుకున్న గుణపాఠాలు జీవితాంతము ఉపయోగపడతాయి. నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి. ఆరావళి కుంకుమతో ప్రతిశుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవి పూజ చేయండి.

for more details www.mulugu.com

# 2013-2014 లో కన్యరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 11 | రాజ - 3 | అవ - 3 |
|---|---|---|---|

**ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**కన్యరాశి -** కన్యరాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. ఆర్థికంగా సర్దుబాట్లు, వృత్తి-ఉద్యోగాల పరంగా ఒడిదుడుకులు, బంధువర్గంతో విభేదాలు, ఆరోగ్యపరమైన సమస్యలు చికాకు కలిగిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. శ్రమకు తగిన ఫలితం లభించదు. కొద్దిమేర లభిస్తుంది. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలి. రాజకీయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. సమాజంలో మీ స్థితిగతులు నిలబెట్టుకోవడానికి విశేషంగా కృషిచేస్తారు. కుటుంబపరమైన సమస్యలు పెనుభారంగా మారతాయి. వృత్తి-ఉద్యోగాలలో కార్యాలయంలో మీ శక్తి సామర్థ్యాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. నిష్కారణమైన వైరాలు, వివాదాలు ఎక్కువగా సూచిస్తున్నాయి. మీకు సంబంధం లేని విషయాలకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఎవరో చేసిన తప్పులకు మీరు సంజాయిషీ ఇవ్వవలసి వస్తుంది. వ్యవసాయ సంబంధమైన విషయాలు అంతగా లాభించవు. స్పెక్యులేషన్‌కు, వడ్డీ వ్యాపారాలకు దూరంగా ఉండండి. చిల్లర వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది. చార్టెడ్ అకౌంటెంట్స్‌కు, వృత్తిపనివారికి అనుకూలంగా ఉంది. ప్రతి పనిలోనూ అధిక శ్రమ సూచిస్తుంది. ఇతరుల మీద అతిగా ఆధారపడాల్సిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. ద్వితీయంలో సంచరించు శనిరాహువుల ప్రభావం, అష్టమంలో సంచరించు కేతుగ్రహప్రభావం, భాగ్యదశమ స్థానాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం, గురు శుక్ర మౌఢ్యములు, రవి చంద్ర గ్రహణములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. చిన్నచిన్న వ్యక్తులతో కలిసి ఓ వ్యాపారాన్ని ప్రారంభిస్తారు. వ్యాపారం ఓ మోస్తరుగా నడుస్తుంది. రాజకీయ నాయకుల ద్వారా పైరవీలు చేయడానికి ఎక్కువగా ఇష్టపడతారు. సమయం కోసం వేచి చూస్తారు. ప్రతి విషయంలోనూ పోటీ ఏర్పడుతుంది. ముఖ్యంగా వృత్తి - ఉద్యోగాలపరంగా విశేషమైన పోటీ ఎదుర్కొనవలసి వస్తుంది. మీడియాపరంగా అపఖ్యాతి సూచిస్తోంది. ప్రతి విషయంలోనూ ఎంత జాగ్రత్త వహించినా ఏదో ఒక అవరోధం ఏర్పడుతుంది. అయితే సవరించుకోలేనంత తప్పులు జరగవు. గృహంలో సౌకర్యం కొరకు కొన్ని మార్పులు చేస్తారు. ఆర్థికపరమైన పొదుపు పథకాలను కచ్చితంగా పాటిస్తారు. ఆత్మీయుల ప్రవర్తన, పెద్దల ప్రవర్తన ఎంత సర్దుకు పోదాం అనుకున్నా సర్దుకుపోలేని విధంగా ఉంటుంది. బాధ్యతారాహిత్యం అయిన వ్యక్తులలో మార్పురాదు. వాళ్ళ బరువుని కూడా మీరే మోయాల్సి వస్తుంది. ప్రతి విషయంలోనూ స్నేహితులు, ఆత్మీయవర్గం అండదండగా ఉంటారు. పంటి నొప్పి, ఇయన్‌టి ప్రాబ్లమ్స్ బాధిస్తాయి. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యాలు మొదలైన వాటివల్లనే మంచి ఫలితాలు వస్తాయి. స్త్రీలతో విభేదాలు నిష్కారణంగా ఏర్పడతాయి. విభేదాలు పరిష్కరించుకోవాలని ప్రయత్నించవద్దు. తలవంచుకుని వెళ్ళటమే ఉత్తమము. విలువైన వస్తువులు, డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌ల విషయంలో జాగ్రత్త వహించండి. ముఖ్యమైన అధికారులతో, రాజకీయ నాయకులతో మంచి సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి. రాజకీయ పదవి లభిస్తుంది. ఇతరులకు సంబంధించిన మధ్యవర్తిత్వాలలో తలదూర్చవద్దు. తీర్పులు చెప్పవద్దు. అందరూ బాగానే ఉంటారు. మీరొక్కరే విరోధం అవుతారు. అందుకే ఇటువంటి కార్యక్రమాలు వద్దు. శక్తి వంచన లేకుండా శ్రమనే నమ్ముకుంటారు. స్థిరాస్తులను ఒకచోట అమ్మి మరొక చోట విలువైన స్థిరాస్తి కొంటారు. స్త్రీల సహాయ నిరాకరణలో మార్పు రాదు. వాళ్ళతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు సమసిపోక కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయలేరు. పనికిమాలిన ఐకమత్యం వల్ల మీరు ఒంటరి వాళ్ళు అవుతారు. చాలా సందర్భాలలో ఆంతరంగికమైన, కుటుంబపరమైన ఈ సమస్యను అధిగమించవలసి వస్తుంది. "అర్జునుడిని రక్షించడానికి దేవేంద్రుడు కర్ణుని సహజ కవచ కుండలాలను అపహరించినట్లు" మీ వాళ్ళను రక్షించడానికి మీరు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. కట్టడాలు, నిర్మాణాలకు సంబంధించి మీ ఆశయం నెరవేరుతుంది. పుత్రసంతానం వల్ల కుటుంబానికి ప్రఖ్యాతి లభిస్తుంది. సహోదర, సహోదరీ వర్గంతో ఆకస్మికంగా భేదాభిప్రాయాలు వస్తాయి. కొన్ని ప్రయోజనాలు వదులుకొని మీ పెద్దరికం, మర్యాద నిలుపుకుంటారు. వృత్తి-ఉద్యోగాలలో జనాకర్షణ కలుగుతుంది. ఆటంకాలు అధిగమించడం జరుగుతుంది. మీకు ఇబ్బంది కలిగించే ప్రభుత్వ ఉత్తర్వులు మీ ప్రమేయం లేకుండానే రద్దు అవుతాయి. ఇలాంటి దైవానుగ్రహ సంఘటనలు ఈ సంవత్సరము చాలా జరుగుతాయి. ప్రతిష్ఠాత్మకమైన విద్యాకోర్సులకు మీవాళ్ళు ఎంపికవుతారు. కష్టానికి తగిన ప్రతిఫలం పరోక్షంగా దక్కుతుంది. పొదుపు చేసిన ధనం అభివృద్ధికి అందివస్తుంది. కళా సాంస్కృతిక సాహిత్య రంగాలలోని వారికి మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. సంవత్సర ద్వితీయార్థములో మీ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆకస్మిక గౌరవం, ధనలాభం కలుగుతాయి. విలువైన వస్తువుల కొనుగోలు ఒంటరిగా చేయవద్దు. తొందరపడి అడ్వాన్సులు

ఇవ్వవద్దు. విందులు, వినోదాలు, అందరూ కలిసే పెళ్ళిళ్ల సంబరాలలో మీకు తగిన స్థానం లభించకపోవచ్చు. దీన్ని అవమానంగా భావించి, బాధపడి కఠినమైన నిర్ణయాలు తీసుకోవద్దు. మీ అంత శక్తివంతులుగా మీ వారసులను తీర్చిదిద్దుతారు. కొన్ని సందర్భాలలో పాత మిత్రులే ప్రధాన శత్రువులవుతారు. ప్రతి విషయంలోనూ శక్తివంతులైన వారితో పోటీ ఏర్పడుతుంది. కలిసివచ్చే ప్రతి అవకాశానికీ ఏదో ఒక రూపంలో పోటీ ఏర్పడుతుంది. మీ అంతర్గత విషయాలు, అంతర్గత రహస్యాలు తెలిసిన వారితో మెలగడం కష్టతరం అవుతుంది. వివాదం లేనిచోట కొత్త వివాదాలు, ఆధిపత్య పోరు అనివార్యంగా గోచరిస్తున్నాయి. సాంకేతికపరమైన సమస్యలను విజయవంతంగా ఎదుర్కొంటారు. మీరు ఇచ్చే వివరణ సక్రమంగా గోడ కట్టినట్లుగా ఉంటుంది. మీమీద ఆరోపణలు చేసిన వారి నిజస్వరూపం బయటపడుతుంది. ఆర్థిక ఒత్తిడి వల్ల మీకు ఇష్టంలేని, అంతగా ప్రాధాన్యత లేని పనులు చేస్తారు. ప్రతి విషయంలోనూ అతిజాగ్రత్త, అభద్రతాభావంతో వ్యవహరిస్తారు. మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేరు. బంధుమిత్రులలో మీ పట్ల నమ్మకం తగ్గుతుంది. మీ సమస్యలను అధిగమించి ఇతరులకు సహాయం చేసే స్థితిలో మీరు ఉండరు. ఈ వాస్తవం ఎవరూ నమ్మరు. ప్రయోజనాల ప్రాతిపదికగా శ్రమిస్తారు. వినోదం, కాలక్షేపం, సరదాల కోసం సమయాన్ని కేటాయించరు. మీకు మీరుగా గిరి గీసుకుని, క్రమశిక్షణతో మీ కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. మీరు చాలా మందికి అర్థం కాని మనిషి అవుతారు. చాలా విషయాలకు సంబంధించి మీ నుండి ఇతరులకు అవసరమైన వివరణ లభించదు. మనుషుల మీద నమ్మకం పోతుంది. అబద్ధాలు, నమ్మకద్రోహం విసుగు కలిగిస్తాయి. మౌనంగా మీ పని చేసుకుపోతారు. బాధలు, భావాలు, నైతిక బాధ్యతలు, వృత్తి– ఉద్యోగాలలో ఒడిదుడుకులు, సమన్యాయం అమలు కాకపోవడం ఇలా ఎన్నో విషయాలు మనస్సులో దాచుకొని పైకి నిండుగా, నిదానంగా ప్రవహిస్తున్న గంగా ప్రవాహం వలె కన్పిస్తారు. బాధ్యతలు, వైరాగ్యం ఒకే నాణానికి ఇరువైపులా ఉంటాయని భావిస్తారు. మీ అభివృద్ధికి బాటలు వేసిన వాళ్ళను విస్మరించారనే విమర్శలు అధికం అవుతాయి. నరదృష్టి పొంచి ఉంది. నాగసింధూరం ధరించండి. సమాజం కొరకు కొన్ని కార్యక్రమాలు, ధనం ఖర్చు చేయడం వంటివి చేస్తారు. ఇందువల్ల గృహంలో ఐకమత్యత దెబ్బతింటుంది. అవసరానికి ఉపయోగపడే ఆర్థిక యంత్రంగా చూస్తున్నారనే భావన కలుగుతుంది. నిజమైన ప్రేమాభిమానాలు, అనుబంధాలు ఉన్నాయా లేవా అనే అనుమానం కలుగుతుంది. ప్రతి విషయానికీ అతిగా స్పందించడం వల్ల ఈ రకమైన భావన కలుగుతుంది. మీరు అనుకున్న పనులు కాస్త అటుఇటుగా సమయానికే పూర్తి అవుతాయి. భగవంతుడు అన్నీ ఇచ్చినా మనం చేసుకోవాల్సిన కార్యక్రమాలు ఉన్నాయన్న భావనతో అవిశ్రాంతంగా కృషి చేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సాధారణమైన లాభాలు కలిసివస్తాయి. వ్యాపార వాతావరణంలో ఇమడలేరు. రాహుగ్రహప్రభావం వల్ల వ్యర్థ ప్రయాణాలు, నీచ జనం వల్ల చిక్కులు సంభవిస్తాయని ఒకానొక సమయంలో గోప్యంగా ధనం ఖర్చుచేసి మీ వాళ్ళను న్యాయపరమైన, చట్టపరమైన చిక్కుల నుండి రక్షించవలసి వస్తుంది. పరువు, ప్రతిష్ఠలతో చెలగాటం ఆడే బంధువర్గాన్ని దూరంగా ఉంచుతారు. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరగడంలో తగ్గడం వలన కొత్తవివాదం రావడం సంభవం. దీనిని తేలికగానే అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సామాజిక కుటుంబ సమస్యలు మధ్యమధ్యలో చికాకు పరుస్తాయి. కార్యాలయంలో అధికారులు ఇష్టం లేకపోయినా మిమ్మల్ని గౌరవించి ఉన్నత బాధ్యతలు అప్పగిస్తారు. మీ ప్రాధాన్యత పెరుగుతుంది. ప్రత్యామ్నాయం లేదు గనుక చాలా మందికి మీరే దిక్కుఅవుతారు. పనిచేసే సామర్థ్యం, నేర్పరితనం ఇవి ఏవీ పరిశీలించరు. కుటుంబంలో కలహాలు అభివృద్ధికి, పురోగతికి అడ్డుగా నిలుస్తాయి. సమసిపోయిన పాత విషయాలు, లోపాలు తిరిగి ప్రధాన ప్రస్తావనాంశము అవుతాయి. మీకు లేని ఉద్దేశాలు ఆపాదించబడతాయి. మిమ్మల్ని ద్వేషించే వ్యక్తులే మీకు ఆత్మీయులనే ఆరోపణ వస్తుంది. ఆర్థికపరమైన ఇబ్బందులు ఏమీ ఉండవు. మీ ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. మీ ఆత్మీయ వర్గానికి ప్రభుత్వపరంగా స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వపరమైన స్కీమ్స్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. ప్రేమ సంబంధిత, వైవాహిక సంబంధిత విషయాలలో మీ అంచనాలు తలక్రిందులు అవుతాయి. అయినవాళ్ళ విషయంలో స్వతంత్రించి అతిజోక్యం చేసుకుని మంచి ఫలితాలను సాధించిపెడతారు. వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. ఆర్థికపరమైన మినహాయింపులు కూడా ప్రభుత్వపరంగా వస్తాయి. అందరినీ కలుపుకుని సమష్టి ప్రయోజనాల కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇందువల్ల ప్రఖ్యాతి, పేరు లభిస్తాయి. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ కనపడకుండా పోతాయి. విద్యకు సంబంధించిన ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఇందుకోసం ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. గతంలో మీ ప్రతిష్ఠను దెబ్బతీసిన వాళ్ళను ఇబ్బంది పెట్టడానికి అనుకోకుండా అవకాశం వస్తుంది. క్షమాగుణంతో ప్రవర్తించి మంచి పేరు తెచ్చుకుంటారు. మారుతున్న రాజకీయ సమీకరణలు, సంక్షోభాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీకు లాభిస్తాయి. మీకు సంప్రాప్తించిన మంచి అవకాశంతో మీ వర్గానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేస్తారు. మీ వల్ల చాలా మందికి న్యాయం జరుగుతుంది. శాశ్వతమైన మంచి పనులు చేస్తారు. వారసులను పైకి తీసుకురావాలనే ఆలోచన కార్యరూపం దాలుస్తుంది. చిన్నచిన్న విషయాలకు కలహాలు పెట్టుకుని సమాజంలో పరువు పోగొట్టుకునే మీ వర్గం వల్ల నష్టం, ఇబ్బందులు ఎదురవుతాయి. వాళ్ళను అదుపుచేయడంలో మీరు వైఫల్యం చెందుతారు. పొరపాటు సమాచారం నమ్మి

mulugu.com

ద్రోణాచార్యునివలె తప్పుకుంటారు. స్థాయి తక్కువ వ్యక్తులను ప్రోత్సహించారన్న అపప్రద వస్తుంది. ఆత్మీయవర్గంతో బంధుత్వానికి ప్రయత్నాలు చేస్తారు. మీ నిర్ణయాలు కాస్త ఆలస్యంగా అమలు అవుతాయి. మీ పరిధిలో లేని పనులు చేయమని ఒత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్యగా మారుతుంది. చేసిన పొరపాట్లు మళ్ళీ చేయరాదని నిర్ణయించుకుంటారు. ఇతరుల నివేదికలు వాళ్ళు చెప్పే మాటల ద్వారా విన్న విషయాలు జరిగిన సంఘటనలుగా భావించవద్దు. ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా నిజాలు తెలుసుకోండి. మేలు జరుగుతుంది. ఇందువల్ల అపార్థాలు, శత్రుత్వాలు తగ్గుతాయి. ప్రత్యర్థి వర్గం బలహీనతలను సందర్భానుసారంగా ఉపయోగించుకుంటారు. వ్యాపార ప్రకటనలు లాభిస్తాయి. మీ విషయంలో కొన్ని అన్యాయమైన నిర్ణయాలు వెలువడతాయి. దురలవాట్లు ఉన్న వారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి ఇబ్బందులు పడతారు. కుల, మత, వర్గ విచక్షణ లేకుండా పనిచేసుకుపోయే మీమీద ఏదో ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్రపడుతుంది. అనుకున్న కార్యక్రమాలు సంతృప్తికరంగానే సాగుతాయి. న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ పేటెంట్ హక్కులను ఇతరులు అపహరిస్తారు. మీరు కొనుగోలు మార్కెట్ రేటుకన్నా కృత్రిమంగా తగ్గించే ప్రయత్నాలు చేస్తారు. సమఉజ్జీలతో పోటీవద్దు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోండి. మీ పురోగతిని మీకు మీరుగా ఎవరికీ చెప్పవద్దు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఈ రాశివారు ఈ సంవత్సరము శక్తికంకణం ధరించుట ఉత్తమము. ప్రతిరోజూ ఇంట్లోగాని, వ్యాపార ప్రదేశంలోగానీ, అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. ఏలిననాటిశని నడుస్తున్న కారణంగా 4 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించండి. కాలభైరవరూపు ధరించండి.

**కన్యరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. కోరుకున్న వ్యక్తితో వివాహం జరుగుతుంది. మీ పేరు మీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. మీ పేరు మీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. కుటుంబంలో అనైక్యత, అనారోగ్యాలు ఇబ్బంది పెడతాయి. చదువుకున్న విద్యకు ఉన్న సామర్థ్యానికి విరుద్ధంగా ఇతర రంగాలలో ప్రవేశపెట్టేందుకు మీ వాళ్ళు చేసే ప్రయత్నాలు మీకు ఆందోళన కలిగిస్తాయి. మీపై నిరాధారమైన ఆరోపణలు, నిందలు, పిటిషన్స్ వస్తాయి. వీటివల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలకు ఇబ్బంది లేకపోయినా తాత్కాలికంగా మీకు మీరుగా ప్రాధాన్యత తగ్గించుకుంటారు. వీసా వస్తుంది. విదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. అపాయింట్‌మెంట్ ఆర్డర్, అధికార పత్రాలు చేతికి వస్తాయి. ప్రేమ వివాహాలు మంచి ఫలితాన్ని ఇవ్వవు. కొందరి విషయంలో సలహా ఏమిటంటే జీవితభాగస్వామితో సర్దుకుపోయేంత వరకు ఇబ్బంది లేదు. న్యాయపోరాటం వరకు వెళ్ళవద్దు. మంచిరోజుల కోసం వేచి ఉండండి. మీ ద్వారా కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతుంది. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేని వారు 4 వారాలు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి పాలాభిషేకం చేయించండి. తప్పకుండా మంచి ఫలితం ఉంటుంది. పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగము సంపాదిస్తారు. కలలో కూడా ఊహించని విశ్వవిద్యాలయంలో సీటు లభిస్తుంది. సాంకేతిక విద్యలో రాణిస్తారు. కీలక సమయంలో, కుటుంబ సమస్యలలో భాగస్వామి అవుతారు. కార్యాలయంలో అధికారుల వేధింపు ఎక్కువవుతుంది. మీ కుటుంబంలో ఇతరుల జోక్యాన్ని మీరు అరికడతారు. తల్లిదండ్రులను, పెద్దలను ఒప్పించి మంచి కార్యక్రమాలు చేస్తారు. కళాసాహిత్య రంగాల్లో ఉన్న వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. విలువైన ఆభరణాలను, విలువైన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. పురుషులతో సమానమైన హక్కుల కోసం పోరాడతారు. పురుషాధిక్యతను అంగీకరించరు. దేవాలయాలకు సామాజిక సేవాకేంద్రాలకు విరాళాలు ఇస్తారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఓ సంబంధం దగ్గర దాకా వచ్చి చేజారిపోతుంది. పోయిన వాటి గురించి కాకుండా రావాల్సిన వాటి గురించి ఆలోచిస్తారు. మంచి మనోబలం, మనోనిబ్బరం కలిగి ఉంటారు. చిన్న చిన్న విషయాలకు కృంగిపోరు. విద్యాపరంగా సహోదర, సహోదరీ వర్గాన్ని ప్రోత్సహిస్తారు. వాళ్ల ద్వారా మంచి ఫలితాలు రాబడతారు. చదువు ఒక్కటే మనకి ఆధారం అని సంతానానికి నూరిపోస్తారు. యోగా, మెడిటేషన్ వంటివి మంచిఫలితాన్ని ఇస్తాయి. డ్రైవింగ్ నేర్చుకుంటారు. ఆత్మరక్షణకోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటారు. స్విమ్మింగ్ నేర్చుకోవాలన్న మీ కోరిక కోరికగానే మిగిలిపోతుంది. బ్యూటీపార్లర్ నడిపేవారికి అనుకూల కాలం. మంచి పేరు ప్రఖ్యాతలు ధనాదాయం కలుగుతాయి. బ్యూటీపార్లర్‌లను విస్తరణ చేస్తారు. రెండు (లేక) మూడు బ్రాంచీలు పెడతారు. మీ పేరు మీద చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారం లాభిస్తుంది. సంతాన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. కనిష్ఠ సంతాన విషయంలో జాగ్రత్తలు అవసరము అవుతాయి. మీ పేరు మీద ఉన్న భూమిని అమ్మడానికి మీరు ససేమిరా అంగీకరించరు. కాలక్రమంలో మీ నిర్ణయం సరైనదే అని ఋజువు అవుతుంది. పూల మొక్కల పెంపక విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. మొత్తం మీద ఈ సంవత్సరము ప్రతికూలమైన కాలం. అనుకూల ఫలితాలు సాధిస్తారు. వివాహాది శుభకార్యాలు నెరవేర్చగలుగుతారు. ఆరోగ్యపరంగా కొంత ఇబ్బంది పడతారు. ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీ పూజ చేయండి. ఇంద్రాణీరూపు మెడలో ధరించండి.

Book Your Astrology Products from
Indrani Peetam of Mulugu Siddhanthi Garu

# 2013-2014 లో తులరాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 14 | రాజ - 6 | అవ - 7 |
|---|---|---|---|

**చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**తులరాశి -** ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ప్రతి పనికీ అధికంగా శ్రమించవలసి వస్తుంది. ఆర్థికపరిస్థితి మధ్యస్తంగా ఉంటుంది. శుభకార్యాల నిమిత్తం, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఋణాలు చేయవలసిన పరిస్థితి గోచరిస్తోంది. ఆరోగ్యపరమైన విషయాలలో స్వల్ప జాగ్రత్తలు అవసరము. భూమిసంబంధమైన వ్యవహారాలు వివాదాస్పదం అవుతాయి. కోర్టులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. విద్యాసంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. స్నేహితులు, సహోదరులు, అత్మీయుల తోడ్పాటు లభిస్తుంది. ఉద్యోగంలో ఏర్పడే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొనవలసి వస్తుంది. నిందలు, ఆరోపణలు, వివాదాలు చికాకు కలిగిస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. స్థిరాస్తుల అభివృద్ధి కూడా బాగుంటుంది. దైవానుగ్రహం వలన కొన్ని విషయాలు సానుకూల పడతాయి. కష్టం మీద శుభకార్యాలు చేయగలుగుతారు. తల్లిదండ్రులతో, పెద్దలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. వివాదాలకు దూరంగా ఉంటారు. ప్రజా సంబంధాలు పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. వదిలిపెట్టిన అవకాశాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. వృత్తి-ఉద్యోగాల పరంగా అభివృద్ధి కోసం మీకు మీరుగా చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. సాధారణ ఫలితాలు మాత్రమే ఉంటాయి. ఉద్యోగంలో బదిలీ వేటు పడుతుంది. బదిలీ అయిన చోట ప్రశాంతంగా ఉంటారు. కుళ్ళు రాజకీయాలకు దూరంగా ఉండాలని భావిస్తారు. మీరు ద్వేషించే వ్యక్తులు ఉన్నత స్థాయికి చేరుకుంటారు. మీరు ఆశలు పెట్టుకున్న వ్యక్తులు పరాజయం పాలవుతారు. శత్రువుకి శత్రువునే పోటీగా పెట్టాలన్న మీ ప్రయత్నాలు ఫలించవు. అందులో ప్రబల శత్రువే విజయం సాధిస్తారు. లగ్నంలో సంచరించు శని రాహువుల ప్రభావం, సప్తమంలో సంచరించు కేతుగ్రహ ప్రభావం, అష్టమ భాగ్యాలలో సంచరించు గురుగ్రహప్రభావం, గురుశుక్రమౌఢ్యములు, రవిచంద్రగ్రహణములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. రాజకీయంగా ఎదుగుదలకు అనేక అడ్డంకులు ఎదురైనా ఏదో ఒక పదవి సాధిస్తారు. మీకున్న వర్గాన్నే సక్రమంగా నడిపించుకోగలుగుతారు. ఎంత శ్రమించినా పరిపూర్ణ ఫలితాలు రావు. కొంతభాగం మాత్రమే చేతికి అందుతాయి. స్త్రీలతో విభేదాల వల్ల కొన్ని ప్రయోజనాలు వదులుకోవలసి వస్తుంది. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలు, విమర్శలు ఎదురవుతాయి. అనవసరమైన విషయాలను పట్టించుకోవడం మానేస్తారు. అవసరమైన విషయాలమీదే దృష్టి సారిస్తారు. ఎక్కడైతే రూపాయి ప్రయోజనం ఉంటుందో దాని చుట్టే పరిభ్రమణము చేస్తారు. ఏలిననాటి శని ప్రభావం తగ్గించే ప్రయత్నాలు చేయండి. వారసత్వపు హక్కులు సంక్రమించవు. పెద్దల దగ్గర నిష్కారణమైన దురభిమానం ఏర్పడుతుంది. మీరు ఆశించిన సహాయ సహకారాలు వాళ్ళ నుంచి లభించవు. కీలకమైన సమావేశాలలో మీరే ముఖ్య అతిథి అవుతారు. సమావేశంలో తీసుకునే నిర్ణయాలకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది. మంచి జరిగితే మీ గొప్ప అని, చెడు జరిగితే నీ తప్పు అని నిందలు వేసే వ్యక్తులు పోగవుతారు. వాళ్ళవల్ల ఏమీ కాదు. విమర్శలు చేయడమే తప్ప ఏ ఒక్కపనికీ పనికిరారు. గురుభావంతో నమ్మిన వ్యక్తులు కూడా మీ పట్ల ద్వంద్వ వైఖరి అవలంబిస్తారు. డబ్బు చుట్టూ ప్రపంచం పరిభ్రమిస్తుందని గ్రహిస్తారు. ఆ పరిభ్రమణలో నేనుకూడా భాగం కావాలని కోరుకుంటారు. అదే విధంగా చేస్తారు. జంతువుల పట్ల మక్కువ పెంచుకుంటారు. పెంపుడు జంతువులను ఏర్పరచుకుంటారు. మీ దైనందిన కార్యక్రమాలు గోప్యంగా ఉంచండి. ప్రభుత్వ పరంగా చిక్కులు ఏమీ రాకుండా జాగ్రత్త వహించండి. బంధుమిత్ర సన్నిహిత వర్గం వారి సంకుచిత ప్రవర్తన వలన దుష్ఫలితాలు ఏర్పడతాయి. ఆర్థికపరమైన లావాదేవీలను, లెక్కలను, టాక్స్‌లకు సంబంధించిన విషయాలను సమస్యలు రాకముందే పరిష్కరించుకోండి. స్థిరాస్తులను మరొకరి పేరు మీద బదిలీ చేస్తారు. ప్రశాంతమైన వాతావరణం ఏర్పరచుకొని ఏకాంతమైన ఆలోచనలు చేస్తారు. అప్లికేషన్స్ పంపించే ముందు వాటికి జతచేయవలసిన కాగితాలు చెక్స్, డిడిలు పరిశీలించుకోండి. స్వల్పకాలికమైన విద్యాకోర్సులను నేర్చుకోవాలని ఆలోచిస్తారు. ఉపయోగపడే పరభాషలను నేర్చుకుంటారు. స్త్రీల కలహాల వలన ఇరుకులో పడే పరిస్థితుల నుంచి బయటపడతారు. నూతన వ్యాపారాలకు, నూతన భాగస్వాములను కలుపుకునే ప్రయత్నాలకు కాలం కలిసివస్తుంది. మీ ఆంతరంగిక సిబ్బందిని మీరు నమ్మరు. ప్రతి విషయాన్నీ గోప్యంగా ఉంచుతారు. క్రమశిక్షణకు, ఆరోగ్య రక్షణకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణతో కూడిన నిర్ణయాలు అమలు చేస్తారు. పత్రికలను, పుస్తకాలను చదవుట ద్వారా ఉపయుక్తమైన విషయాలు తెలుసుకుంటారు. ఇది వృత్తి-ఉద్యోగాలకు ఉపయోగపడుతుంది. ముఖ్యమైన

mulugu.com

వ్యక్తులకు సంబంధించి చెప్పిన సమయానికే వెళ్ళండి. ఆలస్యం చేయవద్దు. మాట అనిపించుకునే స్థితి రాకుండా జాగ్రత్త వహించండి. దూరప్రయాణాలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. స్నేహితులు, సన్నిహితులు నడుపుతున్న వాహనంలో ప్రయాణం చేయవద్దు. వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమును నూతన వ్యక్తులకు అప్పగించండి. జమాఖర్చులలో అంతుపట్టని విషయాలు, ఖర్చులు కీలక సమస్యగా మారతాయి. ఇతరుల మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నాలు, స్త్రీలకు నచ్చజెప్పే విషయాలు సానుకూల పడతాయి. ఒక క్రమపద్ధతిలో వృక్షాలను (చెట్లు) పెంచుతారు. ఔషధ మొక్కల పెంపకం కూడా చేస్తారు. కొంతమంది వ్యక్తులు చేసిన నమ్మక ద్రోహాన్ని బయటపెట్టి ఎంతోమందికి న్యాయం జరిగేలా చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఏకాగ్రత కుదురుతుంది. ఉపవాసాలు ఎక్కువగా చేస్తారు. పిసినారులను, మొండివాళ్ళను ఒప్పించే ప్రయత్నాలు చేసి సానుకూల ఫలితాలు సాధిస్తారు. జలసంబంధమైన విషయాలు, అందుకు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. సహచరులను, మిత్రులను, సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తారు. బద్ధకాన్ని వదిలి పెట్టమని హెచ్చరిస్తారు. స్వయం ఉనికిని కాపాడుకొనుటకై వ్యూహాన్ని రచిస్తారు. రహస్య చర్చలు కొనసాగిస్తారు. ముఖ్యమైన విషయాలకు సంబంధించి సమాచారలోపాన్ని సవరించుకోవడానికి లేఖలు, పత్రములు సక్రమంగా చేరుటకై సమస్త జాగ్రత్తలు తీసుకుంటారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ సన్నిహితులను మందలించి సక్రమ మార్గంలో వైద్య సేవలు అందేలా చేస్తారు. కరెంట్ పనిముట్లు, ఎలక్ట్రానిక్స్ సామాగ్రిని కొనుగోలు చేస్తారు. ఇతరులకు సంబంధించిన వస్తుభద్రత పెను చికాకుకు కారణం అవుతుంది. బంధుత్వాలు మరచిపోయి రావాల్సిన ప్రయోజనాల కొరకు లీగల్ నోటీసులు పంపుతారు. మధ్యవర్తి పంచనామాలు నిర్వహిస్తారు. మీకు నచ్చిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని అదే బాటలో పయనించాలని నిర్ణయించుకుంటారు. ప్రమాదాలకు అవకాశం ఉండే అంశాలపై జాగ్రత్త వహించండి. మీ శక్తికి మించిన పనిని చేస్తారు. మరొకరి సలహా తీసుకోవడంగానీ, కలుపుకోవడంగానీ చేయరు. దురలవాట్లకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుంది. మీ వ్యాపార వ్యవహారాలను, వ్యక్తిగత విషయాలను, ఉత్తరోత్తర మీ కార్యక్రమాలను నడిపే (పత్యామ్నాయ) వ్యక్తులను చూసుకుంటారు. స్పష్టమైన విధానాన్ని ఎంచుకుంటారు. ఆదాయపన్ను విషయంలో ముందు జాగ్రత్త వహించండి. కొన్ని సందర్భాలలో దుఃఖం సన్నిహితం అవుతుంది. కన్నీళ్లు ఇంకిపోతాయి. సీక్రెట్ లాకర్స్ మరియు వ్యక్తిగత ఆంతరంగిక మందిరంలో సౌకర్యాలు పదిలంగా ఏర్పరచుకుంటారు. దైవ సంబంధితమైన పూజాసామగ్రి, పుస్తకాలు మొదలైన వాటిని ప్రత్యేకంగా భద్రపరుస్తారు. భాగస్వాములను, మిత్రవర్గాన్ని, అధికార రాజకీయ వర్గాల వారిని మీ అభిప్రాయాలతో ఏకీభవించే విధంగా ఒప్పించగలుగుతారు. కీర్తిశేషులైన వారి సంస్మరణార్థం వారి ఆత్మశాంతికై దానధర్మాలు చేస్తారు. మంచి పనులు చేస్తారు. సాధ్యమైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించాలని ప్రయత్నిస్తారు. ఆచరణలో అది సాధ్యం కాదు. కొద్దిరోజుల పాటు బ్రహ్మచర్యాన్ని పాటిస్తారు. సరదాగా ప్రారంభించిన చెట్లు, పండ్లతోటల పెంపకం వీటిని వ్యాపారంగా చేసి మంచి లాభాలు గడిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలు చోటు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇది మీరు ఊహించని పరిణామం. ఉద్యోగపరంగా కీలక బాధ్యతలు అప్పగించబడతాయి. మీ పని తీరు పరీక్షించడానికి ఉన్న అధికారులు ఈ పని చేస్తారు. బాధ్యతలు సమక్రమంగా నిర్వహించి మంచి గుర్తింపు పొందుతారు. అవివాహితులైన వారు అనేక సంబంధాలు చూసి విసిగిపోతారు. ఒదిగి ఉంటే సంబంధాలు కుదురుతాయి. జ్యోతిష్యాన్ని, తత్ సంబంధమైన శాస్త్రములను నమ్ముతారు. వాటి ద్వారా ప్రయోజనం పొందగలుగుతారు. స్వయం కృతాపరాధాలు సరిదిద్దుకోవడానికి, సోమరితనాన్ని రూపుమాపుకొనడానికి మంచి అవకాశం వస్తుంది. సద్వినియోగం చేసుకోండి. మంచి వస్త్రములను ధరించండి. వీలైనంత దర్పంగా కనిపించండి. ప్రజా సంబంధాలు పెంచకోండి. అందరిలో లోపాలు వెతికి అందరినీ దూరం చేసుకుంటే మిగిలేది ఒంటరితనమే! లాభాలను, ప్రయోజనాలను ఆశించి మధ్యవర్తిత్వం చేస్తారు. తిరిగి అమ్మే ఉద్దేశంతో కొన్ని స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అన్యభాషలలో ప్రావీణ్యం కొరకు అధికంగా శ్రమిస్తారు. మీకు రావలసిన సొమ్మును సౌమ్యంగా అడిగి రాబట్టుకుంటారు. స్తంభించిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తారు. శత్రువర్గం మీద న్యాయాస్థానాల ద్వారా రాజీలేని పోరాటం చేస్తారు. వ్యాపారాభివృద్ధి కోసం సభలు, సమావేశాలు నిర్వహిస్తారు. ప్రకటనలకు అధికంగా ఖర్చుపెడతారు. ట్రావెల్స్ బిజినెస్‌లో లాభనష్టాలను బేరీజు వేసుకొని ఓ నిర్ణయానికి వచ్చి ట్రావెల్స్ వ్యాపారాన్ని కొనసాగిస్తారు. ఇందులో లాభం కాని, నష్టం కానీ ఉండవు. పెద్దవాళ్ళకు సంబంధించిన విషయాలు శ్రద్ధగా పరిశీలిస్తారు. సెంటిమెంట్, సంప్రదాయాలను పాటిస్తారు. రిజిస్ట్రేషన్ కాని ఆస్తులు మీ పేరు మీద రిజిస్టర్ అవుతాయి. ఇందుకుగాను చాలా శ్రమిస్తారు. మీ ఆలోచనా విధానాలను కాగితం మీద ఉంచుతారు. గతంలో మీకు వచ్చిన లేఖలను పాత డాక్యుమెంట్స్‌ను పునఃపరిశీలిస్తారు. చౌకగా వచ్చే అన్నిరకాల అవకాశాలను ఉపయోగించుకుంటారు. చాలా విషయాలకు సంబంధించిన అంచనాలను మీ మనస్సులోనే బేరీజు వేయుట మీ ప్రత్యేకత. ఇందువల్ల వెనువెంటనే ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంటుంది. రావల్సిన ఋణాల వసూలుకై పలుకుబడి ఉపయోగిస్తారు. మీరు గతంలో ప్రయత్నించి విఫలం చెందిన సాంకేతిక ఉద్యోగం కొరకు తిరిగి ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. గతంలో మీ ప్రతిపాదనలను తిరస్కరించిన అధికారులను మీ అభ్యర్థనను పునః పరిశీలించమని కోరతారు. ఇందువల్ల కొంత ఉపయోగం ఉంటుంది. అడ్వకేట్స్ అప్పగించిన

పనులు, చార్టెడ్ అకౌంటెంట్లకు అప్పగించిన పనులు నిర్లక్ష్యానికి గురికాకుండా వాటి పనితీరుని, పురోగతిని పరిశీలిస్తారు. కొంతమంది వ్యక్తులు ఐ.పి. దాఖలు చేయడం మీకు నష్టం కలుగజేస్తుంది. గతంలో మీ ద్వారా లబ్ధి పొందిన వాళ్ళు కృతజ్ఞత మరువక మీరు అడిగిన సహాయం చేసిపెడతారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. డాక్టర్ వృత్తిలో ఉన్నవారికి, న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి కీర్తి ధనం సూచిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒకచోట లాభాలు రాకపోయినా మరొకచోట లాభాలు వస్తాయి. కుటుంబపరమైన చికాకులను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. తగ్గి ఉండటానికి నిశ్చయించుకుంటారు. ఓ ముఖ్యమైన విషయంలో సంతానానికి హితబోధ చేయవల్సి ఉంటుంది. హోటల్ వ్యాపారం విస్తరణ చేస్తారు. ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. బంగారం, వెండి వంటి లోహాల వ్యాపారం చేసే వారికి సాధారణ ఫలితాలు. నరదృష్టి ఎక్కువగా ఉంటుంది. నాగసింధూరం ధరించండి. సహోదర, సహోదరీ వర్గం మధ్య ఏర్పడ్డ విభేదాలు సమసిపోతాయి. తల్లిమీద మమకారంతో భార్యను చిన్న చూపు చూస్తారు. కుటుంబ కలహాలకు పరోక్షంగా మీ చర్యలే కారణం అవుతాయి. నోటిని, కోపాన్ని అదుపులో పెట్టుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఓ చోట చెప్పిన మాట, అభిప్రాయం మరోచోట ప్రస్తావించవద్దు. ఇందువల్ల అసూయా ద్వేషాలు పెరుగుతాయి. తగాదాలు రాజుకుంటాయి. కళా సంబంధమైన అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. సివిల్, లిటిగేషన్స్‌లో నూతన వ్యూహాలను రూపొందిస్తారు. స్త్రీలకు సంబంధించిన వివాదాలు పరిష్కరించే విషయంలో దూరంగా ఉంటారు. అకౌంట్స్‌లో జరిగిన అవకతవకలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. సన్నిహితులు, సేవకాబృందం యొక్క బాగోగులు చూసుకుంటారు. జరిగిపోయిన (గతించిన) ఓ జీవి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలే గోచరిస్తున్నాయి. కొన్ని ముఖ్యమైన పనులు సాధించి ప్రఖ్యాతి సాధిస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఈ సంవత్సరము ఈ రాశివారు శక్తికంకణం ధరించుట మంచిది.

**తులరాశి స్త్రీలకు ప్రత్యేకం -** తులరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. వివాహాది శుభకార్యాలు ప్రారంభంలో విసుగు కలిగించిన మధ్యవర్తుల ప్రమేయంతో నిశ్చయం అవుతాయి. వివాహసంబంధమైన విషయాలలో మొండిపట్టుదల కాకుండా కొన్ని అయినా సర్దుకుపోయే ధోరణి అవలంబించాలి. సంవత్సరప్రారంభంలో ఆర్థికపరమైన విషయాలు మధ్యస్థంగా ఉన్నాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సంతానపురోగతి బాగున్నా మరింత పురోగతి అవసరం అవుతుంది. సంతాన విద్యావిషయాల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తారు. అధికంగా ఖర్చు చేస్తారు. భార్యాభర్తల మధ్య ముఖ్యమైన విషయాలలో భేదాభిప్రాయాలు తలెత్తుతాయి. మీతో సన్నిహితంగా ఉంటూనే మీకు మంచి జరగకూడదని కోరుకునే వాళ్ళు ఎక్కువగా ఉంటారు. సాంకేతిక విద్యతో అత్యున్నత స్థానాలు అధిరోహిస్తారు. ఆరోగ్యానికి, చర్మసౌందర్యానికి, యోగాభ్యాసాలకు, ఆధ్యాత్మిక చింతనకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. సమాజ సేవ చేసే అవకాశం కోసం ఎదురు చూస్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాసేవ చేసే అవకాశం దక్కుతుంది. దాచుకున్న ధనం, వ్యక్తిగత వివాదాలు ఇతరులకు తెలియడం వల్ల చిక్కులు ఏర్పడతాయి.ఆంతరంగిక రాజకీయాలు ఇబ్బందికి గురిచేస్తాయి. మీ మనోధైర్యం, నిబ్బరం చాలామందికి ఆశ్చర్యం కలుగజేస్తుంది. సౌకర్యవంతమైన ఉద్యోగం, వ్యాపారంలో పురోగతి, సాహిత్య కళారంగంలో వైద్యరంగంలో ప్రఖ్యాతి సంభవం. బ్యూటీపార్లర్స్ నడిపే వారికి కాలం అనుకూలంగా ఉంది. చీటీల వల్ల, ఫైనాన్స్ బిజినెస్‌ల వల్ల నష్టపోతారు. ప్రతిష్ఠాత్మకమైన విద్యను అభ్యసిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో సంతానం వల్ల, వాళ్ళ ఉన్నతి వల్ల ధైర్యం, సంతృప్తి కలుగుతాయి. మానసిక ఉత్సాహం పెరుగుతుంది. దూరప్రాంత విషయాలు విద్య సంబంధమైన విషయాలు కష్టం మీద అనుకూలిస్తాయి. అందరికి మంచి చేసి చిన్న కారణం వల్ల విరోధం అవుతారు. కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మిక విషయాల పట్ల కూడా నైరాశ్యం, నిరాశ, కోపం కలుగుతాయి. వీటిని అదుపులో ఉంచండి. తప్పక దైవానుగ్రహం లభిస్తుంది. మీ బంధువులలో ఎవరూ సాధించలేని విజయాలు మీ సొంతం అవుతాయి. పెద్దల మాట మన్నించడం వల్ల మరింత కీర్తి, మేలు సంప్రాప్తిస్తాయి. ప్రేమ వివాహాలు పురిటిలోనే సంధికొడతాయి. అవివాహితులకు వివాహకాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. ఆత్మీయులు ఇతరుల వైపు ఆకర్షితులవుతున్నారని బాధ కలుగుతుంది. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. మీకు ఇబ్బంది కలిగించే వారి కార్యకలాపాలు ఎక్కువ కాలం కొనసాగవు. చాలా విషయాలలో మీ ఆధిపత్యం కొనసాగుతుంది. మీరు నమ్మి విశ్వాసం ఉంచిన వాళ్ళు మాత్రం మీ మాట వినరు. మీ పట్టుదల వల్ల అయిన వాళ్ళతో బంధుత్వం ఏర్పడుతుంది. విదేశీయాన విషయాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. విదేశాలలో ఉద్యోగం లేక కొంతకాలం ఇబ్బందిపడతారు. కష్టార్జితాన్ని అయిన వాళ్ళను నమ్మి పెట్టుబడిగా పెడతారు. వాస్తవాలు భగవంతునికి తెలియాలి. మీరు పెట్టిన పెట్టుబడి వల్ల నష్టం వచ్చిందని వాళ్ళు తెలియజేస్తారు. డబ్బుతో ప్రయోగాలు చేయకూడదని మిన్నకుంటారు. సంతానం సంపాదించి ఇచ్చిన డబ్బు కూడా కొంత నష్టపోతారు. వాహన సౌకర్యం ఏర్పడుతుంది. ఇంటి రిపేరులు చేయించి సౌకర్యవంతంగా మారుస్తారు. ఆదాయం బాగున్నా ఖర్చులు అధికం కావడం చికాకు తెప్పిస్తుంది. బంధువులలో డాంబికంగా కన్పించడానికి ప్రయత్నిస్తారు. మీ లోటుపాటులను మీ ఆంతరంగిక విషయాలను బంధువులతో పంచుకోరు. చిన్నదానికి, పెద్దదానికి అబద్ధాలు ఆడటం అనివార్యం అవుతుంది. ప్రతిరోజూ సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని పూజించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

# 2013-2014 లో వృశ్చికరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 2 | అవ - 6 |

**విశాఖ 4వ పాదము, అనూరాధ, 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ఠ 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి -** ఈ రాశివారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థిక, విద్యా సంబంధమైన విషయాలు, వ్యాపార సంబంధమైన విషయాలు మధ్యస్తంగా ఉన్నాయి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరము. ప్రతిపనిలోను ఆటంకాలు కలిగి చికాకు కల్గించినా చివరకు పనులు పూర్తి అవుతాయి. వివాదాస్పద వ్యవహారాలకు దూరంగా ఉండాలని భావించినా అది కుదరనిపని అవుతుంది. స్థిరాస్తులకు సంబంధించి వ్యవహారాలు, భూములకు సంబంధించిన విషయాలు, కోర్టు వ్యవహారాలు చికాకు కల్గిస్తాయి. స్త్రీలతో విభేదాలు ప్రధాన ప్రస్తావనాంశము అవుతాయి. శత్రువర్గం చెప్పుకోదగిన స్థాయిలో చికాకు పెడుతుంది. రాజకీయపరమైన పదవి లభిస్తుంది. సంతాన పురోగతి కోసం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. కొంతకాలం ఏకాంత జీవితం గడపాల్సి వస్తుంది. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్త వహించాలి. ఇ.యన్.టి. ప్రాబ్లమ్స్, పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. రావలసిన సొమ్ము చిక్కుపడుతుంది. మీరు నమ్మిన వాళ్ళు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించలేరు. ఉద్యోగం లభిస్తుంది. వివాహం జరుగుతుంది. వ్యయంలో సంచరించు శని, రాహువుల సంచారం, షష్ఠమంలో సంచరించు కేతుగ్రహ సంచారం, సప్తమ, అష్టమాలలో సంచరించు గురుగ్రహప్రభావం, గురు, శుక్రమౌఢ్యములు, రవిచంద్రగ్రహణములు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. కొంతమంది సన్నిహితులతో కలసి వ్యాపార వ్యవహారాలు ప్రారంభిస్తారు. మొదట్లో లాభాలు బాగుంటాయి. లాభాలలో మీకు వాటా ఇవ్వాల్సి వస్తుందని స్నేహితులు నమ్మకద్రోహం చేస్తారు. విలువైన స్థిరాస్తి విషయమై కోర్టులో నిరాశ ఎదురవుతుంది. లిటిగేషన్స్‌లో ఉన్న భూమి తెలియక కొని అవస్థపడతారు. మీ బాటలోనే నడిచి కొంతమంది నష్టపోతారు. దైవ కార్యక్రమాలను, ఆధ్యాత్మిక కార్యక్రమాలను విధి విధానంగా నిర్వర్తిస్తారు. సంతాన సంబంధమైన విషయాలు పురోగతిలో ఉన్నప్పటికీ మధ్యమధ్యలో వాళ్ళకి హితబోధ చేయాల్సి వస్తుంది. కష్టాలలో ఉన్న ఆత్మీయులను ఆదుకుంటారు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. ఆర్థిక సహాయాలు, ధనం ఇచ్చి పుచ్చుకోవటాలు జరుగుతాయి. జీవితంలో సహాయం చేసిన వారి పట్ల కృతజ్ఞత కలిగి ఉంటారు. ఆదాయానికి, ఖర్చుకి సమతుల్యత కుదరదు. ఖర్చు అధికం అవుతుంది. వారసత్వపు విషయాలు, పూర్వీకుల ప్రతిష్ఠ, పూర్వీకుల ఆస్తికి సంబంధించిన అంశాలు అనేక మలుపులు తిరుగుతాయి. ప్రతిసారీ నిజాయితీ, సామర్థ్యాన్ని నిరూపించుకోవల్సిన అవసరం లేదని భీష్మించుకుంటారు. దాంతో ఇతరుల సతాయింపు ఆగిపోతుంది. స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. ఎంతమంది అండగా ఉన్నా మీ కష్టం మీకు తప్పదు. కోర్టు వ్యవహారాలు అనుకూలమైన మలుపులు తిరుగుతాయి. మీకు సంబంధించి ఇబ్బందులు లేని వాతావరణం సృష్టించుకునే వాతావరణం ఇతరులు స్వార్థ ప్రయోజనాలుగా ప్రచారం చేస్తారు. అపనిందలు వేస్తారు. వీటిని లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోతారు. మీ మనస్తత్వం, పనితీరు చాలా మందికి ఆశ్చర్యం, భయం కలిగిస్తుంది. మనస్సు సున్నితంగా ఉంటే సమస్యల బరువు మోయలేమని గ్రహిస్తారు. కుటుంబరాజకీయాలు ఒకరు అంటే ఒకరికి గిట్టని స్థితి మీకు చికాకు కలిగిస్తాయి. సొంతవాళ్ళతో సంబంధాలు తుంచుకోలేని స్థితి, అలాగని వాళ్ళను సమర్థించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆధ్యాత్మిక వాతావరణం, గురువుల బోధనలు, జ్యోతిష్యశాస్త్రం వంటివి మానసిక ధైర్యం కలుగజేస్తాయి. అనూహ్యంగా స్థిరాస్తుల ధరలు పెరుగుతాయి. మీ ఆస్తుల సంపూర్ణ వివరాలు మీ సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్తపడతారు. రహస్య ప్రయాణాలు, రహస్య చర్చలు ఫలిస్తాయి. లాభిస్తాయి. ప్రేమ వివాహాలు, స్త్రీలతో వివాదాస్పద అంశాల సర్దుబాటు మీకు అనుకూలంగా ఉండదు. పొరపాటు నిర్ణయాలు తీసుకుని నష్టపోయాం అన్న మీ వాళ్ళను రక్షించలేరు. జలసంబంధిత, నూనె సంబంధిత, గ్రానైట్స్‌కు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. లీజుల పొడగింపు వంటి విషయాలు ప్రభుత్వపరంగా స్థాయిని ధ్రువీకరించే అంశాలు మీకు అనుకూలంగా ఉంటాయి. మీ నిర్లక్ష్యం వలన చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించవలసి వస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారులతో వాగ్వివాదాలు, ట్రిబ్యునల్స్‌ను ఆశ్రయించే పరిస్థితి గోచరిస్తుంది. మీరు చేస్తున్న సేవింగ్స్ భద్రత గురించి ఆలోచంచండి. ప్రతిష్ఠాత్మకమైన సభలకు ఆహ్వానాలు అందుతాయి. విద్యాసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. మీరు కోరుకున్న సీటు లభిస్తుంది. మీ ఉపన్యాసాలు, మీ అనుభవం అందరిలో ప్రశంసించబతాయి. కొంతమంది అధికారులు మీకు అనుకూలంగా నోటి మాటగా ఉత్తర్వులు జారీచేస్తారు. వాటిని అమలు చేయవల్సిన వారు నిర్లక్ష్యం చేస్తారు. మీ ద్వారా ప్రయోజనం పొంది వాగ్దానాలు చేసిన వ్యక్తులు వాగ్దానాలను మరిచిపోయి మీకు శాశ్వత శత్రువులు అవుతారు. దెబ్బతీయడానికి



www.mulugu.com


సమయం కొరకు వేచి ఉన్నారని ఎదుటివాళ్ళు గ్రహిస్తారు. వ్యాపారపరంగా నమ్మకంతో మీరు ఇచ్చిన అప్పు సంకటంగా మారుతుంది. తెలుసుకోవల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఆశ్చర్యపోతారు. వంచన, నమ్మకద్రోహం అంటే ఏమిటో తెలిసివస్తుంది. ఉద్యోగపరంగా మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. కఠినంగా వ్యవహరిస్తారు. ఈ నేపథ్యంలో మీ పనితీరు నచ్చక పై అధికారులు మిమ్మల్ని బదిలీ చేస్తారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల బదిలీ ఆగిపోతుంది. మంచి పనులు చేయడానికి కూడా ఆటంకపరిచే శత్రువర్గం ఉండటం మీ మనోవేదనకు కారణం అవుతుంది. నిస్వార్థంగా వ్యవహరించడం కూడా నేరంగా మారుతుంది. కాలం కలసిరానప్పుడు పరిస్థితులు ఇలాగే మారుతాయని సరిపెట్టుకుంటారు. మధ్యమధ్యలో వైరల్ జ్వరాలు, గొంతు చెవి ముక్కుకు సంబంధించిన అనారోగ్యాలు సంభవం. విదేశాలలో మీ వాళ్ళు కొన్ని కారణాల వల్ల తిరిగి వస్తారు. కొంతమంది వ్యక్తుల ప్రవర్తన మీకు నచ్చని కారణంగా వ్యాపార వ్యవహారాలలో వాళ్ళని దూరంగా ఉంచుతారు. దీనివల్ల ఆర్థికంగా నష్టం ఏర్పడుతుంది. అయినా మీరు లెక్కపెట్టరు. ఆర్థిక ప్రయోజనాలను, వ్యక్తుల ప్రవర్తనను వేరువేరుగా చూస్తారు. ఇది మీ సిద్ధాంతంగా ఋజువు అవుతుంది. సమాజంలో ప్రతి విషయం ధనంతోనే ముడిపడి ఉందని కాస్త ఆలస్యంగా గ్రహిస్తారు. వ్యక్తిగతంగా మీకు ఇష్టంలేకపోయినా అయిన వాళ్ళకు లాభాలు ఇచ్చి మీ పేరు తెలియకుండా మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మీరు ఊహించిన ఆస్తుల విలువ పెరగదు. ఊహించని చోట ఆస్తుల విలువ పెరుగుతుంది. అమ్మకాలకు సంబంధించి ఒప్పందాలు ఖరారు కానందుకు సంతోషిస్తారు. అనుభవం నేర్పిన పాఠాలే మీకు గురువులు. నిరాదరణ, అవమానం మీ ఉన్నతికి సోపానాలు అవుతాయి. ప్రతీకారం, ద్వేషం, బహిరంగపరచక, సర్దుకుపోవడమే వివేకం అని గ్రహిస్తారు. అనంతకాలచక్రంలో ఏర్పడిన సంఘటనలకు చలించక దృఢంగా నిలబడతారు. కుటుంబ స్థితిని వృద్ధిచేస్తారు. సరైన సలహాదారులు నమ్మకస్తులైన సేవకాజనం లోపించడం తీరని సమస్యలలో ఒకటిగా మారుతుంది. ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తారు. మనం ఊహించే అంశాలు వేరు - దైవసంకల్పం వేరు. భీష్ముని పరాక్రమం గురించి కౌరవులు యుద్ధానికి ముందు చాలా గొప్పగా అనుకున్నారు. భీష్ముని పరాక్రమమే హిమాలయపర్వతం. ఆ పర్వతం మీద సురక్షితంగా ఉంటామని కౌరవులు భావించారు. అంతటి భీష్మ పరాక్రమమే హిమాలయ పర్వతం చిరు చేపల చెరువులో మునిగినట్లు ఆశ్చర్యకరమైన దైవఘటనగా మిగిలింది. మీరు అనూహ్య స్థాయిలో గొప్పగా భావించిన వ్యక్తులు మీకు సహాయం చేయకపోగా భీష్ముని వలె నిరాశ కలిగించడం మీ మనస్తాపానికి కారణం అవుతుంది. ప్రజాసంబంధాలు మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని గ్రహిస్తారు. ఆదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాలలో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. మీరు ఒకచోట బలహీనపడినా మరొకచోట బలపడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశపడవద్దు. మీ శక్తి, పేరు ప్రఖ్యాతలు, నైతిక ధర్మం చాలా విషయాలలో అండగా నిలుస్తాయి. ప్రభుత్వపరంగా రావలసిన పెండింగ్ బిల్స్ వస్తాయి. లాభాలు రానిచోట పేరు వస్తుంది. అది ధనం కన్నా ఎక్కువగా మీకు ఉపకరిస్తుంది. శుక్రమౌఢ్యమి కాలంలో జాగ్రత్త వహించండి. వస్తు భద్రత, ప్రయాణాలలో జాగ్రత్త అవసరము. వీసా, గ్రీన్‌కార్డు, పాస్‌పోర్టు,ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు మొదలైనవి సఫలీకృతం అవుతాయి. ప్రజాజీవితంలో విశేషంగా ప్రభావం చూపించే అంశాలను నియంత్రించలేరు. ఆకస్మికంగా కీర్తి లభిస్తుంది. ఆర్థిక స్థితి ద్వితీయార్ధంలో మెరుగుపడుతుంది. ఇంట్లో మరొకరి సంపాదన మొదలవుతుంది. శుభకార్యాలు ముడిపడతాయి. శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గించుకుంటారు. ప్రేమ వివాహాల పట్ల మీ అభిప్రాయాలను స్పష్టం చేయాల్సి వస్తుంది. తీర్పులు చెప్పి బలమైన వర్గానికి దూరం అవుతారు. పరభాషా ప్రావీణ్యం, సాంకేతికవిద్య, కళానైపుణ్యం, క్రీడానైపుణ్యం మొదలైనవి గుర్తింపునకు నోచుకొని ఉన్నతస్థితికి బాటలు వేస్తాయి. మీ మాటకు, సంతకానికి విలువ పెరుగుతుంది. స్థిరాస్తులు అమ్మకుండా కాపాడుకోగలుగుతారు. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో లోపాలు గ్రహించి జాగ్రత్త పడతారు. సీజనల్ వ్యాపారాలు, ఎగుమతి దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. దొంగస్వామీజీల వలన నష్టపోతారు. అనవసరమైన గొడవలలో మీ ప్రమేయం లేకుండానే మీ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. సందర్భాన్ని బట్టి అవసరం అయితేనే మాట్లాడండి. లేకపోతే ఓ ప్రకటన చేయండి. మీ పిల్లల పై వచ్చిన దుష్ప్రచారం నిజంకాదని నిరూపిస్తారు. సరిహద్దు వివాదాలు చోటు చేసుకుంటాయి. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మేలు జరుగుతుంది. మీకు మేలు జరిగే పత్రాలు అధికారుల పరిశీలనకు ఆలస్యంగా చేరుతాయి. ఏలినాటి శని ప్రభావం తగ్గించుకోవడానికి 4 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించండి. నల్ల నువ్వులు దానం ఇవ్వండి. కాలభైరవ రూపు మెడలో ధరించండి. మీ వ్యక్తిగత వృత్తి–ఉద్యోగాల పరంగా రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది. ఇది మీ నిర్లక్ష్యం వల్లే జరుగుతుంది. అదృష్టవశాత్తూ మీ వైరి వర్గాన్ని కొమ్ముకాస్తున్న వాళ్ళు బలహీనులు కావడం మీకు అయాచితవరంగా మారుతుంది. ఖర్చులు వృథా కావు. పెట్టుబడిగా భావించండి. జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలలో ప్రభావితం చేస్తుంది. ఇది కీలకమైన అంశంగా భావించండి. ఏకపక్ష నిర్ణయాలు, ఏకపక్ష వాదనల ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. అన్ని వైపుల నుండి వాస్తవాలు గ్రహించండి. ఏంచేయాలో మార్గం మీకే బోధపడుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి - ఉద్యోగాలలో బదిలీ సమస్యగా మారవచ్చు. ఆత్మీయవర్గానికి కొంతకాలం దూరంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సొంతవాళ్ళతో మాట్లాడటానికి తీరికలేని పని ఒత్తిడి చికాకు కలిగిస్తుంది. నూతన

ఋణాలు అభివృద్ధికి ఉపయోగపడతాయి. మీకు సంబంధం లేకపోయినా భాగస్వాముల తెలివి తక్కువతనం, అసూయాద్వేషాలు, భేదాభిప్రాయాలు ఇతరులకు లాభం చేకూరుస్తాయి. నష్టం జరగకముందే ఏది మంచిదో ఏది చెడ్డదో నిర్ణయించుకోవాలి. నాకు అన్నీ తెలుసన్న సిద్ధాంతాన్ని ప్రక్కన పెట్టండి. విదేశీ సహాయంతో మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవా సంస్థలు అభివృద్ధి పథంలో ఉంటాయి. మీ చొరవ వల్ల, సహకారం వల్ల, ఓ పునర్వివాహం జరుగుతుంది. ప్రేమ వివాహాలు వివాదాస్పదం అవుతాయి. మీరు ఆశలు పెట్టుకొని ప్రోత్సహించిన వాళ్ళు మంచిస్థితిలో స్థిరపడతారు. విదేశీయానం కలిసి వస్తుంది. విద్యాసంబంధిత విషయాలలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సి వస్తుంది. అంతగా ప్రాధాన్యత లేని డాక్యుమెంట్స్‌కు మీ చొరవ వల్ల ప్రాధాన్యత ఏర్పడుతుంది. భాగస్వామ్య వ్యాపారంలో శ్రమించని వాళ్ళకు కూడా భాగం ఇవ్వాల్సి వస్తుంది. శ్రమకు తగిన ఫలితం ఉండదు. రహస్య పెట్టుబడి పెట్టినా వ్యవహారాలు న్యాయపరమైన చిక్కులలో పడతాయి. మీ మనోధైర్యం, తెలివి తేటలు సొంత విషయాలు చక్కదిద్దుకోవడానికి కాక మీ వర్గం కొరకు, సమాజం కొరకు ఉపయోగపడటం వల్ల మేలు జరుగుతుంది. స్త్రీల భాగస్వామ్యం, సహాయ సహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తాయి. మీరు సాధించిన పురోగతి మీ ప్రవర్తన కారణంగా పెద్దవాళ్ళకు నచ్చదు. ఎన్నో విషయాల ప్రభావం మీ మీద ఉండటం వలన పెద్దలను సంతృప్తి పరచలేరు. పొలాలు, వ్యవసాయ సంబంధిత విషయాలు సంతృప్తికరంగా ఉండవు. సంవత్సర ద్వితీయార్ధంలో కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. మొత్తం మీద ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఈ సంవత్సరాన్ని విజయవంతంగా ముగించగలుగుతారు. దైవానుగ్రహం వల్ల, శత్రువర్గం బలహీనత వల్ల కొన్ని విజయాలు సాధిస్తారు. నామినేటెడ్ పోస్టు లభిస్తుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఈ రాశి వారు ఈ సంవత్సరము మహాపాశుపత కంకణం ధరించుట మంచిది.

**వృశ్చికరాశి స్త్రీలకు ప్రత్యేకం -** వృశ్చికరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధిత విషయాలు అనుకూలంగా ఉన్నాయి. సమాజంలో ఓ స్థితి సాధించడానికి పరువు-ప్రతిష్ఠలు నిలబెట్టుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసిస్తారు. అందుకు తగిన అవకాశాలు కలసివస్తాయి. ఆత్మీయుడని భావించిన ఓ వ్యక్తిని నమ్మి మోసపోతారు. కనుక ఇతరులను నమ్మే విషయంలో జాగ్రత్త అవసరము. స్వీయ సంపాదనతో ఆర్థిక పురోగతి సాధిస్తారు. విదేశాలలో ఉద్యోగావకాశాలు వస్తాయి. ఉద్యోగం చేస్తారు. అయితే మానసిక సంతృప్తి ఉండదు. సంతాన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. సంతానానికి మీరు చేసే హితబోధలకు విరుద్ధంగా ఇతరులు సంతానానికి లేనిపోనివి నూరిపోయటం మీ అసమ్మతికి కారణం అవుతుంది. ముఖ్యమైన విషయాలలో భార్యాభర్తల మధ్య విభేదాలు వస్తాయి. ప్రేమ వివాహాల పట్ల మీకున్న భ్రాంతి తొలగిపోతుంది. విదేశాలలో వున్న వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. ప్రత్యక్షంగా (లేక) పరోక్షంగా కుటుంబానికి సహాయపడతారు.

మీ సంపాదనలో కొంతభాగం దుబారాగా ఖర్చు అవుతుంది. చిన్న విషయాలను అయిన వాళ్ళు అపార్థం చేసుకోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. బ్యూటీపార్లర్స్ నడిపే వారికి అనుకూల కాలం. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. ఒకప్పుడు మిమ్మల్ని కించపరచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. కక్ష్యసాధింపు చర్యలు చేపట్టక అందరితో మంచి అనిపించుకుంటారు. వాస్తవాలను నమ్మించడానికి అధికంగా శ్రమించవలసి వస్తుంది. కార్యాలయంలో క్రమశిక్షణ లోపించడం మీకు ఇబ్బందిగా మారుతుంది. ఉద్యోగాలు మారతారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగము సంపాదిస్తారు. పురుషాధిక్యత ఇబ్బందికరంగా మారుతుంది. కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి గోచరిస్తోంది. సంతానం వలన బంధువులలో ప్రతిష్ఠ పెరుగుతుంది. ప్రజాస్వామ్య బద్ధంగా లభించిన పదవి సంతోషం కలిగించదు. సంతానం విద్యావిషయమై ఖర్చు అధికంగా సూచిస్తుంది. వాళ్ళను క్రమశిక్షణలో పెట్టడానికి అధికశ్రమ చేయవలసి వస్తుంది. యోగా మెడిటేషన్ ప్రకృతి వైద్యాల వల్ల అనుకున్న ప్రయోజనాలు సిద్ధించవు. దొంగస్వామీజీలను నమ్మి మోసపోతారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. నూతన గృహయోగం ఏర్పడుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. కొత్త ఋణాలు చేస్తారు. ఉద్యోగంలో బాధ్యత నిర్వహించే క్రమంలో కొంతమందితో విభేదాలు వస్తాయి. ఉద్యోగం మారాలని నిర్ణయించుకుంటారు. అభిప్రాయాలకు విలువ లేని చోట ఉండటం అనవసరమని భావిస్తారు. భార్యాభర్తల మధ్య విభేదాలు పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తే మంచిది. న్యాయస్థానముల వరకు వెళ్ళవద్దు (కొంతమంది విషయంలో) మెడిసిన్‌లో సీటు లభిస్తుంది. డాక్టర్‌లకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, మ్యారేజ్ బ్యూరోలు నడిపే వారికి అనుకూల కాలం. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి అనుకూల కాలం గైనకాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. చీటీలవల్ల, ఫైనాన్స్ వ్యాపారం వల్ల నష్టపోతారు. స్త్రీలవల్ల కొన్ని సందర్భాలలో నిందలు, ఆరోపణలు రావచ్చు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసంతో, మనోధైర్యంతో చాలా విషయాలు పరిష్కరించుకో గలుగుతారు. దైవానుగ్రహం వల్ల కొన్ని కార్యక్రమాలు వాటికి అవే పూర్తి అవుతాయి. ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవి పూజచేయండి. అష్టమూలికా గుగ్గిలంతో ఇంట్లో ధూపం వేయండి. అన్ని విధాలా బాగుంటుంది.

**రావిచెట్టుకు ఏడుసార్లు ప్రదక్షిణ చేయడం మంచిది.**



# 2013-2014 లో ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 5 | అవ - 6 |
|---|---|---|---|

**మూల 1, 2, 3, 4 పా॥లు, పూర్వాషాఢ 1, 2, 3, 4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదాల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, ధా, భా, ద, భే" అను అక్షరములను తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి** - ధనుస్సురాశి వారికి ఈ సంవత్సరము చాలా బాగుంది. అనుకూలమైన గ్రహప్రభావాల వల్ల జీవితాశయం సాధించగలుగుతారు. విద్యాసంబంధమైన విషయాలు బాగా లాభిస్తాయి. ఐఐటి, ఐఎఎస్, ఐపిఎస్. గ్రూప్ -1 సర్వీసులకు ఎంపికవుతారు. పోటీ పరీక్షల ద్వారా మంచి ఉద్యోగాన్ని సంపాదించగలుగుతారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. స్థిరాస్తిని కొనుగోలు చేయగలుగుతారు. ఆరోగ్యం కుదుటపడుతుంది. సమాజంలో మంచి కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. మీ అభివృద్ధికి సనాతన సంప్రదాయాలు కూడా కారణం అవుతాయి. గ్రీన్ కార్డు లభిస్తుంది. రాజకీయ పదవి లభిస్తుంది. ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకోగలుగుతారు. వివాహం జరుగుతుంది. చిక్కున బడిన ధనం చేతికి అందుతుంది. స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ముఖ్యమైన ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ కొంటారు. నిర్మాణాలు, కట్టడాలు లాభిస్తాయి. నీచమైన రాజకీయాలను ఒంటపట్టించుకున్న వారితో సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. అస్త్రసన్యాసం చేసే అవకాశం మీకు ఉండదు. మెరిట్ మార్కులు సాధిస్తారు. మీడియాపరంగా ప్రయోజనం పొందుతారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటాయి. పాత శత్రువర్గం బలం పుంజుకుంటుంది. ఆర్థిక పురోగతి బాగుంటుంది. కుటుంబపురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాలలో అఖండమైన విజయం సాధిస్తారు. అయిన వాళ్ళు బంధువుల యొక్క అసూయాద్వేషాలు మీకు ఆశ్చర్యం కలుగజేస్తాయి. మారుతున్న రాజకీయ సమీకరణలు మీకు అనుకూలంగా ఉంటాయి. వ్యవసాయ సంబంధమైన విషయాలు అంత సంతృప్తిని కలిగించవు. అభివృద్ధి, ప్రతిష్ఠే ధ్యేయంగా శ్రమిస్తారు. ఏకాదశంలో ఉన్న శని రాహువులు, పంచమంలో సంచరించు కేతువు, షష్ఠమ, సప్తమ స్థానాలలో సంచరించు గురుగ్రహప్రభావం, గురుశుక్రమౌఢ్యములు, రవి, చంద్రగ్రహణములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యాపారపరంగా అభివృద్ధి బాగుంటుంది. జీవిత భాగస్వామి పేరు మీద నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. లాభాలు బాగుంటాయి. స్నేహితులతో బంధుత్వం కలుపుకోవాలని మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యక్తిగత ఆంతరంగిక రహస్య విషయాలు బయటకు పొక్కకుండా జాగ్రత్త వహిస్తారు. ఇన్‌కమ్‌టాక్స్, కమర్షియల్ టాక్స్ అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. ఇతరుల ధనాన్ని, డాక్యుమెంట్స్‌ని మీ దగ్గర భద్రపరచడం వల్ల లేనిపోని చిక్కులు వస్తాయి. ఇలాంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు బాధిస్తాయి. సహోదర, సహోదరీ వర్గంతో స్వల్పమైన భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. భేషజానికి పోకుండా విభేదాలు సర్దుబాటు చేసుకుంటారు. ఆధ్యాత్మిక విషయాల పట్ల క్రమశిక్షణాయుతంగా ప్రవర్తిస్తారు. దొంగస్వామీజీల బోధనలు విని ఆర్థికంగా నష్టపోతారు. సంతాన విషయం పురోగతి ఉంటుంది. అయినప్పటికీ ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటారు. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎట్టకేలకు సంతానాన్ని ఓ దారిలో పెట్టగలుగుతారు. విద్యపరంగా వాళ్ళ పురోగతి బాగుంటుంది. విలువైన వస్తు వాహనాలను కొనుగోలు చేస్తారు. బ్యాంక్ లాకర్ల విషయంలో నిర్లక్ష్యం పనికిరాదు. అనేక ముఖ్య సమావేశాలకు మిమ్మల్ని అహ్వానిస్తారు. దీంతో సమాజంలో మీ ప్రతిష్ఠ మరింత పెరుగుతుంది. స్త్రీలతో ఏర్పడ్డ విభేదాల వల్ల నష్టపోతారు. సాహిత్య కళారంగాల్లో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. కుళ్ళు రాజకీయాలు భరించలేక కొన్ని సాంస్కృతిక సంస్థలకు దూరంగా ఉంటారు. ప్రభుత్వ సంబంధమైన వర్క్ ఆర్డర్‌లు వస్తాయి. మంచి లాభాలు గడిస్తారు. లీజులు, కాంట్రాక్టులు, రెన్యువల్స్ లాభిస్తాయి. వివాహ సంబంధమైన విషయాలలో మడతపేచీలు ఏర్పడతాయి. మీ తెలివితేటలతో అన్నింటిని సరిదిద్ది వివాహం జరిపిస్తారు. ప్రతి సమస్యలోను దైవానుగ్రహం వల్ల బయట పడగలుగుతారు. ఉద్యోగంలో ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదో విధంగా అధిగమిస్తారు. అందరూ బలహీనులని భావించవద్దు. సమయం కోసం వేచి ఉన్నారని గ్రహించండి. ఉద్యోగంలో స్థాన చలనం చివరి క్షణంలో ఆగిపోతుంది. పరపతి గలిగిన రాజకీయ నాయకులు, స్నేహితులు అండగాఉంటారు. బలహీనులైన అధికారులు పనికిరాని స్నేహవర్గం, బంధువర్గం దూరం అవుతారు. మీకు రావల్సిన ధనం కొద్దికాలం ఇతరుల చేతిలో ఉంటుంది. ఆర్థిక పురోగతికి నూతన వ్యాపారాలు చేయాలని నిర్ణయించుకుంటారు. ఈ విషయాన్ని చివరి క్షణం వరకు గోప్యంగా ఉంచుతారు. ఆకస్మికంగా విలువైన ఆస్తులను తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వివాదాలు లేని చోట ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టే వ్యక్తులు ప్రధాన సమస్య అవుతారు. మీకేమాత్రం సంబంధంలేని వివాదాలకు మీరే

mulugu.com

కారణం అని ప్రచారం జరుగుతుంది. సంవత్సర మధ్యకాలంలో స్థిరాస్తుల వ్యవహారాలు, వివాహాది శుభకార్యాల సంబంధిత అంశాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. కీలక సమయంలో బంధువర్గం సహాయ సహకారాలు నామమాత్రంగానే లభిస్తాయి. ప్రింటింగ్, ప్రచార సంబంధిత విషయాలు, లీజులు, సబ్‌లీజులకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. లాభాలు వస్తాయి. వ్యతిరేక ప్రచారాన్ని పట్టించుకోకపోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. ఇతర భాషలలో ఉన్న పరిజ్ఞానం వలన మీరు లాభం పొందుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. జీర్ణకోశం పనితీరు మెరుగుపడుతుంది. మీకు ఉపయోగపడే పత్రాలు, డాక్యుమెంట్స్ అనూహ్యంగా మీ చేతికి అందుతాయి. దూరప్రాంత ప్రయాణాలు, దూరప్రాంత విద్యాసంబంధమైన విషయాలు సులువుగా ఫలిస్తాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. మీ పేరును, మీ సంస్థ పేరును ఉపయోగించుకొని లాభపడే ఆవకాశవాదుల నిజస్వరూపం తెలుస్తుంది. ముఖ్యమైన విషయాలలో జీవిత భాగస్వామితో విభేదాలు రావచ్చు. సంతానాన్ని అతిగారాబం చేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులు మీకు ఆగ్రహం తెప్పిస్తాయి. పునరాలోచన చేసి కఠినంగా వ్యవహరిస్తారు. యంత్ర, వాహన, భూ సంబంధిత విషయాలు లాభిస్తాయి. కుటుంబంలో, బంధువులలో అంతర్గత రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. మార్పురాని వ్యక్తులలో మార్పు తేవడానికి ఇక ప్రయత్నం చేయకూడదని నిర్ణయించుకుంటారు. అంతర్గత రాజకీయాల కారణంగా ఒకరికి తెలియకుండా మరొకరికి సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పన్నులు చెల్లించిన దానికన్నా అధికంగా చెల్లించవలసి వస్తుంది. చోర భయం పొంచి ఉంది. అన్ని విషయాలలో భద్రతకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దీక్ష కార్యక్రమాల వల్ల మనోధైర్యం పెరుగుతుంది. మీ తల్లిదండ్రులు (లేక) కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సామాజిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గతించిన ఒక జీవి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో ఆర్థికంగా ఎదుగుతారు. కోర్టుపరంగా తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. సూర్యచంద్రగహణాల పట్ల జాగ్రత్త వహించండి. నరదృష్టి పొంచి ఉంది. నాగసింధూరం ధరించండి. మీ ప్రయాణాలకు సంబంధించిన విషయాలు, వివరాలు, మీ రోజువారి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచండి. లేని పక్షంలో నష్టపోయే ప్రమాదం ఉంది. ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలు, కాంట్రాక్టు వ్యవహారాలు పూర్తి చేస్తారు. మీ పని తీరును మెచ్చుకుంటూ ముఖ్యమైన సర్టిఫికెట్స్ ప్రశంసాపత్రాలు వస్తాయి. ఇతరుల సహాయ సహకారాలతోటి పునర్వివాహ ప్రయత్నాలు పూర్తి చేస్తారు. హోమియోపతి, ఆయుర్వేద వైద్యం మంచి ఫలితాలు ఇస్తాయి. యోగా, ప్రకృతి వైద్యాల వల్ల నష్టం ఏర్పడుతుంది. ఇంట్లో వాళ్ళ మొండి పట్టుదల వల్ల కొన్ని పనికిమాలిన కార్యక్రమాలు చేసి నష్టపోతారు. అతీంద్రియ శక్తులు, మానవాతీత శక్తులు పీడిస్తున్నాయి అన్న భావనలో కొద్దికాలం బ్రతుకుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. గతంలో మీకు అనుకూలంగా వచ్చిన కోర్టు ఉత్తర్వులు ఈసారి అమలులోకి వస్తాయి. సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా ప్రఖ్యాతి వస్తుంది. అవకాశ వాదిగా మీ మీద ముద్రపడదు. టివి, సినీరంగాల్లోని వారికి అనుకూల కాలం. స్టేజి ఆర్టిస్టులకు, లాయర్లకు, స్టేషనరీ వ్యాపారస్తులకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, కమీషన్ వ్యాపారస్తులకు అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. హోమియోపతి, ఆయుర్వేద డాక్టర్లు విశేషంగా రాణిస్తారు. ఆర్థికంగా ఇతరత్రా అభివృద్ధి సాధించడానికి అవకాశాలు ఎక్కడ లభిస్తాయో తెలివిగా గమనించి నమ్మకస్తుడైన ఏజెంట్‌ను నియమించి తద్వారా లాభపడతారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత స్థాయి కోర్సులను అభ్యసిస్తారు. శారీరక, మానసిక శ్రమకు ఓర్చి అనేక కార్యక్రమాలను విజయపథంలో నడిపిస్తారు. కొంతమందితో సిద్ధాంతపరమైన అంశాల ప్రాతిపదికగా విభేదాలు వస్తాయి. ఎవరు ఎన్ని చెప్పినా మీ సిద్ధాంతాలకు మీరు కట్టుబడే ఉంటారు. మీ పరపతి కొంత మేరకు దుర్వినియోగం అవుతుంది. రక్తసంబంధీకుల జీవితాలను సరిదిద్దవలసిన బాధ్యతలు మీద పడతాయి. ప్రజా జీవితంలో విశేష ప్రభావం చూపే అంశాలను, రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకుంటారు. కొన్ని సందర్భాలలో రాని బాకీలు వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల లాభం, నష్టం లేకుండా బయటపడగలుగుతారు. దైవానుగ్రహం వల్ల ఒకచోట నష్టపోయినా, మరోచోట లాభపడతారు. సంవత్సర మధ్యకాలంలో జీవిత భాగస్వామి ఆరోగ్యం గురించి పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థల పురోగతి బాగుంటుంది. కీలక సమయంలో అనారోగ్యం వల్ల ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు వహించండి. మీ మనోధైర్యం మీకే కాక, సమాజానికి, బంధువర్గానికి, స్నేహితులకు ఉపయోగపడుతుంది. విదేశాల నుంచి ఆర్థిక సహాయం అందుతుంది. స్వయం కృతాపరాధాల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. విజ్ఞతతో వ్యవహరించండి. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు వహించాలి. విందులు, వినోదాలకు దూరంగా ఉండండి. అంతర్గతంగా సమాజాన్ని విషతుల్యం చేస్తున్న శక్తులకు దూరంగా ఉండండి. అయినవాళ్లు, రక్తసంబంధీకులు, మీకు కావలసిన పెద్దలే కీలక సమయంలో దూరంగా ఉంటారు. మీ సంపాదనపట్ల ఉన్న ఆప్యాయత మీ మీద ఉండదు. కఠినమైన ఈ నిజాన్ని జీర్ణించుకోండి. ఇతరుల మీద మీరు చేసిన ఆరోపణలకు సంబంధించి సాక్ష్యాధారాలు లభిస్తాయి. అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగా భావిస్తారు. రెండు నెలలు ఇంట్లో ఐకమత్యత లోపిస్తుంది. పాత శత్రువులే నూతన

**తల్లిదండ్రులను విడనాడినవాడు గొప్ప పాపి.**

కోణంలో తారసపడతారు. వైరివర్గంతో గాని, స్త్రీలతో గాని, రాజకీయనాయకులతో గాని వైరానికి ముందుకు దూకవద్దు. సాధ్యమైనంత వరకు చర్చలు వాయిదా వేయడం, తప్పుకోవడం మంచిది. మహోన్నతమైన ఆశయాలను అమలు చేసి మంచి ఫలితాలు సాధించడానికి ఉన్నత స్థాయి వ్యక్తులేగాక సామాన్యజనంతో కూడా సాధించవచ్చని గ్రహిస్తారు. ఆస్తి వివాదాలకు సంబంధించిన సుదీర్ఘ పోరాటానికి తెరపడుతుంది. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలలో మునుపు ఎన్నడూలేనిది ఉత్సాహంగా పాల్గొంటారు. ప్రజా సంబంధాలు మెరుగుపరచడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రత్యర్థుల అనైక్యత మీకు లాభిస్తుంది. జల, వాయు, ఆహార కాలుష్యం వలన స్వల్ప ఇబ్బందులకు లోనవుతారు.

ఇతర భాషలలో ఉత్తర ప్రత్యుత్తరాలు ముఖ్యాంశం అవుతుంది. అందుకు సంబంధించిన ఫలితాలు మీరు నియమించిన వ్యక్తుల నడవడిక మీద ఆధారపడి ఉంటుంది. తెలివితక్కువ తనంతో మీ వాళ్ళు చేసిన పనులకు నైతికంగా, సాంకేతికంగా మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. మీ అభిరుచికి తగిన గృహాన్ని ఏర్పరచుకోగలుగుతారు. అనవసరపు ఖర్చులు తగ్గించుకోవడానికి విశేషంగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీ నిజాయితీ, శ్రమ, మంచితనం, వృత్తిపట్ల అంకిత భావం నోటిదురుసుతనం వల్ల మసకబారే అవకాశం ఉంది. కనుక ఆచితూచి మాట్లాడండి. మీ ప్రత్యర్థులకు ఎలాంటి అవకాశం ఇవ్వద్దు. ఎంతో శ్రమచేసి ఒక్కమాటతో ఫలితాన్ని పోగొట్టుకోవద్దు. మీ ఓర్పునకు పరీక్షలు ఎదురవుతాయి. సంయమనం పాటించండి. కొద్దిగా ఆలస్యం అయినా దీర్ఘకాలిక ప్రయోజనాలు మీకు లభిస్తాయి. అధికారుల, రాజకీయనాయకుల అండదండలు మీ పరపతికి లోటు లేకుండా చేస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరము సంతృప్తికరగా ఉంటుంది. ఆర్థిక, సామాజిక, సంతాన పురోగతి బాగుంటుంది. నూతన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నాం అన్న సంతృప్తి కలుగుతుంది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఈ రాశి వారు ఈ సంవత్సరం శక్తికంకణం ధరించుట మంచిది.

**ధనుస్సు రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము చాలా బాగుంది. కళాసాహిత్య,సంగీత రంగాల్లో విశేషంగా రాణిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. ఇష్టమైన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. విలువైన బహుమతులు లభిస్తాయి. ప్రేమ వివాహాలు ఫలించి తదుపరి పరిస్థితులు బాగుండవు. ప్రతి విషయంలో తొందరపడకుండా ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగిన సూచన. కాలం అనుకూలంగా ఉంది. అనుకూలమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన చదువులు చదువుకోవడానికి ఎంపికవుతారు. సాంకేతిక విద్యలో అద్భుతంగా రాణిస్తారు. మంచి ఉద్యోగము దొరుకుతుంది. స్వయం సంపాదన ప్రారంభం అవుతుంది. గతాన్ని మరచి మాట్లాడటం వలన విమర్శలకు గురి అవుతారు. వీసా,గ్రీన్‌కార్డుల కోసం ప్రయత్నించే వారికి ఫలితాలు అనుకూలంగా ఉన్నాయి. కొన్ని పరిస్థితుల వల్ల మీకు ఇష్టం లేని వ్యక్తులతో కలసి పనిచేయాల్సి ఉంటుంది. ఇంటికి సంబంధించిన బాధ్యతలను మీకు మీరుగా పట్టించుకోరు. ఇంట్లో వాళ్ళు అడిగితే మాత్రం సహాయపడతారు. పోటీ పరీక్షలలో మెరిట్ మార్కులను సాధించి ప్రతిష్ఠాత్మకమైన సీటును, విశ్వవిద్యాలయాల్లో స్థానాన్ని సంపాదిస్తారు. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులతో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. అధికారంగల ఉద్యోగం కోసం మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించండి. నకిలీ దైవాంశ సంభూతులను నమ్మి నష్టపోతారు. సహోదర, సహోదరీ వర్గానికి అండదండగా ఉంటారు. ఎంత సాధించినా తృప్తి ఉండదు. ఇంకా ఏదో సాధించాలన్న తపన మీలో ఉంటుంది. ఆత్మీయుల ముసుగులో వున్న వ్యక్తుల నిజస్వరూపం కాస్త ఆలస్యంగా తెలుసుకుంటారు. దూరప్రాంత, విద్య, ఉద్యోగ యత్నాలు గురుగ్రహ అనుకూలత వల్ల విజయవంతంగా పూర్తి అవుతాయి. మీ పై వచ్చిన నిందారోపణలు నిజం కాదని నిరూపించుకో గలుగుతారు. ప్రముఖ వ్యక్తుల చేతులు మీదగా అవార్డులు స్వీకరిస్తారు. మంచి సంబంధం కుదురుతుంది. వివాహం జరుగుతుంది. పునర్వివాహయత్నాలు కూడా ఫలిస్తాయి. క్రీడారంగంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతి విషయానికీ ఇతరులపై అధికంగా ఆధారపడటం మంచిది కాదని గ్రహిస్తారు. మీరు మంచిదారిలో వెళుతుంటే స్నేహితులు ప్రక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తారు. దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా బయటపడతారు. ముఖ్యమైన విషయాలలో పెద్దలతో విభేదాలు ఏర్పడతాయి. పెద్దల మాట ధిక్కరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో సంతానప్రాప్తి కలుగుతుంది. డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు చాలా అవసరము. మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికం అవుతారు. నూతన వృత్తి-ఉద్యోగాలు వింత అనుభూతిని కలిగిస్తాయి. రహస్య సమాలోచనలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. స్వయం కృతాపరాధాల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఇతర భాషలలో ప్రావీణ్యం కొరకు కష్టపడతారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆకర్షితులవుతారు. న్యాయపరమైన చిక్కుల నుండి బయటపడటానికి నిపుణులను సంప్రదిస్తారు. గ్రహణాల పట్ల, మౌఢ్యమి పట్ల జాగ్రత్త వహించండి. ఆభరణాల పట్ల మోజు తగ్గుతుంది. ఆత్మీయులకు విలువైన బహుమతులు ఇస్తారు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలలో పంతాలకు పోకండి. సర్దుకుపోవడం వల్ల లాభం చేకూరుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరము సంతృప్తిగా గడుస్తుంది. కొంతమంది వ్యక్తులు దూరమయ్యారు అన్న భావన కలుగుతుంది. అనంతకాల చక్రానికి ఎవరూ అడ్డు వేయలేరని గ్రహిస్తారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ప్రతిశుక్రవారం లక్ష్మీతామర వత్తులతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి.

mulugu.com

# 2013-2014 లో మకరరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 2 | వ్యయం - 8 | రాజ - 1 | అవ - 2 |

**ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదముల యందు పుట్టినవారు "జో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**మకరరాశి** - ఈ రాశివారికి ఈ సంవత్సరము బాగుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. న్యాయపరమైన చిక్కులు కొన్ని తొలగిపోతాయి. ఆర్థిక పురోగమనం బాగుంటుంది. వ్యాపారపరమైన విషయాలలో నూతన మార్పులు చేస్తారు. గ్రీన్‌కార్డు లభిస్తుంది. విదేశీయాన సంబంధవిషయాలు అనుకూలిస్తాయి. విద్యాపరంగా కొన్ని ఆటంకాలు ఎదురైనా అధిగమించగలుగుతారు. కుటుంబ కలహాలు చికాకు కలిగిస్తాయి. ఐకమత్యం కోసం కృషి చేసి సఫలీకృతం అవుతారు. వృత్తి-ఉద్యోగాల పరంగా స్వల్పమార్పులు గోచరిస్తున్నాయి. అధికారులతో, రాజకీయనాయకులతో కొంతకాలం విభేదాలు ఏర్పడతాయి. స్థిరాస్తులకు సంబంధించిన విషయ వ్యవహారాలలో స్త్రీలతో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. వైరం ఏర్పడుతుంది. సంతానపరమైన విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన భాగస్వాముల వల్ల చిక్కులు ఏర్పడతాయి. నమ్మించి ద్రోహం చేసే వాళ్ళు ఉంటారు. జాగ్రత్త వహించండి. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతతకు కారణం అవుతాయి. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. చార్టెడ్ అకౌంటెంట్స్‌తో ఎక్కువగా పని ఏర్పడుతుంది. లెక్కలు సర్దుబాట్లు సక్రమంగా చూసుకోవాలి. ఆచరణ సాధ్యం కాని పనులను చేపట్టవద్దు. వాగ్దానాలు చేసేముందు ముందూ వెనుకా ఆలోచించండి. ఆచితూచి వ్యవహరించండి. ఆనర్థాలను అందలం ఎక్కించవద్దు. అందువల్ల మీరే చింతిస్తారు. స్టేషనరీ, పుస్తకాల వ్యాపారం బాగుంటుంది. నూతన వ్యాపారాలుగా వీటిని ప్రారంభించవచ్చు. వారసత్వపు హక్కులు చట్టపరంగా లభిస్తాయి. ప్రజా సంబంధాలు వృద్ధి చెందుతాయి. స్వల్పకారణాలతో సన్నిహితులను, మీ హితవు కోరే వారిని దూరం చేసుకోవద్దు. దశమంలో సంచరించు శనిరాహువుల సంచారం, చతుర్థంలో సంచరించు కేతుగ్రహ సంచారం, పంచమ, షష్ఠమ స్థానాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వివాదాస్పద విషయాలన్నీ మధ్యవర్తుల సహాయ సహకారాలతో పరిష్కారం అవుతాయి. వృత్తి-ఉద్యోగాలపరంగా కొన్ని మార్పులు సంభవిస్తాయి. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. లాభాలు బాగుంటాయి. కాంట్రాక్టులు, లీజులు, సబ్‌లీజులు మధ్యస్తంగా ఉంటాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన అధికార ధృవీకరణ పత్రాలు చేతికందుతాయి. వీసా, పాస్‌పోర్టు వంటి అంశాలు ప్రారంభంలో చికాకు కలిగించినా చివరకు అనుకూలిస్తాయి. అతికష్టం మీద మీ విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి. సమాజంలో గౌరవప్రతిష్ఠలు పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ముఖ్యంగా సంతాన విషయంలో మీ భావాలకు అనుగుణంగా వాళ్ళనడవడిక ఉండే విధంగా జాగ్రత్త పడతారు. కీలకసమయంలో స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. అందువల్ల వృత్తి-ఉద్యోగాల పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించగలుగుతారు. తగాదాలకు, వివాదాలకు దూరంగా ఉండాలని భావిస్తారు. కానీ! దానికిపరిస్థితులు అనుకూలించవు. ఉన్నత స్థానాలలో వున్న వారితో సిద్ధాంతపరమైన విరోధాలు ఏర్పడతాయి. వృత్తి-ఉద్యోగాలపరంగా ఉన్నత అధికారులతో మంచి సంయమనం ఏర్పడుతుంది. కార్యాలయంలో మీ అధికారానికి అడ్డులేకుండా పోతుంది. నూతన భాగస్వాములు, పాత స్నేహితులు తిరిగి సన్నిహితం అవుతారు. వ్యాపారంలో మీరు అనుకున్న మంచి మార్పులు చేస్తారు. అవి మంచిగానే పరిణమిస్తాయి. భూమి సంబంధమైన విషయాలు, రియల్‌ఎస్టేట్ సంబంధమైన విషయాలు లాభిస్తాయి. స్థలం అక్రమణకు గురి కాకుండా భద్రపరచుకోవడానికి విశేషంగా కృషిచేస్తారు. ఉద్యోగపరంగా కంపెనీలు మారవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. మీ పని మీరు నిరాటంకంగా చేసుకుపోవడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. వంశపారంపర్యంగా సంక్రమించవలసిన ఆస్తుల విషయంలో పెద్దవాళ్ళు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో లోపాలు బయటపడతాయి. మీరు ఇచ్చిన సమాచారం వల్ల ఒక వివాహం జరుగుతుంది. చేతికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. లౌక్యంగా ప్రవర్తిస్తారు. మీ వైపు నూటికి నూరుపాళ్ళు న్యాయం ఉన్న ఒక విషయంలో పూర్తిగా మీకు అన్యాయం జరుగుతుంది. ఈ విషయమై మీరు కోర్టుని ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్థంలో పెద్ద మొత్తంలో ధనం చేతికి అందుతుంది. ఆ ధనాన్ని రహస్యంగా మీరు అనుకున్న వ్యాపారంలో పెట్టుబడిగా పెడతారు. చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు, అనాథలు వీళ్ళకి సంబంధించిన సేవా సంస్థలకు చెప్పుకోదగిన సహాయం చేస్తారు. సౌకర్యం కోసం కార్యాలయం మారుస్తారు. అదనపు కార్యాలయం కూడా ప్రారంభిస్తారు. మీకు దొంగలెక్కలు చెప్పే వారు అధికం అవుతారు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా స్వయంగా పరిశీలించుకోవడం మంచిది. కొన్ని సందర్భాలలో, కొన్ని వ్యాపారాలలో, కొన్ని అంశాలలో మీ లాభాలు పెట్టుబడి రూపంలోనే ఉండటం సంభవం. వ్యాపార నిమిత్తం స్థలం



www.mulugu.com

కొనుగోలు చేస్తారు. ప్రాధాన్యత లేని ఉద్యోగం చేస్తున్న వారికి ప్రాధాన్యతగల సీటులోకి బదిలీ అవుట సంభవం. జీవన గమనంలో వినూత్నమైన మంచి మార్పులు వస్తాయి. మీ ప్రాధాన్యతను లాభాలను పరపతిని అడ్డుకునే శక్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని విజయం సాధిస్తారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మీ స్థానం బలపడుతుంది. స్వగృహంలేని వారికి గృహప్రాప్తి. మీ కుటుంబ సభ్యులకు నూతన అవకాశాలు కలసివస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో స్థిరాస్తులు, భూమి విషయాలు, అపార్ట్‌మెంట్ విషయాలు వివాదాస్పదం అవుతాయి. అందువల్ల నష్టపోయే పరిస్థితి మాత్రం రాదు. విద్యారంగం, వైద్యరంగం, అలంకార, వినోద సంబంధమైన వృత్తి-ఉద్యోగాల వారికి అనుకూలమైన కాలం. బంగారం, వెండి లోహపు వ్యాపారాలు చేసే వారు అకౌంట్స్ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. నిష్కారణమైన చికాకులు కొంతకాలం మీ మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. ఇందువల్ల మీ ప్రతిష్ఠగానీ, సామర్ధ్యం గానీ దెబ్బ తీసే అవకాశం లేదు. ముఖ్యమైన సమయంలో విదేశాలలో ఉండే మీ మిత్రులు ఆర్థికంగా ఆదుకుంటారు. వ్యాపారపరంగా మీ సొంత ఆలోచనలు లాభిస్తాయి. ఓర్పుతో ఎన్నో విధాలుగా నచ్చజెప్పి, గృహంలో శుభకార్యాలు పూర్తి చేస్తారు. విభేదాలు పరిష్కరిస్తారు. కొందరి మధ్య విభేదాలు పరిష్కరించడం వల్ల వాళ్ళు వాళ్ళు ఏకమై మీకు సమస్యలు, ఆటంకాలు సృష్టిస్తారు. నమ్మక ద్రోహం సామాజిక జీవితంలో ఒక భాగం అని భావించి మిన్నకుంటారు. ఉపయుక్తమైన సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్ యుక్తిగా చేజిక్కించుకుంటారు. చట్టపరమైన సమస్యలు, పోలీస్‌స్టేషన్‌ల వివాదాలు కొంత చికాకు కలిగిస్తాయి. పత్రికల వల్ల, ఎలక్ట్రానిక్ మీడియావల్ల లాభపడతారు. సాహస నిర్ణయాలు అనుకూలిస్తాయి. సమాజంలో ప్రతిష్ఠ పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలకు స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. మీరు సాధించిన విజయాల వెనుక మీ జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉంటాయి. ప్రభుత్వానికి అపరాధ రుసుము చెల్లించవలసి వస్తుంది. శక్తి సామర్ధ్యాలు వున్న వారిని ప్రక్కన పెట్టి మీకు అనుకూలంగా ఉన్న వ్యక్తులనే ప్రోత్సహిస్తారు. వారికే ముఖ్యమైన బాధ్యతలు అధికారాలు అప్పజెప్పుతారు. ఇందువల్ల అంత మంచి ఫలితాలు రావు. మీ సంతానం విద్యా విషయంలో మీ పాత స్నేహితుల వల్ల ప్రయోజనం కలుగుతుంది. స్పెక్యులేషన్ వల్ల గతంలో పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి పొందగలుగుతారు. కొన్ని ముఖ్యమైన సందర్భాలలో మీ మాటలు, నిర్ణయాలు ఇతరులకు నచ్చవు. భాగస్వామ్య వ్యాపారంలో మీ నిర్ణయాలతో అనుకూల ఫలితాలు రావడానికి కారణం అవుతుంది. మీరు భయపడినట్లుగా విషయాలు ఏమీ జరుగవు. కొండల వలె సమస్యలు వచ్చినా మబ్బుల వలె విడిపోతాయి. అయినవాళ్ళు, మిత్రులు కొన్ని విషయాలలో మీపై అపనమ్మకం పెంచుకుంటారు. కొంతకాలం మీ భావాలు, బాధలు సొంత మనుషులు కూడా అర్థం చేసుకోలేరు. రాజకీయ వ్యవహారాలలో, శుభకార్యాల విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తారు.

కార్యాలను సానుకూలం చేస్తారు. ఇందుకు సంబంధించి మీరు పేరు, ప్రఖ్యాతలు ఆశిస్తారు. అందుకు విరుద్ధంగా విమర్శలు ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరుల చేతకాని తనానికి, వారి అసమర్ధతకు మీరు నైతికంగా బాధ్యత వహించాల్సి వస్తుంది. కాకతాళీయంగా మీరు పరిచయం చేసిన వ్యక్తులు మీ పలుకుబడిని, పేరుని అడ్డం పెట్టుకుని అడ్డదారిలో ధనం సంపాదిస్తారు. ఈ విషయం ఆలస్యంగా మీ దృష్టికి వస్తుంది. గృహసంబంధిత రిపేరులకు అధికంగా ఖర్చు చేస్తారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, పొదుపు చేయాలని భావిస్తారు. కాని అది ఆచరణలో సాధ్యంకాదు. కొన్ని మంచి ఆలోచనలు, ఆలోచనలుగానే ఉంటాయి. అవి అమలు కావు. సంవత్సర ద్వితీయార్ధంలో పట్టుదలతో కొన్ని మంచి ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు. విదేశీ సంబంధిత అవకాశాలు మీ రక్త సంబంధీకులకు, మీ కుటుంబీకులకు వస్తాయి. ఇది మీ ప్రతిష్ఠ పెంచుతుంది. మీ కృషి వ్యర్థం కాదన్న సంగతి చాలా సందర్భాలలో ఋజువు చేస్తారు. వృత్తి-ఉద్యోగాల విషయంలో వ్యక్తిగత విషయాలకు, బంధుత్వాలకు, అనుబంధాలకు అతీతంగా వ్యవహరించండి. పొరపాటు సంతకాల వల్ల స్వల్పమైన ఇబ్బందులు రావచ్చు. అతికష్టం మీద ముఖ్యమైన విషయాలలో మీ తప్పిదం లేదని ఋజువు అవుతుంది. మీ స్థానాన్ని ఆశించిన వాళ్ళు భంగపడుట మీకు ఆశ్చర్యం కలుగజేస్తుంది. ఎంతమంది ఎన్ని కుట్రలు పన్నినా దైవానుగ్రహం ఉంటే చెడుకూడా మంచిగా మారుతుంది. మీ స్వయం కృతాపరాధాలు మీ వల్ల జరిగిన తప్పిదాలు పెద్దగా ప్రాధాన్యతను సంతరించుకోవు. సంవత్సర ద్వితీయార్ధంలో స్త్రీలకు సంబంధించిన వివాదాలలోకి మీ పేరు లాగబడే అవకాశం ఉంది. మీకు లభించవలసిన ప్రయోజనాలకు ఓ మహిళ వలన ఆటంకాలు ఏర్పడతాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు ఆరోగ్యం మీద, సామాజికంగా వచ్చిన మార్పులు వృత్తి,ఉద్యోగాల మీద ప్రభావం చూపుతాయి. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, మినహాయింపులు వస్తాయి. బంధువుల అనారోగ్యం పట్ల సమయాన్ని, ధనాన్ని వెచ్చించవలసి వస్తుంది. కుటుంబ విషయాల తాలూకు ప్రభావం మీ మనస్సు మీద పడుతుంది. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో, ఎవరితో కలిసి నూతన కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవడమే కష్టతరం అవుతుంది. ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటే చెప్పుకోదగిన స్థాయిలో లాభపడతారు. విదేశాలలోని మీ వారికి కీలకసమయంలో సహాయం చేస్తారు. మీకు సంబంధించని సమస్యలకు కూడా ప్రతిస్పందిస్తారు. మానసికంగా బాధపడతారు. విడాకులు, భార్యాభర్తలు విడిపోవడం వంటి అంశాలు మీ మనస్సు మీద ప్రభావం చూపుతాయి. ఆధ్యాత్మిక ప్రసంగాలు పెద్దగా ఆకర్షించవు. ఏదో లోపం ఉన్నట్లు తోస్తుంది. అవివాహితులైన వారికి వివాహ ప్రాప్తి. పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి అనుకూల కాలం. కొన్ని దురలవాటులను వదిలించుకొని ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఏర్పరచుకుంటారు. వ్యవసాయ సంబంధమైన విషయాలు వ్యవసాయ సంబంధ వ్యాపారాలు

**ప్రతిఫలాపేక్ష లేక సహాయపడువాడే నిజమైన మిత్రుడు.**

మధ్యస్తంగా ఉంటాయి. పిక్నిక్‌లు, విందులు, వినోదాలు, విహారయాత్రలు వంటి కార్యక్రమాలలో అపశ్రుతులు సంభవించవచ్చు. జాగ్రత్త వహించండి. వీలైనంతవరకు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండండి. మీ సంస్థ గుడ్‌విల్ పెరుగుతుంది. స్వల్పకాల పరిచితుల వల్ల అపరిమితం అయిన సహాయసహకారాలు అందుతాయి. ఉద్యోగపరంగా స్థానచలనానికి మీరు ప్రయత్నం చేసేటట్లు అయితే మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మితి మీరిన ఆత్మవిశ్వాసంతో , అభిమానంతో మీరు పెంచి పోషించిన మనుషులు మీ పట్ల సగౌరవంగా ప్రవర్తించరు. మీ వ్యతిరేక వర్గం ప్రక్కన చేరుతారు. అయితే దైవానుగ్రహం వల్ల ఒకనాటి శత్రువులు మిత్రులు కావడం వల్ల కొంత మనశ్శాంతి లభిస్తుంది. నమ్మకద్రోహాన్ని భరించలేరు. స్నేహం అంటే భయం వేస్తుంది. కొన్ని సమస్యలను ఒంటరిగానే ఎదుర్కోవాలని నిర్ణయించుకుంటారు. వస్త్రవ్యాపారం చేసేవారికి, లోహ, ఖనిజ సంబంధమైన వ్యాపారం చేసేవారికి, చేతివృత్తి పనివారికి, చిన్న వ్యాపారులకు, హోటల్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సాధారణమైన లాభాలు సంభవిస్తాయి. వృత్తి, ఉద్యోగాల విషయంలో శ్రమించి సంపూర్ణ న్యాయం చేశామన్న సంతృప్తి కలుగుతుంది. అందరిని సమన్వయంతో చూశారన్న ప్రఖ్యాతి కూడా లభిస్తుంది. మీ సహచర వర్గంలో ప్రతిభ కలవారిని గుర్తించలేక పోయాం అన్న బాధ కూడా మిగులుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరము సంతృప్తికరంగా నడుస్తుంది. పెద్ద పెద్ద ఆపదలను తప్పించుకోగలుగుతారు. నమ్మకద్రోహులు ఎదురైనా దైవానుగ్రహం వల్ల నిలబడగలిగాం అన్న సంతృప్తి లభిస్తుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పూజించండి. ఈ రాశివారు ఈ సంవత్సరము మహాపాశుపత కంకణం ధరించుట మంచిది.

**మకరరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. కుటుంబ పురోగతి అభివృద్ధిలో ఉంటుంది. భార్యాభర్తల మధ్య స్వల్పమైన విభేదాలు చోటు చేసుకుంటాయి. వీటిని ఆదిలోనే పరిష్కరించుకోవడం మంచిది. సంతాన పురోగతి మానసిక సంతోషానికి కారణం అవుతుంది. అత్యున్నత సాంకేతిక విద్యలు లభిస్తాయి. (ఐఐటి వంటివి) ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. అన్యభాషలు నేర్చుకుంటారు. వీటిని జాగ్రత్తగా ఉపయోగించుకుంటారు. తల్లిదండ్రులు, పెద్దల మాటను చాలా గౌరవిస్తారు. వాళ్ళను బాగా చూసుకుంటారు. సాహిత్యకళారంగాల్లో పురోగమనం బాగుంటుంది. మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. కోరుకున్న ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికంగా ఎవరిపైనా ఆధారపడకుండా మీ కాళ్ళమీద మీరు నిలబడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కాని వాటిని ధరించడానికి పెద్దగా ఇష్టపడరు. బంధువులతో సంబంధం కలుపుకోవాలనే మీ పెద్దవాళ్ళ ఆలోచనకు మీరు అడ్డుకట్ట వేస్తారు. ఆప్తులు, సన్నిహితులు, ఆత్మీయులు ఇబ్బందులలో పడడం జరుగుతుంది. వాళ్ళని ఆదుకోవాల్సిన బాధ్యత మీ పై పడుతుంది. కష్టాలలో ఉన్న వారికి మాట సహాయం చేయడానికి వెనుకాడరు. కాని స్వయం కృతాపరాధాల వల్ల కష్టాలు తెచ్చుకునే వారి విషయంలో మీ అభిప్రాయాలు వేరుగా ఉంటాయి. కొందరి విషయంలో నీతో సాంగత్యం నాకు కుదరదని చెప్పినా ఆత్మీయులు తిరిగిరారు. సమస్యలతో కొంతకాలం ఒంటరిగానే పోరాడవలసి వస్తుంది. గతించిన వారి జ్ఞాపకాలు బాధిస్తాయి. వేధిస్తాయి. అత్యున్నత విద్యలో మెరిట్ మార్కులు సాధిస్తారు. ప్రఖ్యాతి చెందిన యూనివర్సిటీలో సీటు సాధిస్తారు. మెడిసిన్ సీటు కోసం ప్రయత్నించే వారికి కూడా కాలం అనుకూలంగా ఉంది. ప్రేమ వివాహ ప్రయత్నాలు వివాదాస్పదం అవుతాయి. ఆగిపోతాయి. పెద్దల అభిప్రాయంతో తీవ్రంగా విభేదిస్తారు. వాగ్వివాదాలకు దిగుతారు. అయినా ప్రయోజనం ఉండదు. పెద్దలు మిమ్మల్ని శాశ్వతంగా వదులుకోవడానికి ఒప్పుకుంటారు. కానీ ప్రేమ వివాహానికి అంగీకరించరు. విదేశాలలో చదువుకోవడానికి ఉద్యోగం చేయడానికి అవకాశాలు లభిస్తాయి. అనవసరమైన ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేసే ప్రయత్నంలో పిసినారిగా ముద్రపడతారు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధబాంధవ్యాలు బాగుంటాయి. పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. ఆధ్యాత్మిక ప్రశాంతత కలుగుతుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలు విశేషంగా ఆకర్షిస్తాయి. ఏ విషయంలోనైనా మరింత లోతుగా వెళ్ళడం మంచిది కాదు. ఏ వయస్సులో ఏది ముఖ్యమో దానికే ప్రాముఖ్యతనివ్వాలి. మీ ప్రమేయం లేకుండా సంప్రాప్తించిన రాజకీయ పదవి వల్ల ప్రస్తుతం లాభపడతారు. కోర్టు వ్యవహారాలు ఒక దశకు చేరుకుంటాయి. మేధావులతో, సంఘంలో పెద్దలతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇయన్‌టి ప్రాబ్లమ్స్, గైనకాలజి ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. మీ పేరు మీద చేసే వ్యాపారాలు లాభాల బాటలో నడుస్తాయి. సమాజంలో ఓ స్థాయి స్థానం సంపాదించాలన్న మీ కోరిక నెరవేరుతుంది. ఆత్మసంతృప్తి లేకపోయినా సమాజం కోసం, ఇంట్లో వాళ్ళ కోసం జీవించడం నేర్చుకుంటారు. సినీ, టీవీ రంగాల్లో వున్నవారికి అనుకూల కాలం. బ్యూటీ పార్లర్‌లు లాభాల బాటలో నడుస్తాయి. అవివాహితులైన వారికి వివాహప్రాప్తి. పునర్వివాహాల కొరకు ప్రయత్నించే వారికి అనుకూల కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి సంభవిస్తుంది. మొత్తం మీద ఈ సంవత్సరము స్వయం కృషితో అనుకూల ఫలితాలు సాధిస్తారు. దైవనిర్ణయాలకు ఎదురీదలేమని గ్రహిస్తారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి. మెడలో ఇంద్రాణి రూపు ధరించండి.

**Online Astrology:**

Contact us to get Astrology Services of Sri Mulugu Siddhanthi. We Offers like Horoscope, Muhurthalu, Kundali , Vaastu Consultancy solution , Audio Raasi Phalalu!

ప్రపంచమున అన్నిటికన్నా చంచలమైనది మనస్సు.

mulugu.com

# 2013-2014 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 2 | వ్యయం - 8 | రాజ - 4 | అవ - 2 |
|---|---|---|---|

**ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు, "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**కుంభరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. ఆర్థిక సంబంధమైన విషయాలు విదేశీయాన సంబంధమైన విషయాలు, రాజకీయ, సామాజిక, విద్యాసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. వ్యాపారం బాగుంటుంది. లాభాలు బాగుంటాయి. సమాజంలో కీర్తి ప్రతిష్ఠలు వృద్ధి చెందుతాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పాత ఋణాలు తీరుస్తారు. ఆర్థికంగా బలపడతారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు చెప్పుకోదగిన సహాయం చేస్తారు. పెట్టుబడి పెట్టిన వ్యాపారాలు లాభిస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్త అవసరము. స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. పదవి లభిస్తుంది. సొంత వ్యక్తులు, ఆత్మీయుల వల్ల నష్టపోతారు. విదేశాలలో నివసిస్తున్న మీ రక్తసంబంధీకులు అభివృద్ధి పథంలో ఉంటారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటుంది. భాగ్యంలో సంచరించు శని, రాహువుల సంచారం, తృతీయంలో సంచరించు కేతుగ్రహ సంచారం, చతుర్థ పంచమ స్థానాలలో సంచరించు గురుగ్రహ ప్రభావం, గురుమౌఢ్యమి, శుక్రమౌఢ్యమి, రవి చంద్రగ్రహణములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఆత్మవిశ్వాసంతో మీరు ప్రారంభించిన వ్యాపారం బాగుంటుంది. ప్రతి విషయాన్ని నూతన కోణంలో ఆలోచిస్తారు. ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి, ప్రజల అభిరుచి తెలుసుకోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తారు. భాగస్వాములను కలుపుకొని వ్యాపార విస్తరణ చేస్తారు. నూతన బ్రాంచీలు నెలకొల్పుతారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని ఎప్పటికప్పుడు మార్చుకుంటారు. ఇందువల్ల వ్యాపారంలోనే కాక దైనందిన జీవితంలో మంచి ఫలితాలు సాధిస్తారు. కొంతమంది జ్ఞాపకాలు మనోవేదనకు కారణం అవుతాయి. కఠినమైన భగవత్ నిర్ణయానికి విచారించి ప్రయోజనం లేదని మిన్నకుంటారు. ఏదో ఒక సందర్భంలో ఈ జ్ఞాపికలు మనస్సును బాధిస్తాయి. సామాజిక సేవా సంస్థలకు, అన్నదానానికి, గోసంరక్షణకు విరివిగా విరాళాలు ఇస్తారు. భాగస్వాముల పనితీరుని ఓ కంట కనిపెడుతూనే ఉంటారు. లోపం దొర్లినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ వ్యవహరించరు. పరిస్థితులు బేరీజు వేసుకునే నిర్ణయాలు తీసుకుంటారు. ఎక్కువ జీతం ఇచ్చి నమ్మకస్తులైన సేవకాజనాన్ని పెట్టుకుంటారు. ఉద్యోగపరంగా మీ స్థాయి పెరుగుతుంది. అదే విధంగా మీ అధికారాలు, సౌకర్యాలు, బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగపరంగా లభించిన అధికారాలవల్ల కొంతమందికి ఉపాధి కల్పిస్తారు. అన్యాయానికి గురైన ఓ సామాజిక వర్గానికి న్యాయం చేస్తారు. మీరు ఇచ్చిన ఉత్తుర్వులను వివాదాస్పదం చేయాలని కొంతమంది చూస్తారు. కానీ న్యాయస్థానంలో ఇవన్నీ తెగిపోతాయి. స్త్రీల అండదండలు లభిస్తాయి. చాలా విషయాలలో వాళ్ళు మీకు చేయూతను ఇస్తారు. ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్డర్‌లు, అధికార ఉత్తర్వులు, లీజులు, సబ్‌లీజులు, కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, చిన్నచిన్న వర్క్ ఆర్డర్లు లాభిస్తాయి. కష్టాలలో ఉన్న ఓ స్త్రీని నైతిక ధర్మంగా భావించి ఆదుకుంటారు. ఇందువల్ల కొన్ని అపనిందలు వస్తాయి. ఏ విషయంలోనూ అపనిందలు లెక్కచేయరు. మీ అంతరాత్మ చెప్పిందే చేస్తారు. కుటుంబం, సమాజం మొత్తం ఏకమైనా మీ అభిప్రాయాన్ని మార్చలేరు. మీ ఆంతర్యం ఇతరులకు తెలియకుండా జాగ్రత్తపడతారు. మీ అభివృద్ధికి ప్రముఖ వ్యక్తుల అండదండలు లభిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించండి. నియమనిబంధనలకు వ్యతిరేకంగా మీ సాటివాళ్ళు మీ కన్నా అధిక లాభాలు పొందుతారు. ఈ విషయం మిమ్మల్ని తాత్కాలికంగా బాధించినా కొంతకాలం తరువాత మీకు కూడా అదేవిధమైన ప్రయోజనాలు చేకూరతాయి. ఒకానొక కాంట్రాక్టు విషయంలో మీ భాగస్వాముల తెలివితక్కువతనం వల్ల, మీ నిర్లక్ష్యం వల్ల ఎంతో ప్రయోజనం పొందవలసిన వ్యవహారంలో కొద్దిపాటి లాభాలతో సరిపెట్టుకోవలసి వస్తుంది. మీ భాగస్వాముల అత్యుత్సాహం వలన కొన్ని నష్టాలు సంభవిస్తాయి. రావల్సిన లాభాలు రాకపోవడం అధికారులతో వివాదాలు ఏర్పడతాయి. మీరు ఊహలకు తెరదించుతారు. వాస్తవ విషయాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. పురాతన వస్తు సామాగ్రి సేకరిస్తారు. ఇందుకోసం అధిక ధనం వెచ్చిస్తారు. మీరు సాధించిన పురోగతికి సంబంధించి ప్రశంసాపత్రాలు, అధికార పత్రాలు చేతికి అందుతాయి. సన్మానాలు, సత్కారాలు జరుగుతాయి. కీలకమైన సమయంలో మీకు అండగా నిలిచే ఓ ముఖ్య అధికారి స్థానచలనం చెందటం వలన కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. కార్యాలయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారు. స్త్రీల ఆరోగ్య

mulugu.com

విషయమై శ్రద్ధ వహించాల్సి వస్తుంది. నిజమైన మిత్రులెవరో, కానివారు ఎవరో కంటికి స్పష్టంగా తెలుస్తుంది. లెక్కలలో మోసాలు, చెల్లించిన ధనం చెల్లించలేదని, తీసుకోని ధనం తీసుకున్నారని మొదలైన అపనిందలు అసౌకర్యానికి గురిచేస్తాయి. నష్టము, బాధలు ఏ స్థాయిలో జరిగినా అలాంటివి అల్పం అని గ్రహించండి. నిష్కారణంగా నోరుజారి పరువు తీసుకొని బజారుకెక్కే ఆత్మీయవర్గం మనోవేదనగా మారతారు. మీ ఓర్పు, సహనం నశిస్తుంది. సమస్యలు ఎదురైనా దివారాత్రం శ్రమించి అభివృద్ధి ఫలితాలను సాధిస్తారు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు, కొనేటప్పుడు అన్ని విషయాలలో జాగ్రత్త వహించండి. మోసపోయే అవకాశం ఉంది. ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలను ఒంటరిగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నత స్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. కళా సాంస్కృతిక వ్యవహారాలలో, క్రీడలలో నూతన అవకాశాలు లభిస్తాయి. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. క్రమశిక్షణ, మంచి అలవాట్లు వాటి వల్ల ఉపయోగాల గురించి సంతానానికి బోధిస్తారు. అంతర్గత వ్యాపార విషయాలను భాగస్వాములతో చర్చించి మీ అభిప్రాయాలు అమలయ్యేలా చూస్తారు. వ్యాపార ఆర్థిక విషయాలు, అధికారుల సమస్యల గురించి నివారణోపాయాలు నిపుణులతో చర్చిస్తారు. మీ రాజకీయ ప్రత్యర్థులను క్షమించకూడదని నిర్ణయించుకుంటారు. పొరపాటు చెయ్యవద్దని, ఇదే చివరి హెచ్చరికని తెలియజేస్తారు. ఇష్టం లేని బంధువర్గంతో సంబంధ బాంధవ్యాలు తెగదెంపులు చేసుకుంటారు. సోమరిపోతు సిబ్బందిని, వంచకులని బయటకు పంపివేస్తారు. ప్రముఖులతో అంతంతమాత్రంగా ఉన్న పరిచయాలను గట్టిపరచుకునే ప్రయత్నాలు చేస్తారు. జలసంబంధిత విషయాల గురించి, వ్యాపారాల గురించి చర్చించి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యవృద్ధికి యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యాలను ఆశ్రయిస్తారు. అమ్ముడుపోకుండా వున్న స్థిరాస్తులను అమ్మి వేరేచోట స్థిరాస్తులు ఏర్పరచుకుంటారు. ఆధునిక విద్యా విషయాలలో నిర్ణయాలు తీసుకుంటారు. పుణ్యక్షేత్రాలలో విశేషమైన పూజలు జరిపిస్తారు. తాత్కాలిక వ్యాపారాలు ప్రారంభించి తత్క్షణ లాభాలు గడిస్తారు. కొంతమంది వ్యక్తులకు లీగల్ నోటీసులు పంపిస్తారు. మీకు పూర్తిగా అర్థం కాని విషయాలను డాక్యుమెంట్ నిపుణుల ముందు ఉంచుతారు. విషయాలు స్పష్టంగా గ్రహిస్తారు. రహస్య పత్రాల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటారు. కీలక సమయంలో క్రీడలకు సంబంధించిన సర్టిఫికెట్స్ ఉపయోగ పడతాయి. రాని బాకీలు వసూలు అవుతాయి. సంస్థలలో జరుగుతున్న అన్యాయాన్ని బహిరంగపరచి అందరికి న్యాయం జరిగేలా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తారు. మీరు చేసే వివాహ యత్నాలు విజయవంతం అవుతాయి. చిరకాల వాంఛ, గృహయోగం నెరవేరుతుంది. సరైన సమయం కాదని ముఖ్య ప్రయాణాలు వాయిదా వేస్తారు. కార్యసాధన కోసం నమ్మకస్తులని పంపిస్తారు. ప్రత్యర్థుల వ్యూహాలని న్యాయబద్ధంగా అధికారుల ద్వారా త్రిప్పికొడతారు. నిర్మాణకార్యక్రమాలని స్వయంగా పరిశీలించి ధన వ్యయాన్ని మీకు మీరుగా అంచనా వేస్తారు. వ్యాపార అభివృద్ధి విషయాలను పర్యవేక్షించడానికి నమ్మకస్తులైన వ్యక్తిని నియమిస్తారు. చిన్నచిన్న శుభకార్యాలను ఆడంబరంగా చేస్తారు. వివాహాది శుభకార్యాల విషయంలో మధ్యవర్తిత్వం కన్నా పెద్దలను ఒప్పించటం మేలని గ్రహిస్తారు. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలని సానుకూలం చేసి మీ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారు. విదేశీ ప్రయాణం ఫలిస్తుంది. నష్టం కలిగించే దురలవాట్లను మానివేయాలని నిర్ణయించుకుంటారు. సుదూర ప్రాంతాలకు సంబంధించిన కరస్పాండెంట్స్‌ను వేగవంతం చేస్తారు. తక్కువ స్థాయి వ్యక్తులను హీనంగా చూస్తారనే అపకీర్తిని తొలగించుకోగలుగుతారు. వాస్తవాలను వెల్లడి చేసి మీ శత్రువర్గాన్ని దెబ్బతీస్తారు. శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి మీరంటే ఏంటో సమాజానికి తెలియచేస్తారు. నూతన సిబ్బందిని నియమించుకుంటారు. మీ కృషికి తగిన ఫలితం కోసం అధికారులకు, ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటారు. దూరప్రాంతంలో నివసించేవారికి మీ అసౌకర్యాన్ని ఇక్కడి వాస్తవ పరిస్థితులు తెలియజేసి అపోహలు తొలగిస్తారు. అనవసరమైన యంత్ర సామాగ్రిని ఆక్షన్ వేస్తారు. పండ్లతోటల పెంపకం మీద లాభాలు వస్తాయి. అంతర్జాతీయ స్థాయి కలిగిన బ్యాంక్ నందు అకౌంట్స్ ప్రారంభిస్తారు. ప్రతిష్ఠలను పెంచగల క్లబ్‌ల యందు సభ్యత్వాన్ని తీసుకుంటారు. యూనియన్ వ్యవహారాలలో చురుకుగా పాల్గొంటారు. తాత్కాలిక భాగస్వాములను చేసుకుని వర్క్ ఆర్డర్స్‌ను సాధించి పనిని వాళ్ళకి అప్పగిస్తారు. నూతన వైద్య విధానాలను అవలంబిస్తారు. శుభకార్యచర్చలను పూర్తి చేస్తారు. పెళ్ళికి సంబంధించిన ప్రకటనలు ఇస్తారు. రాత్రిపూట ప్రయాణాలు ఇష్టపడతారు. సొంత వర్గానికి హితోపదేశం చేసి కార్యోన్ముఖులను చేస్తారు. బ్యాంకు ద్వారా సుదూర ప్రాంతాలకు భారీ మొత్తాన్ని పంపిస్తారు. ఇబ్బంది కలిగించే అనవసరమైన పత్రాలు, బిల్స్ మొదలైన కాగితములను దహనం చేస్తారు (లేక రూపుమాపుతారు). మీ ఆధ్వర్యంలో నడిచే మ్యారేజ్ బ్యూరోలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన సంస్థలలో మీరు భాగస్వాములుగా చేరతారు. ముఖ్యమైన విషయాలకు సంబంధించి రాయబారం పంపిస్తారు. సంధిలను కుదుర్చుకునే యత్నాలను సఫలీకృతం చేస్తారు. వివాహ సంబంధమైన ఆర్థిక చర్చల్లో నైపుణ్యం చూపిస్తారు. ఎదుటి వారి ఆంతర్యం తెలుసుకుంటారు. ప్రభుత్వసంబంధమైన మినహాయింపులు, రాయితీలు, ఋణాలు మొదలైన వాటికి పలుకుబడి ఉపయోగించి కార్యం సఫలం చేసుకుంటారు.

**కత్తి యుద్ధము కన్నా - వాగ్వివాదము వల్లనే కష్టనష్టములు ఎక్కువ.**

కోర్టు వ్యవహారాన్ని మధ్యవర్తుల ద్వారా బయట పరిష్కరించుకుంటారు. ఉపయోగపడే వ్యక్తులు మేధావులు అధికారులతోటి సంబంధ బాంధవ్యాలు పెంచుకోవడానికి శ్రమిస్తారు. జరుగుతున్న అన్యాయాలు మీకు సమ్మతం కావని మీ అసంతృప్తిని యూనియన్ పెద్దలకు తెలియజేస్తారు. సహోదర, సహోదరీ వర్గంతో, భాగస్వాములతో భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా స్థిరచరాస్తుల విషయమై స్పష్టంగా మాట్లాడతారు. ఆంతరంగిక సిబ్బంది ముఖ్య సహచర సిబ్బంది పనితీరుని గమనించి కొన్ని నిర్ణయాలను తీసుకుంటారు. గృహ సంబంధమైన ఖర్చులు సద్వినియోగం అయ్యాయా! లేదా! అని లెక్కలు సరిచూసుకుంటారు. ఆ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారు. పొదుపు ప్రయత్నాల అమలుకు ఆర్థిక పత్రాలను కొనుగోలు చేస్తారు. ఫైనాన్స్ చిట్ ఫండ్ కంపెనీలో ధనాన్ని మదుపు చేసుకుంటారు. చౌకగా వచ్చే వస్తువులకు ఆస్తులకు అడ్వాన్సులు ఇస్తారు. నిపుణులతో సంప్రదించి మీ హక్కులు గురించి ప్రకటనలు చేస్తారు. వీలునామాలు వ్రాస్తారు. ముఖ్యమైన డాక్యుమెంట్స్ మీద సంతకాలు చేస్తారు. ఇష్టంలేని,నష్టం కలిగించే వ్యక్తులను మీ ప్రమేయం లేకుండా వదిలించుకుంటారు. తప్పనిపరిస్థితులలో స్త్రీలకు సంబంధించిన వివాదాలు పరిష్కరిస్తారు. వివాదాస్పద వ్యక్తుల కార్యకలాపాలను రహస్యంగా తెలుసుకుంటారు. అకౌంట్స్ యందు అనుకూలమైన మార్పులు చేస్తారు. మీరు అనుకున్న విధంగా నివేదికను రూపొందిస్తారు. కళాసంబంధమైన, అలంకార సంబంధమైన పనులను శ్రద్ధగా చేస్తారు. సన్నిహితులు మరియు సేవకా బృందానికి ఎక్కువగా ఆర్థిక సహాయం చేస్తారు. కొన్ని ఖాళీ స్థలాలను పరిశీలించి ఓ నిర్ణయం తీసుకుంటారు. ప్రతి విషయంలోనూ మీకొక ఆలోచన, అంచనా ఉంటుంది. కొన్ని కార్యక్రమాలు ఆర్థికంగా అంచనాలు దాటే పరిస్థితిని గమనిస్తారు. దానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. గతంలో మీరు ప్రయత్నించిన సాంకేతిక ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ సభ్యుల ఆంతరంగిక విషయాలు తెలుసుకుని అందుకు కారణమైన పరిస్థితులను చక్కదిద్దుతారు. దైవానుగ్రహం వల్ల చాలా సమస్యల నుండి బయటపడతారు. విదేశీయాన ప్రయత్నాలలో గతంలో మీకు సహకరించిన వారి ఋణం తీర్చుకుంటారు. విలువైన వస్తువులకు ఇన్సూరెన్స్ చేస్తారు. కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. అనుమానాస్పదమైన భూములు, ఆర్థిక లావాదేవీలు జోలికి వెళ్ళరు. శిథిలావస్థలో ఉన్న దేవాలయాలకు మీ వంతు సహాయం చేస్తారు. కుటుంబపరంగా, బంధువుల పరంగా చక్కదిద్దాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తారు. సంతానం కొరకు ప్రతి రోజూ కొంత సమయాన్ని కేటాయిస్తారు. పిల్లలు పోటీ పరీక్షలలో అఖండంగా రాణిస్తారు. ఐఏయస్, ఐపియస్ వంటి ఉన్నత పదవులకు ఎంపికయ్యే అవకాశం ఉంది. అమ్మకాల వల్ల, కొనుగోలు వల్ల లాభపడతారు. కుటుంబంలో ఐకమత్యం నెలకొంటుంది. అందువల్ల బయట కార్యక్రమాలు సులువుగా, ఉత్సాహంగా చేయగలుగుతారు. మీ మిత్రులతో కలిసి మీరు చేసే పార్ట్‌టైం వ్యాపారం లాభిస్తుంది. సంపాదించడానికి పడ్డ కష్టం పొదుపు చేయడానికి కూడా పడతారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, చిట్‌ఫండ్స్ ముఖ్య సమయాలలో ఆదుకుంటాయి. సంవత్సర ద్వితీయార్థంలో తల్లిదండ్రులు లేక పెద్దలు అడిగిన సమయానికి సహాయం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. సహోదర, సహోదరీ వర్గం ప్రేమ వివాహాలు మీకు చికాకు కలిగిస్తాయి. ఇలాంటి వ్యవహారాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. ఓవిధంగా మీరు నైతిక బాధ్యత నుండి తప్పించుకుంటారు. మీ సహాయ సహకారాలతో రాజకీయ అధికారాన్ని పొందిన వాళ్ళు ముఖ్యమైన విషయంలో మీకు సహాయం చేయరు. మనుషులకు మనుషులకు మధ్య ఉన్నది ఆర్థిక సంబంధాలు మాత్రమేనని గ్రహించి వైరాగ్యానికి లోనవుతారు. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా గడుస్తుంది. శుభకార్యాలు చేస్తారు. సమాజంలో ప్రతిష్ఠ పెరుగుతుంది. జీవితాన్ని నూతన కోణంలో చూస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి. ఈ రాశివారు ఈ సంవత్సరము శక్తి కంకణం ధరించుట మంచిది.

**కుంభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** కుంభరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. మీ అభిప్రాయాలకు కుటుంబ సభ్యుల ఆమోదం లభిస్తుంది. మిత్రులు ఆత్మీయులు మరింత దగ్గరవుతారు. సమాజంలో ఉన్న వర్గ విభేదాలు మీ పై ప్రభావం చూపిస్తాయి. మీరు నడిపే వ్యాపారాలు మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు బాగుంటాయి. శుభకార్యాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు చేస్తారు. ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. బ్యూటీ పార్లర్‌లు, మ్యారేజీ బ్యూరోలు నడిపే వారికి అనుకూలంగా ఉంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. విద్యా సంబంధమైన విషయాలలో పురోగతి బాగుంటుంది. కళాసాహిత్య రంగాలలో మీ స్థాయి పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఇతరుల విద్వేషం మీకు చిరాకు కలిగిస్తుంది. స్వచ్ఛమైన ప్రేమ, ఆదరణ కరువవుతాయి. మీ బాధలు ఇతరులకు చెప్పకుండా చాలా వరకు ఓర్పు వహిస్తారు. విదేశీయాన యోగ్యత ఉంది. సహేతుకమైన కారణం లేకుండా గురువులు, బోధనల స్థానంలో ఉన్నవారు మీకు వ్యతిరేకం అవుతారు. వృద్ధులపట్ల తల్లిదండ్రుల పట్ల అండగా ఉంటారు. విద్యా సంబంధమైన విషయాలలో నూతన కోణాలను అన్వేషిస్తారు. సామాజిక సేవలో పాలు పంచుకుంటారు. చాలా విషయాలలో కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ప్రేమ వివాహాల పట్ల మీ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేస్తారు. జీవితంలో కొంతమంది వ్యక్తులు దూరమయ్యే పరిస్థితి గోచరిస్తోంది. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థిక పరిపుష్టిని సాధిస్తారు. స్వగృహం ఏర్పడుతుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతాన

mulugu.com

విషయంలో కొంత ఆందోళన ఏర్పడుతుంది. రాజకీయ రంగంలో ఉన్న వారికి మంచి అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగపరంగా మీ అధికార పరిధి, బాధ్యతలు పెరుగుతాయి. కొన్ని సందర్భాలలో పెద్దలను ధిక్కరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సంతాన విషయంలో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. పురోగతి బాగుంటుంది. శ్రద్ధగా చదువుకుంటారు. ఫైనాన్స్ వ్యాపారం కలిసి రాదు. మీ ఆధ్వర్యంలో నడిచే సేవా సంస్థలకు, విద్యాసంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. అవివాహితులైన వారికి వివాహకాలం, కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. మీ పేరు మీద ఒక స్థిరాస్తి (స్థలం) ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో సంతానం ధిక్కార వైఖరిని అవలంబిస్తారు. అతికష్టం మీద వారిని సర్దుబాటు చేయగలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. విశేషంగా ధనం ఖర్చు చేస్తారు. దొంగ స్వామీజీలను నమ్మి మోసపోతారు. వ్యక్తిగత రహస్యాలు కాపాడి అండగా ఉండే సేవకా బృందం దొరుకుతారు. అన్నదానాలకు, గో సంసరక్షణకు విరాళాలు ఇస్తారు. మీ పదవి అడ్డుపెట్టుకుని ఇతరులు ధనం సంపాదించే యత్నాలు చేస్తారు. వాటిని గమనించి అట్టివారిని దూరంగా ఉంచుతారు. అలంకార సామాగ్రి అధికంగా కొనుగోలు చేస్తారు. సహోదర వర్గం పట్ల ఇబ్బందులు, అపఖ్యాతి రావచ్చు. సంతానంపై ఇతరుల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్తలు వహిస్తారు. న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో తాత్కాలిక స్థాన చలనం సంభవిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో ప్రేమ పునర్వివాహాలకు సంబంధించి స్పష్టమైన నిర్ణయాలు చేయవలసి వస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. పెద్దస్థాయిలో సదస్సులు సభలు నిర్వహిస్తారు. మీ శక్తి సామర్థ్యాలు నిరూపించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పురుషాధిక్యతను లెక్కపెట్టరు. చాలా విషయాలలో సంతానం అండగా నిలుస్తారు. అర్థాంతరంగా నిలిచిపోయిన నిర్మాణపు పనులను పట్టుదలతో పూర్తి చేస్తారు. బాల్యంలో సరదాగా నేర్చుకున్న పనులు, విజ్ఞాన సంబంధిత విషయాలు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. చట్టపరమైన వివాదాలు, కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. మీమీద చాడీలు చెప్పేవాళ్లు అధికమవుతారు. ప్రారంభంలోనే వాటిని త్రుంచి వేయండి. గైనిక్ సమస్యలు ఇబ్బంది పెడతాయి. రావాల్సిన ధనం చేతికి అందుతుంది. బాగా యోచన చేసి ముఖ్యవిషయాలలో ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. బహుమతులు లభిస్తాయి. 2,3 విషయాలలో జీవిత భాగస్వామితో విభేదాలు వస్తాయి. ఇవి చెప్పుకోదగిన స్థాయిలో ప్రభావం చూపవు. రక్తసంబంధీకులకు సహాయం చేసి కూడా సహాయం చేయనట్లుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది. సమాజంలో స్థాయి పెంచుకోగలుగుతారు. ఆర్థికాభివృద్ధిని సాధించగలుగుతారు. శుభకార్యాలు చేస్తారు. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఇంద్రాణి రూపు మెడలో ధరించండి.



# 2013-2014 లో మీనరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 2 | అవ - 4 |

**పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు, రేవతి 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు, “ది, దు, శ్యం, ఝా, దా, దే, చా, చి” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2013-2014 సంవత్సర ఫలితములు

**మీనరాశి** - ఈ రాశిలో జన్మించినవారికి ఈ సంవత్సరము బాగుంది. ఆర్థికంగా, విద్యాపరంగా కళా, సాహిత్యరంగాలపరంగా, పోటీ పరీక్షలపరంగా అనుకూలంగా ఉంది. జీవితాశయ సాధనకు దగ్గరగా గ్రహస్థితి నడుస్తుంది. దైవానుగ్రహం వల్ల అదృష్టానికి దగ్గరగా జాతకం నడుస్తుంది. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గించుకుంటారు. సమాజంలో మీ స్థాయిని అంతస్తుని పెంచుకోగలుగుతారు. సమాజంలో పరపతి పెరుగుతుంది. ఆరోగ్య వృద్ధికోసం చేసే నూతన విధానాలు మంచి ఫలితాలనిస్తాయి. చదువుకోవడానికి ప్రతిష్ఠాత్మక విద్యాలయాల్లో సీటు లభిస్తుంది. స్వయం కృతాపరాధాల వల్ల నష్టపోయినా అది పెద్దగా లెక్కించబడినది కాదు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. స్థిరాస్తులు కలిసి వస్తాయి. అధికారుల వల్ల రాజకీయనాయకుల వల్ల కావలసిన పనులను చేయించుకోగలుగుతారు. మనోధైర్యం పెరుగుతుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ప్రతి విషయంలోనూ తల్లిదండ్రులు పెద్దలు కొండంత అండగా నిలుస్తారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి మీ వంతు కృషిగా మీ తెలివితేటలను ఉపయోగించాలి. అష్టమంలో సంచరించు శనిరాహువుల సంచారం ద్వితీయంలో సంచరించు కేతుగ్రహ సంచారం తృతీయ చతుర్థ స్థానంలో సంచరించు గురుగ్రహ ప్రభావం గురు శుక్రమౌఢ్యములు రవిచంద్ర గ్రహణములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వినూత్నమైన విషయాలలో మీ తెలివితేటలను ఉపయోగించి మంచి ఫలితాలను సాధిస్తారు. కీర్తిప్రతిష్ఠలు వస్తాయి. మెరిట్ మార్కులు సాధిస్తారు. అందరి దృష్టినీ ఆకర్షిస్తారు. స్థిరచరాస్తుల వల్ల వచ్చే ఆదాయం అంత సంతృప్తికరంగా ఉండదు. ఆర్థికపరమైన సర్దుబాట్లు తెలివితేటలతో చేయగలుగుతారు. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవించవచ్చు. ఉద్యోగపరంగా ఎదురయ్యే

సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొన గలుగుతారు. నూతన బాధ్యతలు అప్పగించబడతాయి. మీ సామర్థ్యంతో వాటిని సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. పాత ఋణాలు తీర్చివేస్తారు. మీకు రావాల్సిన ధనం మధ్యవర్తుల పరిష్కారంతో పొందగలుగుతారు. కొన్ని సందర్భాలలో ఆశించిన లాభాలు రాకపోయినా నష్టం రాకుండా బయటపడగలుగుతారు. విశేషమైన కృషి పట్టుదల అన్నిరంగాలలో మంచి ఫలితాలను ఇస్తుంది. బంధువులతో బంధుత్వం కలుపుకోవాలన్న మీ ఆశలు నెరవేరవు. ప్రతిష్ఠాత్మకమైన సభలకు, సమావేశాలకు ఆహ్వానాలు అందుతాయి. ఆకస్మికమైన మీ ఎదుగుదల మీ వైరి వర్గానికి అంతుచిక్కదు. మీ అభివృద్ధి చూసి మీ ఆత్మీయులు అసూయ పడతారు. మిత్రత్వంలో భేదం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారు. అయితే మీరు తెలివితేటలతో ఓర్పుతో స్నేహాన్ని నిలబెట్టుకుంటారు. మీకు అండదండగా ఉండే అధికారులకు స్థాన చలనం సంభవిస్తుంది. ఇది మీకు లోటుగా పరిణమిస్తుంది. విలువైన స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు. రిజిస్ట్రేషన్ వంటి ముఖ్య కార్యక్రమాలను పూర్తి చేస్తారు. ప్రభుత్వపరంగా రావాల్సిన అధికార ఉత్తర్వులు చేతికి అందుతాయి. ప్రభుత్వంలో మీ పలుకుబడి బాగా పనిచేస్తుంది. కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తవహిస్తారు. డబుల్ రిజిస్ట్రేషన్ గండం నుంచి బయటపడతారు. మిమ్మల్ని మోసం చేయాలి అనుకున్న వారికి తగిన విధంగా బుద్ధి చెబుతారు. వాళ్ళను ఆ రంగంలో లేకుండా చేస్తారు. వ్యాపార విషయంలో ప్రధాన నిర్ణయాలు సెంటిమెంట్ ప్రకారం చేస్తారు. దూరప్రాంతంలో ఉన్న వారితో సంబంధ బాంధవ్యాలు వ్యాపారానికి ఉపయోగపడే విధంగా చేసుకుంటారు. విద్యాసంబంధమైన విషయాలలో పురోగతి సాధించడం మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఐఐటి వంటి అత్యున్నత సాంకేతిక విద్యకు ఎంపిక అవుతారు. ఇంట్లో ప్రోత్సాహం కొండంత అండగా నిలుస్తుంది. అదే సమయంలో ఇంట్లో ఉన్న సమస్యలు, చికాకులు, ఐకమత్యం లేకపోవడం, తగాదాలు మనోవేదనకు కారణం అవుతాయి. కంబైన్డ్ స్టడీస్ లాభించవు. ఉన్నత స్థానంలో ఉన్న పెద్దవాళ్ళ వల్ల కొన్ని విషయాలలో మీకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అయితే అది తాత్కాలికమే అవుతుంది. రాజకీయ సంబంధమైన విషయాలలో పురోగతి బాగుంటుంది. ఒక పదవికి ఎంపికవుతారు. మారుతున్న సామాజిక, రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మీ వ్యూహాన్ని మార్చుకుంటారు. సాధ్యమైనంత వరకు తగాదాలకు, వివాదాలకు దూరంగా ఉండండి. ఇతరులు నిందారోపణలు వేసినంతమాత్రాన మీ జీవితానికి వచ్చే నష్టమేమీ లేదు. వాళ్లతో వాగ్వివాదాలు పెట్టుకోవడం వల్ల స్థాయిలేని వారికి మీరే ఓ స్థానం కల్పించినట్లు అవుతుంది. విమర్శలు, నిందారోపణలు లెక్కచేయకుండా మీ పని మీరు చేసుకుపోండి. దైవానుగ్రహం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. సమస్యలు, వివాదాలు తగ్గుముఖం పడతాయి. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఒకానొక అవకాశం కలిసి వస్తుంది. మీకు లభించవలసిన గౌరవం, గుర్తింపు మీ పిల్లలకు లభిస్తుంది. మీకు ఎంత శక్తిసామర్థ్యాలు ఉన్నప్పటికీ ప్రతిభాపాటవాలు ఉన్నప్పటికీ కొన్ని సమయాలలో అనుకూల ఫలితాలు సాధించలేరు. అపజయానికి క్రుంగిపోకుండా చరిత్రను పురాణాలను నెమరు వేసుకుని ధైర్యంగా ఉండండి. సమయం అనుకూలంగా లేనప్పుడు మహామహులు సైతం విజయాలను సాధించలేకపోయారు. ఇది చరిత్ర చెప్పిన సత్యం. గీతోపదేశ సారాంశము. ఎక్కడైతే వైఫల్యం సంభవించిందో అక్కడే విజయం సాధించాలని పట్టుదలతో కృషి చేస్తారు. విజయం సాధిస్తారు. శక్తిని మనోధైర్యాన్ని మించిన ఆయుధం మరొకటి లేదని నిరూపిస్తారు. వృత్తి ఉద్యోగాలను ఆర్భాటం లేకుండా చేసుకుపోతారు. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, మ్యారేజ్ బ్యూరోలకు మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికంగా బలపడతారు. చేస్తున్న ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. మీ స్థాయి స్థానం పెరుగుతుంది. విలువైన వస్తువుల భద్రతావిషయంలో జాగ్రత్తలు వహించండి. ఇన్సూరెన్స్ వంటి ముఖ్యవిషయాలను నిర్లక్ష్యం చేయకండి. సమాజంలో ఉన్న అనుబంధాలు అన్నీ డబ్బుతో ముడిపడి ఉన్నవే అయినా, మానవీయ కోణంలో ఆలోచించే వ్యక్తులు కూడా ఉన్నారని గ్రహిస్తారు. అలాంటి వాళ్ళ వల్ల మీకు లాభం చేకూరుతుంది. పోగొట్టుకున్న డాక్యుమెంట్స్ సర్టిఫికెట్లు మీకు తిరిగి లభిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహిస్తారు. వాళ్ళకు ఏ లోటూ లేకుండా చూసుకుంటారు. మీ పరపతిని ఉపయోగించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇప్పించగలుగుతారు. కుటుంబానికి ఎంతో అండదండగా ఉంటారు. భాగస్వాముల తెలివితక్కువ తనం వల్ల మీ కంపెనీకి రావలసిన మంచి ఆర్డరు వేరొక కంపెనీకి వెళ్తుంది. విదేశాలలో ఉన్న మీ మిత్రులకోసం వాళ్ళ ధనంతో కొన్ని స్థలాలను కొనుగోలు చేస్తారు. ఆస్తులు వృద్ధి చెందుతాయి. ప్రతి వారికీ ఏదో ఒక మేలు చేసి అందరికీ సన్నిహితం అవుతారు. అది సందర్భం వచ్చినప్పుడు మీకు ఉపయోగపడుతుంది. సంతానంలో ఒకరి పురోగతి కొద్దికాలం మందగమనంలో ఉంటుంది. ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. ప్రతి విషయాన్ని చూసి నిర్ధారించుకోవడం మంచిది. రెండువైపులా వాస్తవాలు పరిశీలించండి. ఏకపక్షనిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దు. వాతావరణం మారినప్పుడల్లా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయి. మీ సహాయ సహకారాలతో ఉన్నత పదవులను అలంకరించిన వారు కీలక సమయంలో కొద్దిపాటి సహాయం మాత్రమే చేస్తారు. మీకు కోపం ఆశ్చర్యం రెండూ కలుగుతాయి. ఏరుదాటి తెప్పను తగలేసే వ్యక్తులను ప్రత్యక్షంగా చూస్తారు. ఎవరిని నమ్మాలన్నా భయం వేస్తుంది. దేవుడి మీద భారం వేసి చాలా కార్యక్రమాలు చేస్తారు. వ్యాపారంలో మీరు ఊహించిన విధంగానే భాగస్వాములు లాభాలలో కొంత భాగాన్ని తమ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటారు. మీ లాభాలు మాత్రం



www.mulugu.com

పెట్టుబడుల రూపంలో సర్క్యులేషన్‌లో ఉంటాయి. తెగించి నిర్ణయాలు చేయలేని పరిస్థితి ఇబ్బంది కలిగిస్తుంది. ఎవరు ఏమి చేసినా మీ వైరివర్గం మరింత పగబట్టినా మీ ప్రయోజనాలకు వచ్చిన నష్టం ఏమీ లేదు. నేర్చుకున్న అన్య భాషలు ఉపయోగపడతాయి. సంతాన ఆరోగ్య విషయమై జాగ్రత్తలు తీసుకోండి. స్థాయి తక్కువ మనుషులతోటి ప్రయోజనాల కోసం పనిచేయాల్సి వస్తుంది. దానిని తిరస్కరిస్తారు. అంతరాత్మసాక్షికి వ్యతిరేకంగా ఏ పనీ చేయరు. ప్రేమ వివాహాలు ప్రధాన ప్రస్తావనాంశమవుతాయి. ఈ విషయంలో మళ్ళీ విభేదించడంతప్ప ఏకీభవించడం ఉండదు. సాంస్కృతిక సంస్థలను నడిపేవారికి అనుకూల కాలం. నూతన గృహయోగం, వాహన యోగం లభిస్తుంది.

పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల నిష్కారణంగా ఇబ్బంది పడతారు. దీనికి కారణం మీ శత్రువర్గమే. విద్యావంతులు, మేధావులు, అరుదైన వ్యక్తిత్వం కలిగిన వారు కాకతాళీయంగా మీ సన్నిహితులు అవుతారు. వాళ్ళ ద్వారా చాలా విషయాలు తెలుసుకుంటారు. జీవితాన్ని ఇప్పుడు చూస్తున్న కోణంలో కాకుండా వేరే కోణంలో చూస్తారు. జనులను ఒప్పించి, మెప్పించి మీరు అనుకున్న స్కీమ్స్‌లో చేర్పించగలుగుతారు. లైసెన్సులు, లీజులు పునరుద్ధరించబడతాయి. వ్యాపార ప్రదేశం గురించి కొంత వివాదం తాత్కాలికంగా నెలకొంటుంది. విందులు, వినోదాలు, పిక్నిక్‌లు అధికం అవుతాయి. ఉత్సాహంగా పాల్గొంటారు. చలనచిత్ర రంగంలోని వారికి, టి.వి.రంగంలోని వారికి అనుకూల కాలం. వైరివర్గంతో ముఖాముఖి తలపడటానికి ఇష్టపడరు. వారి బారి నుండి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. పెద్దల సంస్మరణార్థం కొన్ని సామాజిక, ఉపయుక్త కార్యక్రమాలు చేస్తారు. బంధువులతో బంధాలు, అనుబంధాలు అధికం అవుతాయి.మీ శ్రేయస్సు కోరుకునే వాళ్ళు ఎందరో ఉన్నారని గ్రహించి సంతృప్తి చెందుతారు. వ్యతిరేకమైన ఆలోచనా ధోరణి, ఇతరుల మీద అనుమానం, మానసిక సంఘర్షణకు దారి తీస్తుంది. చాలా విషయాలలో మీ అనుమానాలు కేవలం అనుమానాలుగానే మిగిలిపోతాయి. వాస్తవరూపంలో ఎలాంటి చెడు జరుగదు. సంవత్సర ద్వితీయార్థంలో విదేశాల్లో విద్యను అభ్యసించడానికి ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఎడ్యుకేషన్ లోను కూడా వస్తుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, సబ్సిడీలు, అధికార ధృవీకరణ పత్రాలు, ఋణాలు మీకు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మీ పట్టుదలతో ఓ పునర్వివాహం ఘనంగా జరుగుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. నూనె, లోహపు, వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, రత్న వ్యాపారులకు, రవాణా వ్యాపారులకు అనుకూల కాలం. మంచి లాభాలు వస్తాయి. ఉద్యోగంలో మీ బదిలీ కొరకు మీ వైరివర్గం గట్టిగా ప్రయత్నిస్తారు. కనుక మీ జాగ్రత్తలో మీరు ఉండటం చెప్పదగిన సూచన. ఏదో ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్రవేస్తారు. కానీ మీరు అందరి మనిషిలా ఆమోదించబడతారు. ముఖ్యమైన ఘట్టంలో కష్టసమయంలో ఓ స్త్రీ సహకారం లభిస్తుంది. ఆపద నుంచి బయటపడతారు. అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ వ్యక్తిగత పరపతి మీ సంస్థ గుడ్‌విల్ పెరుగుతుంది. దీర్ఘకాలిక వివాదాలు, పరిష్కారం అవుతాయి. న్యాయసంబంధమైన విషయాలు మీకు అనుకూలిస్తాయి. ఎంతోకాలంగా మీరు వదిలించుకోవాలనుకునే వ్యక్తులను వదిలించుకోగలుగుతారు. కుటుంబంలో బంధుమిత్రుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. ముఖ్యకార్యక్రమాల బాధ్యతలు సన్నిహితులకు అప్పగించినా మీ పర్యవేక్షణలోపం ఉండదు. ప్రతి విషయంలోనూ ఎంతో కొంత సొంత లాభం లేకుండా తలదూర్చరు. గతంలో ఉచితముగా చేసిన కార్యక్రమాలకు, ప్రజా సేవకు కొన్ని వ్యాఖ్యానాలు రావడం మీలోని ఈ మార్పునకు కారణం. రాజకీయ ప్రత్యర్థులు దెబ్బతీస్తారు. అధికారం, అజమాయిషీ మీ చేతిలోనే ఉంటుంది. నిదానమే ప్రధానమన్న ఆర్యోక్తిని పాటిస్తారు. ఆస్తి సంబంధమైన విషయాలపై మీకు తెలియకుండా రహస్య చర్చలు జరుగుతాయి. తనఖాలో ఉంచిన డాక్యుమెంట్స్, విలువైన వస్తువులను విడిపించుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరివిగా విరాళాలు ఇస్తారు. ప్రభుత్వపరంగా, ప్రయివేటుపరంగా మీకు రావలసిన బిల్స్, క్లెయిమ్స్, ఎరియర్స్ కాస్త ఆలస్యంగా చేతికి అందుతాయి. మీరు చూస్తున్న సామాజిక కార్యక్రమాలకు ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. శారీరక సౌఖ్యం కొరకు, ఆరోగ్యం కొరకు వసతులను ఏర్పరచుకోవడానికి అధికంగా ఖర్చుచేస్తారు. దూరప్రాంతంలోని బంధువుల రాక మానసిక సంతోషానికి కారణం అవుతుంది. వృత్తి–వ్యాపార విషయ రహస్యాలను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో తగు జాగ్రత్తగా ఉండండి. నిధుల వినియోగ విషయంలో దుర్వినియోగం కాకుండా శ్రద్ధ వహించండి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆడంబరంగా ప్రదర్శిస్తారు. రెండు వర్గాల మధ్య ఏర్పడిన విభేదాలు మీకు లాభిస్తాయి. జీవిత భాగస్వామికి విలువైన వస్తువులు కానుకగా ఇస్తారు. ఇతరుల ఆర్థిక విషయాలకు సంబంధించి మీరు మధ్యవర్తిత్వం చేయాల్సి వస్తుంది. మధ్యవర్తిత్వం లాభిస్తుంది. ఉభయవర్గాలకు మీరు మంచి అవుతారు. స్వయం రక్షణకు సంబంధించి ఓ ఆయుధాన్ని కొనుగోలు చేసినా దానికి లైసెన్సు కూడా మంజూరవుతుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటారు. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరము. భార్యవైపు బంధువులతో విరోధం పెంచుకోవద్దు. మీ వినయ విధేయతలు ప్రవర్తన, సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు, స్నేహితులను, భాగస్వాములను బాగా ఆకట్టుకుంటాయి. విచారణలు, సంప్రదింపులు, సందర్శనలు, సంభాషణలు మొదలైనవి అనుకూలిస్తాయి. మీ పరిశీలనలో కొన్ని ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు. అవి వృత్తి–ఉద్యోగాలపరంగా ఎంతగానో ఉపయోగపడతాయి. జాయింట్ ఖాతాల విషయంలో

**ఎదుటి వారిని యాచించనంతవరకే కీర్తి స్థిరముగా ఉంటుంది.**

జాగ్రత్త వహించండి. క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తారు. కాఫీలు, టీలు, సిగరెట్లు తగ్గిస్తారు. ఇతరత్రా దురలవాట్లకు దూరంగా ఉంటారు. మీరు ధరించే వస్త్రాలు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. వయస్సు ప్రక్కన పెట్టి యువతరం ధరించే వస్త్రాలు ధరిస్తారు. రియల్ ఎస్టేట్స్ సంస్థలు, పంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లు, గృహ సహకార సొసైటీలలో కార్యకలాపాలు అనుకూలిస్తాయి. ముఖ్యమైన చర్చలు వాయిదా పడతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు మాత్రం వాయిదా పడవు. ఇష్టంలేని ప్రయాణాలు పూర్తి చేస్తారు. మంచి వక్తగా, మేధావిగా పేరును గడిస్తారు. విదేశాలకు సంబంధించిన అంశాలు అనూహ్యంగా వేగం పుంజుకుంటాయి. ధర్మంపక్షాన నిలబడి సామూహిక న్యాయం కోసం మీరు చేసే ప్రయత్నాలు చాలా మందికి ఉపయోగపడతాయి. అయితే వ్యక్తిగతంగా మీరు ఇబ్బందిపడతారు. మొత్తం మీద ఈ సంవత్సరము మొండి కార్యక్రమాలను పూర్తి చేస్తారు. ఆర్థిక పురోగతి బాగుంటుంది. మీ వల్ల కొన్ని కుటుంబాలు బాగుపడతాయి. శుభకార్యాలు చేస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఇంట్లో వ్యాపార ప్రదేశంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. ఈ రాశి వారు ఈ సంవత్సరము కుబేరకంకణం ధరించుట మంచిది.

**మీనరాశి స్త్రీలకు ప్రత్యేకం -** మీనరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. విద్యా సంబంధిత అంశాలు, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి, వృత్తి-ఉద్యోగాలలో పురోగతి బాగుంటుంది. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న వారికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. మానసికంగా సంతోషంగా ఉంటారు. తల్లిదండ్రులు, పెద్దలు ప్రేమగా చూస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తారు. అయితే ప్రైవేట్ కంపెనీలలో పనిచేసి ఎక్కువగా ధనం సంపాదించాలనేది మీ ఉద్దేశం. మంచి మంచి అవకాశాలు కలిసి వస్తాయి. అవివాహితులకు ఘనంగా వివాహం జరుగుతుంది. మీ అంతరాత్మసాక్షికి తగిన విధంగా పనిచేసుకుపోతారు. మీ స్వతంత్ర భావాలను వ్యతిరేకించే వారి పట్ల తీవ్రమైన కోపం వస్తుంది. కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. సౌందర్య సాధక చిట్కాలు, యోగాభ్యాసాలు, మెడిటేషన్ మొదలైన వాటి వల్ల ప్రయోజనం పొందుతారు. ఎప్పుడూ ఉన్నంతలో అందంగా కనబడాలని భావిస్తారు. విలువైన నగలు మీ అందానికి వన్నె తెచ్చిపెడతాయి. మిమ్మల్ని ఎదురుగుండా పొగిడేవారు మీ ద్వారా సాధించలేని పని అంటూ ఉండదు. కానీ ఆ పొగడ్తల వెనుక ఉన్న వాస్తవాలను గ్రహించి నడచుకోండి. స్వయం సంపాదన ఆరంభమవుతుంది. డబ్బుల విషయంలో, డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. మీ అవసరాల మేరకే డబ్బులు ఖర్చు పెడతారు. సహేతుకమైన దానధర్మాలు చేస్తారు. మొత్తం మీద పొదుపుకే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. పెళ్ళి ముందా, చదువు ముందా అనే సమస్య ఏర్పడుతుంది. చివరకు చదువు అయ్యాకే పెళ్ళి అని నిశ్చయించుకుంటారు. పెళ్ళి చూపులలో అందరికీ మీరు నచ్చుతారు. మీకు మాత్రం ఎవరూ ఒకపట్టాన నచ్చరు. ఇది సమస్యగా మారుతుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఒక ఇయన్‌టి సమస్య మాత్రం బాధిస్తుంది. బరువు ఒళ్లు తగ్గించుకుని నాజూకుగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. తండ్రి సలహా లేనిదే ఏ పనీ చేయరు. ప్రేమ వివాహాల పట్ల మీకు సదభిప్రాయం ఉండదు. గర్విష్టిగా, అహంకారిగా నిందలు వస్తాయి. మానసిక ఉల్లాసం కలిగించే ప్రదేశాలను సందర్శిస్తారు. డ్రైవింగ్, స్విమ్మింగ్ నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలనే అభిలాష కలుగుతుంది. మీకు ఉపయోగపడే అధునాతన వస్తువులను కొనుగోలు చేస్తారు. సాహిత్య కళారంగంలోని వారికి మంచి గుర్తింపు, ప్రఖ్యాతి లభిస్తుంది. మీ వ్యక్తిత్వాన్ని దృఢపరచుకోవాలని నిర్ణయించుకుంటారు. ఎవరికీ లొంగి ఉండాల్సిన అవసరం లేదని భావిస్తారు. మిమ్మల్ని నియంత్రించాలని గుప్పెట్లో పెట్టుకోవాలనే వారికి భంగపాటు తప్పదు. భార్యాభర్తల మధ్య అన్యోన్యత బాగుంటుంది. విలువైన స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యారంగంలో సంతానం మంచి విజయాన్ని సాధిస్తారు. రాజకీయ రంగంలో రాణిస్తారు. పదవి లభిస్తుంది. మీ పేరు మీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. మంచి పేరుని గడిస్తారు. తల్లి వైపు బంధువులకు కొంతకాలం అండగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ ఆత్మీయవర్గం విదేశాలలో స్థిరపడతారు. మీకు అన్ని విధాలా అందుబాటులో ఉంటారు. చేతి వృత్తులు, అలంకార కేంద్రాలు, డిజైనింగ్, వస్త్ర వ్యాపారం మొదలైనవి బాగుంటాయి. ఫైనాన్స్ మరియు చిట్టీల వ్యాపారం చెప్పదగినది కాదు. వాటికి వీలైనంత దూరంగా ఉండటం మంచిది. క్రీడారంగంలో రాణిస్తారు. చలనచిత్ర, టివి రంగాలలో అవకాశాలు వస్తాయి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. మీ వ్యక్తిత్వానికి కొంతకాలం ఆదరణ లభించదు. కీలక సమయాల్లో నిరాదరణ ఏర్పడుతుంది. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మరోచోట మీ వ్యక్తిత్వం పొగడబడుతుంది. మంచి స్థానం లభిస్తుంది. మీ శక్తి సామర్థ్యాలు నిరూపించుకుంటారు. మీ వైరి వర్గానికి తగిన విధంగా గుణపాఠం చెబుతారు. స్వతంత్ర నిర్ణయాలు పాటించి కుటుంబంలోనూ, బంధువులలోను ప్రత్యేకతను సృష్టించుకుంటారు. ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. స్వగృహం ఏర్పరచుకుంటారు. నూతన వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. వృత్తి-ఉద్యోగ బాధ్యతల వల్ల ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేరు. ఇతరుల పేరు మీద మీరు చేసే వ్యాపారాలు బాగుంటాయి. కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్లు, సబ్ కాంట్రాక్టులు లాభదాయకంగా ఉంటాయి. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది. జీవితాశయాన్ని నెరవేర్చుకుంటారు. మీ శక్తిసామర్థ్యాలు నిరూపించుకుంటారు. ఆర్థికంగా బలపడతారు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ప్రతి శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవికి ఆరావళి కుంకుమతో పూజ చేయండి.

www.mulugu.com



www.mulugu.com